

2లో

## రాబోయే టెక్నాలజీకి విద్యార్థులను సిద్ధం చేసేలా ఏటిసి ఏర్పాటు

రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు

ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిధిలో 4 ఏ.టి.సి. సెంటర్లు ఏర్పాటు

ఖమ్మం అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ ను ప్రారంభించిన


ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



# వార్త

మంగళవారం 14, అక్టోబర్ 2025 16 పేజీలు




2వ పేజీలో...

# నీతి మాటలు వల్లిస్తూ.. నిలువు దోపిడీ

అదనపు బకీట్లు లేవు...

ఆర్థికంగా చితికి పోతున్నారట

లోడింగ్ ఖర్చులు రూ.7,500...

అధికారి వాటా రూ.600

ఇసుక దోపిడిలో ఆ అధికారి వసూళ్ల తీరు ప్రత్యేకం

జిల్లా వ్యాప్తంగా ప్రతి ర్యాంప్ నుంచి ఆయనకు రోజువారి వాటాలు



అవినీతిని లైసెన్స్డ్ వ్యాపారంగా మార్చిన ఇసుక మాఫియా

**పినపాకనియోజకవర్గం, ప్రభాతవార్త, అక్టోబర్12 :** తెలంగాణ రాష్ట్రంలో గోదావరి తీరం వెంబడి ఇసుక ర్యాపుల పేరిట జరుగుతున్న భారీ దోపిడి ప్రభుత్వ ఖజానాకు ఆర్థికంగా ఒక్క రూపాయి చేయూతను అందిస్తేఅదే ర్యాంపుల్లో రైజింగ్ కాంట్రాక్టర్ల పేరుతో ఇసుక రవాణా సాగిస్తున్న వ్యాపారులు రోజువారిగా లక్షల రూపాయాలు దండుకుంటూ తమ జేబులు నింపుకుంటున్నారు. ఈ అడ్డగోలు దోపిడికి సాక్షాత్తూ టీజీఎండీసీ అధికారులు లైసెన్స్‌లు జారీ చేసి మరీ వారి వసూళ్లను ప్రోత్సహిస్తున్నారు. ఇసుక ర్యాంపుల్లో దోపిడి అన్న పదం చాలా సాధారణమైన విషయం. మేము దోపిడి చేయడం లేదు, మాది అడ్డగోలు వ్యాపారం కాదు నిజాయితీగా పనిచేస్తున్నాం అని చెప్పుకోవడానికి ఎక్కడా అవకాశంలేని ఇసుక వ్యాపారులు తాము నష్టాల్లో ఉన్నాం అంటూ మొసలి కన్నీరు కారుస్తున్నారు.

గత బీఆర్ఎస్ హయాంలో ఇసుక ర్యాంపుల్లో కాంట్రాక్టర్లు భారీ దోపిడికి పాల్పడ్డారని పారదర్శక వ్యాపారం కోసం అదనపు బకిట్లతో ఒవర్ లోడ్ రవాణాకు అడ్డు కట్ట వేసామని గొప్పలు చెప్పుకుంటున్న ప్రజా ప్రభుత్వంలో ఇసుక ర్యాంపుల వద్ద ఏడుకొండల వెంకన్నస్వామి వద్దకు వెళ్లిన భక్తులు నిలువు దోపిడి చెల్లించుకున్న చందాన లారీ యజమానులు లోడింగ్ పేరుతో జరుగుతున్న వసూళ్లతో నిలువు దోపిడికి గురి అవుతున్నారు. అక్రమం లేదు లేదంటూనే నీతి మాటలు



ఇక్కడ వైద్యం బాగుండదు?

ప్రైవేట్ హాస్పిటల్ కి వెళ్ళండి!

ఐసీయూ కేసులన్నీ ఆయా ప్రైవేట్ ఆసుపత్రులకు

రోగులను తరలిస్తున్న ఔట్ సోర్సింగ్ సిబ్బంది

ఆసుపత్రి అధికారుల అండ తోనేనా??

కలెక్టర్ దృష్టి సారించెనా...

2 లో..

# పు(ల్లయ్యి)ల్లి గండు వేషాలేంటి.. నరేషా!

**ఖమ్మం వైద్య విభాగం అక్టోబర్ 12(ప్రభాతవార్త)**

ప్రైవేటు వైద్యం రేట్ అందని ద్రాక్షాల ఉన్న నేపథ్యంలో పేదలకు మెరుగైన వైద్యం అందించాలని లక్ష యంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జిల్లా కేంద్రాల లో మెడికల్ కళాశాలను ఏర్పాటు చేసి ప్రభుత్వ ఆసుపత్రులను వాటిలో అనుసంధానం చేసి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రులలో అత్యాధునికమైన వైద్య పరికరాలను, వసతులను కల్పించి పేదలకు మెరుగైన వైద్యం లభించేందుకు ఎంతగానో కృషి చేస్తుంటే ప్రభుత్వ జనరల్ ఆసుపత్రులలోని సిబ్బంది మాత్రం అందుకు భిన్నంగా వ్యవహరిస్తూ ప్రభుత్వ లక్ష్యాన్ని నీరు కారుస్తున్నారు. ప్రభుత్వ జనరల్ ఆస్పత్రులలో వైద్య సేవ కోసం వస్తున్న పేద రోగులను లక్ష యంగా చేసుకొని ఆరోగ్యశ్రీ కేసుల బాధితులను ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం బాగుండదు అంటూ వారు చెప్పిన



# గంజాయి రవాణాకు పోలీసుల చెక్...

2 లో..

లారీ కంటైనర్లో 499 కేజీల గంజాయి తరలింపు..

రూ. 2.50 కోట్ల గంజాయిని స్వాధీనం చేసుకున్న పోలీసులు

వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు...

సిసిఎస్ పోలీసులు, సుజాతనగర్ పోలీసులను అభినందించిన ఎస్పీ



# గప్ చుప్ గా 'ఉపాధి' సోషల్ ఆడిట్..?

కనీస సమాచారం లేకుండా 'ఉపాధి' తనిఖీలు

ఒక్కరోజులో మండలంలో సగం గ్రామసభలు..

ఇదెలా సాధ్యం..? అంటున్న మండల ప్రజలు

గ్రామానికి రెండు రోజులే గడువు..



జాబ్ కార్డుల సర్వే, పనిప్రదేశాల, నర్సరీల సందర్శన, కొలతలు తీసేదెప్పుడు..?

12లో

ఎస్ఆర్పీ, బీఆర్పీ, టీఏ, ఏపీవోల మధ్య సయోధ్య..?

కూసుమంచి మండలంలో ఉపాధిహామీ సామాజిక తనిఖీలలో విస్తుపోయే నిజాలు..

# రాబోయే టెక్నాలజీకి విద్యార్థులను సిద్ధం చేసేలా ఏటిసి ఏర్పాటు

**రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు**

**ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిధిలో 4 ఏ.టి.సి. సెంటర్లు ఏర్పాటు**

**ఖమ్మం అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ ను ప్రారంభించిన మంత్రి**

**ఖమ్మం అక్టోబర్ 13, ప్రభాత వార్త :** రాబోయే టెక్నాలజీకి అనుగుణంగా విద్యార్థులను సిద్ధం చేసేలా ఏ.టి.సి. ని ఏర్పాటు చేయడం జరిగిందని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. మంత్రివర్యులు, సోమవారం ఖమ్మం నగరంలోని ప్రభుత్వ ఐటిఐ ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ ను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పోలీస్ కమీషనర్ సునీల్ దత్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ..నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు దక్కాలంటే రొటీన్ గా ఉన్న ఐటిఐ కోర్సులు కాకుండా ప్రస్తుత పరిశ్రమల అవసరాల ప్రకారం నైపుణ్య కోర్సులను డిజైన్ చేయించి ఆధునిక సాంకేతిక కేంద్రాల ద్వారా అందించడం జరుగుతుందని అన్నారు. రాబోయే 5 నుంచి 10 సంవత్సరాల వరకు ప్రపంచీకరణలో జరిగే మార్పులకు అనుగుణంగా ఏటీసీ కోర్సులు డిజైన్ చేయడం జరిగిందని అన్నారు. ప్రపంచంలో మారుతున్న సాంకేతికతకు అనుగుణంగా మన యువతను సిద్ధం చేయాల్సిన అవసరం ఉందని మంత్రి తెలిపారు. ఆధునిక సాంకేతిక కేంద్రంలో అందించే కోర్సులను పూర్తి చేసే ముందే విద్యార్థులకు ఉపాధి అవకాశాలు లభించేలా టాటా సంస్థతో ప్రభుత్వం ఒప్పందం చేసుకుందని అన్నారు. నిర్వీర్యమైన ఐటిఐలను యువత కు ఉపయోగపడే విధంగా ప్రస్తుత టెక్నాలజీకి అనుగుణంగా సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం తీర్చిదిద్దిందని అన్నారు. యువతకు ప్రపంచంలో ఎక్కడైనా బ్రతికే శక్తి సామర్థ్యాలు అందించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్కిల్ డెవలప్మెంట్‌కు ప్రాధాన్యత కల్పించారని అన్నారు. ప్రస్తుతం ఏసీ లకు చాలా డిమాండ్ ఉందని అన్నారు. ఎలక్ట్రిక్ వాహనాల వైపు ప్రపంచం చూస్తుందని, దానికి సంబంధించిన మెకానిక్స్ లో మనం నిష్ణాతులం కావాలని మంత్రి అన్నారు. రాబోయే సాంకేతికతకు మన యువతను సిద్ధం చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. యువత ఉపాధి కోసం చూడకుండా నైపుణ్యం సంపాదిస్తే పరిశ్రమలు మన వెంట వచ్చి మంచి వేతనాలు అందించి ఉపాధి కల్పిస్తారని మంత్రి తెలిపారు. ప్రస్తుత ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులకు డిమాండ్ తగ్గిపోయిందని, అక్కడ ప్రాక్టికల్స్ పరిజ్ఞానం తక్కువగా ఉండటం, కోర్సులు అప్ డేట్ కాకపోవడం వల్ల బీటెక్ చదివినా కూడా ప్రస్తుత పరిశ్రమల అవసరాలకు సరిపోవడం లేదని మంత్రి తెలిపారు. నిరుద్యోగ యువతకు మంచి నైపుణ్యాలు అందించాలని లక్ష్యంతో ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిధిలో ఖమ్మం, మణుగూరు, భద్రాచలం, కొత్తగూడెం ప్రాంతాలలో 4 ఏ.టి.సి. లను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. జిల్లాలో ఉన్న పరిశ్రమలకు అవసరమైన ఉపాధి ట్రైనింగ్ శిక్షణ విద్యార్థులకు అందించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. ఏటీసీ కేంద్రంలో ఉన్న కోర్సుల ద్వారా ప్రపంచంలో ఎటువంటి అవకాశాలు అందుబాటులో ఉంటాయో విద్యార్థులకు వివరించేలా డిస్ ప్లే బోర్డులు ఏర్పాటు చేయాలని అన్నారు. ఇంజనీరింగ్ కోర్సుల కన్నా మెరుగైన నైపుణ్య కోర్సులు ఏటిసిలో అందుబాటులో ఉన్నాయని, వీటిని విద్యార్థులు పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని మంత్రి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి , పోలీస్ కమీషనర్ సునీల్ దత్ , నగర మేయర్ పునుకొల్లు నీరజ, మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, ఏటిసి ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, విద్యుత్ శాఖ ఎస్ఇ శ్రీనివాస చారి, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకోబు, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, కార్మిక శాఖ సహాయ కమీషనర్ కృష్ణవేణి, స్థానిక కార్పొరేటర్ సత్యనారాయణ, ఖమ్మం అర్బన్ మండల తహసీల్దార్ సైదులు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు, పాల్గొన్నారు.

# పు(ల్లయ్య)ల్లి గండు వేషాలు ఏంటి నరేషా.....

మొదటిపేజీ తరువాయి

ప్రైవేట్ ఆసుపత్రికి వెళ్లి మంచి వైద్యం పొందండి అంటూ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది రోగులను ప్రైవేట్ ఆసుపత్రులకు తరలిస్తూ రోగుల జేబులకు చిల్లులు పడేలా చేస్తూ మీకింత మాకింత అంటూ సొమ్ము చేసుకుంటున్నారు. ఇదంతా చూసిన బాధితులు ఏంటి నరేషా ఈ పు(ల్లయ్య ) ల్లి గండు వేషాలు అంటూ చర్చించుకుంటున్నారు. ఆసుపత్రిలో ఇంత జరుగుతున్న జిల్లా వైద్యాధికారులకు తెలియకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి ఉమ్మడి ఖమ్మం జిల్లా నుండే కాకుండా ఇతర జిల్లాలు మహబూబాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, నల్లగొండ, సూర్యాపేట జిల్లాల నుండే కాకుండా పొరుగు రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ నుండి కూడా రోగులు వైద్యం కోసం వస్తుంటారు. ప్రతిరోజు జిల్లా ఆస్పత్రి ఓపితో ఆసుపత్రి ప్రాంగణం కిటకిటలాడుతుంది. జిల్లా జనరల్ ఆస్పత్రిలో రోగులకు మెరుగైన వైద్యం అందించేందుకు ప్రభుత్వం అన్ని రకాల వైద్య సౌకర్యాలు కల్పిస్తుంది. జిల్లాలో రోగులకు మెరుగైన వైద్యం అందించేందుకు మెడికల్ కళాశాల ప్రారంభమైన సంగతి విధితమే. ఏటకేటికీ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో మెరుగైన సౌకర్యాలు కల్పించి రోగులకు ఉచితంగా వైద్య సేవలను అందించాలని లక్ష్యంతో కొనసాగుతుంటే ప్రభుత్వ ఆసుపత్రిలోని సిబ్బంది మాత్రం రోగులను ఆయా ప్రైవేటు ఆసుపత్రులకు తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. మేము చెప్పిన ఆసుపత్రికి వెళ్ళండని ప్రోత్సహిస్తున్నారు. ఇటీవల జిల్లా కేంద్రానికి సమీపంలో కొనిజర్ల దగ్గర ప్రమాదం జరిగి ఎడమ చేయి విరగగా సదరు వ్యక్తిని అ రాత్రి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా ఆ రాత్రి ప్రభుత్వ ఆసుపత్రిలో తాత్కాలిక వైద్యం చేశారు. భయాందోళనతో ఆ బాధితుడు ఏం చేయాలని వైద్య సిబ్బందిని సలహాలు కోరగా ఇక్కడ మెరుగైన వైద్యం అందదు సరైన పరికరాలు లేవంటూ మీరు ప్రైవేటు ఆసుపత్రికి వెళ్లి వైద్యం చేయించుకోవాలని సలహా ఇచ్చినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ సందర్భంలో రోగికి ఏం చేయాలో తెలియక వెంటనే నగరంలో ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో ఎవరు మంచి వైద్యం అందిస్తారో తెలుపమని కోరగా అక్కడున్న సిబ్బంది ప్రైవేట్ వైద్యుల పేర్లు సూచించారు. ఆ వైద్యులు కూడా జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న వైద్యులు కావడం విశేషం. ప్రభుత్వ ఆసుపత్రిలో ఐసీయూలో ఉన్న బాధితులు ప్రైవేట్ ఆసుపత్రుల్లో ఉండటం కొసమెరుపు, ఆదివారం రఘునాధ పాలెం మండల కేంద్రానికి చెందిన ముగ్గురు వ్యక్తులు ఉదయం 10 గంటల సమయంలో గ్రామంలో వేసిన బల్లాల మీద కూర్చోగా ట్రాక్టర్ వారి మీదికి దూసుకు రాగా ముగ్గురు వ్యక్తులకు ముగ్గురికి కూడా పూర్తిగా కాళ్లు విరిగిపోవడంతో హుటాహుటిన వారిని ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆదివారం ఓపి చూసే డాక్టర్ ఒక్కరే ఉండటంతో ఆర్థో కు సంబంధించిన డాక్టర్ లేకపోవడంతో అక్కడ ఉన్న సిబ్బంది ఈరోజు వైద్యులు అందుబాటులో ఉండరు అంటూ సమాధానం చెప్పడంతో వెంటనే ఔట్సోర్సింగ్ సిబ్బంది ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్లి వైద్యం చేయించుకోవాల్సిందిగా సూచించినట్లు తెలిసింది. అదేవిధంగా ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేసే సిబ్బంది ఉదయం ప్రభుత్వ ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తూ మధ్యాహ్నం నుండి ప్రైవేట్ ఆసుపత్రుల్లో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది ప్రైవేట్ ఆసుపత్రులకు బాధితులను తరలించే ఏజెంట్లుగా మారి ప్రైవేట్ ఆస్పత్రుల నుండి ఒక్కో పేషెంట్ కు ఇంత కమిషన్ మాట్లాడుకుని తరలిస్తున్న విషయం బహిరంగ రహస్యమే. ఇలాంటి సంఘటనలు నిత్యం జరుగుతూనే ఉంటాయని ఆసుపత్రికి వస్తున్న రోగులు పలువురు తమ ఆవేదనను వెల్లగకుతున్నారు. ఇప్పటికైనా వైద్యాధికారులు తక్షణమే స్పందించి ఇలాంటి సంఘటనలు పునరా వృతం కాకుండా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. పేద ప్రజలకు ప్రభుత్వ వైద్యశాలలో మెరుగైన వైద్యం అందించాలని కలెక్టర్ నిత్యం వైద్య అధికారులతో సమీక్షలు నిర్వహిస్తున్నప్పటికీ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ఔట్సోర్సింగ్ సిబ్బంది ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చిన రోగులను ప్రైవేటు ఆసుపత్రులకు పంపుతూ సొమ్ము చేసుకుంటున్న ప్పటికీ ఆసుపత్రి వర్గాలు పట్టించుకోకపోవడంపై కలెక్టర్ దృష్టిసారించి చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

**చర్యలు తప్పవు....**

**ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్....డాక్టర్.నరేందర్**

పేద ప్రజల కోసం వైద్యం అందించేందుకు వైద్యులు అందరూ కృషి చేస్తున్నారు, ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లే విధంగా ప్రోత్సహించే వారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదు. అలాంటి వారిపై తప్పకుండా నిఘా పెట్టి చర్యలు తీసుకుంటాం.

# నీతిమాటలు వల్లిస్తూ నిలువు దోపిడి

మొదటిపేజీ తరువాయి

వల్లిస్తూ డీడీలు కట్టి ప్రభుత్వ ఖజానాకు రుసుము చెల్లించి ర్యాంపు వద్దకు చెరిన ప్రతి లారీ వద్ద ముక్కుపిండి ఇసుక వ్యాపారులు భారీ దోపిడికి పాల్పడుతున్నారు. ఒక్కోలారీ వద్ద నుంచి మునుపెన్నడూ ఎరగనంతా వసూళ్లు ర్యాంపుల వద్ద జరగడంతో లారీ యజమానులు బెంబేలేత్తున్నారు. అన్ని ఖర్చులు కలుపుకుని ప్రభుత్వానికి సుమారు రూ. 12,600లు చెల్లించి ర్యాంపులకు వచ్చిన లారీలకు కళ్లుతిరిగేలా లోడింగ్ ఖర్చులు వసూళ్లు చేయడంతో దారి ఖర్చుల కోసం అప్పులు చేసి గమ్యస్థానాలకు చేరుకుంటున్నామని లారీ యజమానులు వాపోతున్నారు. తెలంగాణ రాష్ట్రం లోనే మణుగూరు ఇసుక ర్యాంపులు అంటే భయపడే పరిస్థితికి వ్యాపారాన్ని దిగజార్చిన ఘనత మణుగూరురైజింగ్ కాంట్రాక్టరల్లకే చెల్లుతుందని రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద చర్చజరుగుతోంది. ప్రత్యేకించి భద్రాద్రి జిల్లాలో టీజీఎండీసీకి శాఖలో కీలక పాత్రలో కొనసాగుతున్న అధికారి ఈ దోపిడికి మరింత అజ్యం పోసికాంట్రాక్టర్లకు కావాల్సినంతా భరోసా ఇచ్చేస్తున్నాడని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రధానంగా జిల్లాలోని మణుగూరు మున్సిపాలిటీ పరిధిలో గోదావరి నుంచి ఇసుక రవాణా రైజింగ్ కాంట్రాక్టర్లుగా అగ్రిమెంట్ పొందిన ఇద్దరు కాంట్రాక్టర్లు తమ ర్యాంపుల వద్ద రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా లోడింగ్, కాంటా, సీరియల్, గ్రామ అభివృద్ధి, ఆపరేటర్ బేటా, పట్టాల పేరిట వసూళ్లు చేస్తున్న మొత్తం ఒక్కో లారీకి రూ. 7,500పై చిలుకు కావటంతో ఖర్చులు భరించలేక పోతున్నామని ఇసుక లారీల యజమానులు, డ్రైవర్లు వాపోతున్న తీరు ఆశ్చర్యం కల్గిస్తుంది. భద్రాద్రి జిల్లా సరిహద్దు ప్రాంతమైన ములుగు జిల్లాలో కూడా మంగపేట మండలం కత్తిగూడెం మొదలు ఏటూరినాగారం వరకు పదుల సంఖ్యలో ఇసుక ర్యాంపులకు అనుమతులు వచ్చి ఎటుచూసిన లారీలమయంతో వందలాది లారీలు ఇసుక రవాణా చేస్తున్నప్పటికీ ఆయా ర్యాంపుల్లో లారీ లోడింగ్ ఖర్చులు సుమారు రూ. 4,300లు దాటడం లేదని ఇదే లారీ యజమానులు చెప్పడం మణుగూరులో ఇసుక కాంట్రాక్టర్ల దోపిడి ఏస్థాయిలో కొనసాగుతుందో చెప్పకనే చెప్పినట్లు అవుతోంది. మణుగూరు ప్రాంత ఇసుక రవాణా లారీ యజమానులకు భారంగా పరిణమించగా స్థానిక ప్రజలకు లారీ సృష్టిస్తున్న రణగోణ ధ్వనులు, ధ్వంసం అవుతున్న గ్రామీణ రోడ్లు జనజీవనాన్ని అస్తవ్యస్థం చేస్తున్నాయి. పరిణామాలు ఎంత భయంకరంగా ఉన్నా ఇసుక కాంట్రాక్టర్లు మాత్రం తమ దోపిడిని యదేశ్చగా కొనసాగిస్తూ ఒక్కో ర్యాంపు వద్ద రోజువారిగా రూ. 6.5లక్షలపై చిలుకు లోడింగ్ వసూళ్లకు పాల్పడుతున్నట్లు గణాంకాలు చెపుతున్నాయి. ఇదంతా ఒక ఎత్తైతే టీజీఎండీఎస్ జిల్లా అధికారి దోపిడి ఔరాఅని ముక్కుమీదవేలు వేసుకునేలా యావత్ ప్రభుత్వ యంత్రాంగాన్ని ఆశ్చర్యానికి గురిచేసేలా కొనసాగుతుందని అధికార వర్గమే చర్చించుకుంటుంది. భద్రాద్రి జిల్లాలో ఏ మండలంలో కానీ పట్టా భూములు, నదులు, వాగుల నుంచి ఇసుక రవాణాకు అనుమతులు వచ్చాయంటే ఒక్కో లారీకి అయనకు రూ. 600లు చెల్లించాలని గట్టి నియమం కొనసాగుతూ రాజముద్రగా రోజువారి లెక్కల రూపంలో ఆయన సొంత ఖజానాకు చేరుతున్నాయని బహిరంగ చర్చ కొనసాగుతోంది. ర్యాంపుల్లో జరుగుతున్న దోపిడికి లైసెన్స్ ఇచ్చింది తానే కాబట్టి కుదిరినంతా మీరు దోచుకొండి నాకు రావాల్సింది నాకు చెల్లించుకోండి అంటూ ముందస్తుగానే టీజీఎండీసీ జిల్లా అధికారి కాంట్రాక్టర్లతో ఒప్పందాలు చేసుకోవడం మూలంగానే భద్రాద్రి జిల్లా లో ఇసుక రవాణాపై భారీ ఆరోపణలు నిత్యకృత్యమైపోయాయి. ఈ దోపిడికి అడ్డుకట్టవేసి అక్రమ వసూళ్లపై ధర్యాప్తు జరపాలని రాజకీయ పక్షాలు కోరుతున్నాయి.

# గంజాయి రవాణాకు పోలీసుల చెక్...

**కొత్తగూడెం క్రైమ్, అక్టోబర్ 13 ప్రభాతవార్త:** పోలీసుల కళ్ళుగప్పి సరిహద్దులు దాటి పోతున్న నిషేధిత గంజాయిని పోలీసులు చాకచక్యంగా పట్టుకున్న సంఘటన సోమవారం జిల్లాలో జరిగింది. లారీ కంటైనర్లో పోలీసుల కళ్ళుగప్పి తరలిపోతున్న గంజాయిని పసిగట్టి స్వాధీనం చేసుకున్నారు. సోమవారం ఉదయం మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాలకు చెందిన ఇద్దరు వ్యక్తులు లారీ కంటైనర్లో ప్రభుత్వ నిషేధిత గంజాయిని భద్రాచలం నుండి కొత్తగూడెం ఖమ్మం మీదుగా రాజస్థాన్లోని జైపూర్ కి అక్రమ రవాణా చేస్తున్నారని నమ్మదగిన సమాచారం మేరకు సిసిఎస్ పోలీసులు, సుజాతనగర్ ఎస్సై రమాదేవి తన సిబ్బందితో కలిసి సంయుక్తంగా సుజాతనగర్ మండలం, వేపలగడ్డ గ్రామంలో ఉన్న అన్నపూర్ణ బేకరీ వద్ద వాహన తనిఖీలు చేపట్టారు. కే ఏ 38 ఏ 6754 అను నంబరు గల ఒక అశోక్ లేలాండ్ లారీ కంటైనర్ కొత్తగూడెం నుండి ఖమ్మం వైపుగా వస్తుండగా పోలీస్లు సోమవారం ఉదయం సుమారుగా 8 గంటల సమయంలో సదరు కంటైనర్ లారీని ఆపి ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకోవడమైనది. అనంతరం కంటైనర్ ను తనిఖీ చేయగా అందులో 96 ప్రభుత్వ నిషేదిత గంజాయి ప్యాకెట్లను గుర్తించడం జరిగినది. 96 ప్యాకెట్లలో సుమారుగా 2,50,00,000 రూపాయల విలువ గల 499 కేజీల ప్రభుత్వ నిషేదిత గంజాయిని స్వాధీనం చేసుకోవడమైనది. ఈ సందర్భంగా సుజాతనగర్ పోలీస్ స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు వివరాలను వెల్లడించారు. జగదీశ్ దయారాం పాటిల్, అమిత్ రోహిదాస్ పాటిల్ కలిసి ఒడిస్సా లోని జైపూర్ కు చెందిన హరి వద్ద ఆంధ్రప్రదేశ్ నెల్లిపాక దగ్గరలో ఉన్న అటవీ ప్రాంతంలో ప్రభుత్వ నిషేదిత గంజాయిని కొనుగోలు చేసి అట్టి గంజాయిని కర్ణాటకకు చెందిన సంజు కుమార్ అలియాస్ సంజీవ్ కు చెందిన కంటైనర్ లారీలో లోడ్ చేసుకొని రాజస్థాన్లోని జైపూర్కు జగదీశ్ దయారాం పాటిల్, సంజు కుమార్ లు తరలిస్తుండగా లారీలో ఉన్న ఇద్దరు వ్యక్తులు జగదీశ్ దయారాం పాటిల్, సంజు కుమార్ అలియాస్ సంజీవ్ లను పట్టుకున్నారు. ఆ కంటైనర్ లో ఉన్న 96 ఎండు గంజాయి పాకెట్స్ లను, రెండు కీ పాడ్ మొబైల్ ఫోన్స్ ను, గంజాయి తరలించుటకు ఉపయోగించిన కంటైనర్ లారీని స్వాదీనం చేసుకోని అట్టి ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకోవడం జరిగింది. కంటైనర్ ఓనర్ మరియు డ్రైవరు అయిన సంజు కుమార్ ఇట్టి పట్టుబడిన గంజాయిని రవాణా చేయుటకు గాను అమిత్ రోహిదాస్ పాటిల్ తో రూ. 4.5 లక్షలకు ఒప్పందం కుదుర్చుకుని రూ. 1.5 లక్షలను అడ్వాన్స్ గా తీసుకున్నాడు. జగదీశ్ దయారాం పాటిల్ అదే విధంగా అమిత్ రోహిదాస్ పాటిల్ తో గంజాయిని కొని రవాణా చేయుటకు సహకరించడానికి రూ. 50,000 గాను ఒప్పందం చేసుకున్నాడు. ఇదే విధంగా గతంలో 2024 ఏప్రిల్ నెలలో జగదీష్ దయారామ్ పాటిల్ మరొక ఇద్దరు వ్యక్తులతో కలిసి కారులో 6 కేజీల గంజాయి తీసుకొని వెళుతుండగా పాడేరు పోలీస్లు పట్టుకొని అరెస్ట్ చేసారు. 2024 సంవత్సరం డిసెంబర్ నెలలో సంజు కుమార్ సంజు అలియాస్ సంజీవ్, ఇద్దరు వ్యక్తులతో కలిసి గంజాయి రవాణా చేస్తుండగా బీదర్ జిల్లా ఔరద్ పోలీసు వాళ్ళు పట్టుకుని గంజాయి కేసు నమోదు చేసి అరెస్ట్ చేసారు. ఈ విధంగా పట్టుబడిన వ్యక్తులకు చాలా కాలం నుండి గంజాయి బిజినెస్ చేస్తున్నారు. గంజాయి కొని రాజస్తాన్ లోని జైపూర్ కు రవాణ చేపిస్తున్న మహారాష్ట్ర కు చెందిన అమిత్ రోహిదాస్ పాటిల్ గంజాయిని అమ్మిన ఒడిస్సాకు చెందిన హరి పరారిలో ఉన్నారు. మహారాష్ట్ర రాష్ట్రం , జలావ్ జిల్లా ధూలే రోడ్, పునీ పెట్రోల్ పంప్ వద్ద, మాధవ్ నగర్, చాళిస్తావ్ లో నివాసం ఉంటున్న జగదీశ్ దయారాం పాటిల్, కర్ణాటక రాష్ట్రం, బీదర్ జిల్లా కమలానగర్ తాలూకా కుష్నూర్ థానా గ్రామం పాత కెనరా బ్యాంక్ సమీపంలో ఉంటున్న సంజు కుమార్ అలియాస్ సంజు అలియాస్ సంజీవ్ లను అరెస్ట్ చేసారు. మహారాష్ట్రకు చెందిన అమిత్ రోహిదాస్, ఒడిస్సా రాష్ట్రంకు చెందిన హరి లు పరారీలో ఉన్నారు. గంజాయిని, నేరస్తులను పట్టుకోవడంలో సహకరించిన సిసిఎస్ సిఐ రమాకాంత్ ని, ఎస్సైలు ప్రవీణ్, రామారావు, వారి సిబ్బందిని, సుజాతనగర్ ఎస్ఐ రమాదేవిని, సిబ్బందిని, ఈ కేసు విచారణాధికారి సిఐ వెంకటేశ్వర్లు ను , సిబ్బందిని కేసు పర్యవేక్షణ అధికారి కొత్తగూడెం డి ఎస్ పి రెహమాన్ లను జిల్లా ఎస్పి ప్రత్యేకంగా అభినందించారు.

# కుక్కల నిలయమా...? ప్రభుత్వ పాఠశాలా..?

**ఓ కాంట్రాక్టర్ నిర్లక్ష్యానికి నిరువెత్తి నిదర్శనం..?**

**....!కుక్కల నిలయంగా మారిన**

**చిన్నమునగాల ప్రభుత్వపాఠశాల..?**

*కొణిజర్ల అక్టోబర్ 13 ప్రభాత వార్త :*

ఆ గ్రామంలో ఉన్నది నిజంగా ప్రభుత్వ పాఠశాలా...లేక కుక్కల నిలయమా అన్న సందేహం..ఓ కాంట్రాక్టర్ నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనంగా కనబడుతుంది.ప్రభుత్వ పాఠశాల బడి కట్టమంటే, కాంట్రాక్టుతీసుకున్న ఓ గుత్తేదారుడు ఏకంగా నిర్మించిన ప్రహరీ గోడ కూల్చిడంతో కుక్కల నిలయంగా మారి దుర్గంధం వెదజల్లుతున్నా ఆ కంపులోనే విద్యార్థులు పాఠాలు నేర్చుకోవాల్సిన దుస్థితి దాపరించి సంవత్సర కాలం దాటినా కూడా సంబందిత ఉన్నతాధికారులు పట్టించుకోకపోవడతో చోద్యం చూస్తున్నట్లుందని గ్రామస్తులు వాపోతున్న తీరు మండల పరిధిలో చిన్నమునగాల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో దాపరించింది.చిన్నమునగాల హరిజన వాడలో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో గతంలో నిర్మించిన భవనాలు శిథిలావస్థకు చేరడంతో , ఉన్నతాధికారుల చొరవతో స్కూల్ ఫండ్స్, మినిస్టర్ ఫండ్స్ కేటాయించి రెండు నూతన పాఠశాల భవనాల నిర్మాణానికి ప్రభుత్వ



అనుమతులతో కాంట్రాక్టు తీసుకున్న ఓ కాంట్రాక్టర్ నిర్మాణం ప్రారంభించి మెటీరియల్ తోటే క్రమంలో గతంలో నిర్మించిన ప్రహరీ గోడను సుమారు పన్నెండు అడుగులు మేర కూల్చడం జరిగింది.ఇది దాదాపు సంవత్సర కాలం దాటినా కూడా నేటికీ పునరనిర్మించకపోవడంతో ఆ కాంట్రాక్టర్ నిర్లక్ష్యానికి నెరువెత్తు నిదర్శనంగా నేటికీ దర్శనమిస్తుంది.తద్వారా ఇట్టి కూల్చిన ప్రహరీ ద్వారం గుండా నిరంతరం కుక్కలు ప్రవేశిస్తూ తరగతి గదుల్లో తమ అవాస సౌచాలయ నిలయంగా మార్చుకొన్న దుస్థితి నెలకొన్నది.ఇలా నిత్యం కుక్కల కంపులోనే విద్యార్థులు కూర్చొని పాఠాలు వింటూ చదుకోవాల్సిన దుస్థితి దాపరించిందని, నిజంగా ఇది ప్రభుత్వ పాఠశాల లేదా కుక్కల నిలయా అని సందేహిస్తూ, సంబంధిత అధికారులు పట్టించుకోకుండా స్వాద్యం చూస్తున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు విమర్శిస్తూ వాపోతున్నారు. ఇట్టి విషయాన్ని సదరు కాంట్రాక్టర్ కి అనేక మార్లు చెప్పినా పట్టించుకోవడం లేదని విమర్శ. ఇక నిర్మించ తలపెట్టిన నూతన పాఠశాల భవనాలు కూడా పూర్తి స్థాయిలో నిర్మాణానికి నోచుకోకపోవడంతో విద్యార్థులు అవస్థలుపడుతున్నారు. కారణమేంటని ప్రశ్నిస్తే సొంత డబ్బులు పెట్టి నిర్మాణం చేపట్టినా కూడా ప్రభుత్వం నిధులు విడుదల చేయక పోవడం వల్లే పాఠశాల భవనాల నిర్మాణం చివరి దశలో ఆగిపోయిందని కాంట్రాక్టర్ తెలపడం గమనార్హం. ఇట్టి విషయమై సంబందిత అధికారులు స్పందించి సత్వరమే పడగొట్టిన ప్రహరీ గోడను నిర్మించేలా, నూతన పాఠశాల భవనాలకు నిధులు వచ్చేలా కృషి చేసి పాఠశాల విద్యార్థులకు మెరుగైన వసతి సౌకర్యాలు కల్పించేలా కృషి చేయాలని గ్రామస్తులు కోరుతుతున్నారు.సత్వరమే పూర్తి చేపిస్తా... ఎంపీడీఓ ఉపేంద్రయ్య ఇట్టి విషయమై స్థానిక కొణిజర్ల ఎంపీడీఓ ఉపేంద్రయ్యను వార్త ప్రతినిధి వివరణ కోరగా తక్షణమే కాంట్రాక్టర్తో మాట్లాడి ప్రహరీ గోడ పునర్నిర్మించేలా, అసంపూర్తి నిర్మాణంలో ఉన్న పాఠశాల భావనాలకు నిధులు విడుదలయ్యేలా ఉన్నంతాధికారు దృష్టికి తీసుకెళ్లి చొరవ తీసుకుంటానని తెలిపారు.

# పోడు నరికిన వ్యక్తి జైలు పాలు

*చంద్రుగొండ అక్టోబర్ 13, ప్రభాతవార్త*



చంద్రుగొండ మండలం రావికంపాడు గ్రామానికి చెందిన కుసాల శ్రీను అనే వ్యక్తి 2022న పోడు నరికిన కేసులో అప్పటి ఎఫ్ ఆర్ ఓ అమరుడు చలమల శ్రీనివాసరావు కేసు నమోదు చేయడంతో కోర్టుకి అటెండ్ కాకపోవడంతోనాన్ బేల్ బుల్ వారెంట్ కింద ప్రస్తుత ఎఫ్ ఆర్ ఓ ఎన్ ఎల్లయ్య ఆధ్వర్యంలో తన సిబ్బంది సహకారంతో సోమవారం కుసాల శ్రీను ని అదుపులోకి తీసుకొని కొత్తగూడెం కోర్టు నందు హాజరు పరిచారు కోర్టు ఆదేశాల మేరకు భద్రాచలం సబ్ జైల్లోకి తరలించినట్లు ఎఫ్ఆర్ఓ ఎల్లయ్య తెలిపారు ఈ సందర్భంగా ఎల్లయ్య మాట్లాడుతూ ఫారెస్ట్ నరికితే ఎంతటి వారి కైనా ఇదే గతి పడుతుందని గుర్తు చేశారు పోడు పేరుతో ఫారెస్ట్ నరికితే వారినీ కూడా జైలుకి పంపిస్తామని హెచ్చరించినారు

# చిరుత గోర్లు తస్కరించిన వ్యక్తికి జైలు శిక్ష

*కొత్తగూడెం లీగల్, అక్టోబర్ 13 ప్రభాతవార్త:*

చనిపోయిన చిరుత పులి గోర్లు తస్కరించిన వ్యక్తికి మూడు సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.25 వేల జరిమానా విధిస్తూ, కొత్తగూడెం మొదటి అదనపు జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కె. సాయి శ్రీ సోమవారం తీర్పు వెల్లడించారు. కేసు వివరాల ప్రకారం...చంద్రుగొండ మండలం అబ్బిపోవడం బీట్ పరిధిలోని కంపార్ట్మెంట్ నంబర్ 35 (బి-2) ప్రాంతంలో 2016 జూలై 3న ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ ఎం. రమేష్‌బాబు వ్యక్తిగత సమాచారం ఆధారంగా తన సిబ్బందితో అక్కడికి వెళ్లారు. ఆ సమయంలో అటవీ ప్రాంతంలో ఒక చిరుత పులి మృతదేహం కనబడింది. దానికి గోర్లు కోసి తీసుకెళ్లినట్లు గుర్తించిన ఫారెస్ట్ అధికారులు సమీప ప్రాంతంలో వెతికినప్పుడు మరో చిరుత పులి కూడా మృతదేహంగా కనుగొన్నారు. ఈ ఘటనపై రామవరం రేంజ్ ఆఫీసర్ జి. మధుసూదన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. విచారణలో ముద్దాయిలు రెండు మేకలు కనబడకపోవడంతో అడవిలో వెతుకుతూ, చిరుత పులులు వాటిని చంపేశాయని భావించి, మోనోక్రోటోఫాస్ అనే విషమందును మేకలపై ప్రయోగించినట్లు తేలింది. ఆ మేకలను తిన్న రెండు చిరుత పులులు చనిపోయాయి. తదుపరి దర్యాప్తులో మొదటి చిరుత పులి యొక్క నాలుగు కాళ్ల గోర్లు మరకల లక్ష్మారెడ్డి వద్ద నుండి రికవరీ చేశారు. ఈ కేసులో అబ్బుగూడెం గ్రామానికి చెందిన భూష సత్యం, పోతిని మంగయ్య, బుస హనుమంతరావు, కర్రీ ఆశయ, మరకల లక్ష్మారెడ్డి, మిడియా లక్ష్మయ్యలపై చార్జ్‌షీట్ దాఖలు చేశారు. విచారణ సమయంలో మిడియా లక్ష్మయ్య మరణించగా, మిగతా ఐదుగురిపై నేరం రుజువు కాలేదు.అయితే, మరకల లక్ష్మారెడ్డి నేరం చేసినట్లు రుజువడంతో ఆయనకు మూడు సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.25 వేల జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పు చెప్పారు. కేసులో ప్రాసిక్యూషన్ తరఫున నాగలక్ష్మి , విశ్వనాథ లు వాదనలు వినిపించగా, కోర్టు నోడల్ ఆఫీసర్ ఎస్.ఐ. ఆర్. ప్రభాకర్, కోర్టు లైజాన్ ఆఫీసర్ శ్రీనివాస్, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ కల్పనాలు సహకరించారు.

# సబ్ స్టేషన్ నిర్మాణ స్థలాన్ని పరిశీలించిన ట్రాన్స్‌కో ఎస్ఈ



*తల్లాడ, అక్టోబర్ 13, ప్రభాతవార్త*

మండల పరిధిలోని అన్నారుగూడెంలో నూతనంగా నిర్మించనున్న 33/11 కెవి సబ్ స్టేషన్ నిర్మాణ స్థలాన్ని టీజీఎన్‌పిడిసిఎల్ ఖమ్మం ఎస్ఈ శ్రీనివాసాచారి, ఎస్ఈ రాంబాబు పరిశీలించారు. ఇటీవల అన్నారుగూడెం గ్రామంలో సబ్ స్టేషన్ సమీపంలోనే 33/11 కెవి సబ్‌స్టేషన్ మంజూరు కాగా, ప్రదేశాన్ని పరిశీలించి, పలు సూచనలుచేశారు. ఈ సబ్ స్టేషన్ నిర్మాణంతో లో వోల్టేజ్ ఓవర్ లోడ్ సమస్యకు పరిష్కారం లభించనుంది. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి డిఇ ఎల్. రాములు, ఎంఆర్‌టి కన్‌స్ట్రక్షన్ డిఈ భద్రు, కృష్ణారావు, దాసు, ఏడిఈలు ఎస్‌కె. ఖాదర్‌బాబా, సతీష్, తుమ్మలపల్లి రమేష్, ఆపద వెంకట రామారావు, ఎల్లంకి వెంకటయ్య పాల్గొన్నారు.

# మహిళ ఆత్మహత్యకు కారణమైన వ్యక్తిపై కేసు

*అశ్వాపురం,ప్రభాతవార్త, అక్టోబర్ 13*

మల్లెలమడుగు గ్రామానికి చెందిన దూదిమెట్ల సరిత వయసు 35 సంవత్సరాలు అనే మహిళ తన భర్తతో గొడవపడి కొన్ని సంవత్సరాలుగా భద్రాచలంలోని పెట్రోల్ బంక్ లో పని చేస్తూ నివసిస్తుంది. ఆమెతో పరిచయం పెంచుకున్న భద్రాచలం సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులో ప్రైవేటుగా అటెండర్ పనిచేసే పోతురాజు గురుమూర్తి వయసు 35 సంవత్సరాలు అనే వ్యక్తి ఆమె దగ్గర డబ్బులు తీసుకోవడమే కాకుండా ఆమెను మానసికంగా ఇబ్బంది పెడుతూ ఉండడంతో ఈ నెల 11వతారీఖున మల్లెల మడుగు లోని తన ఇంటి వద్ద గడ్డి మందు తాగి



అపస్మారక స్థితిలోకి వెళ్లగా భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రి అక్కడి నుంచి ప్రైవేటు ఆసుపత్రికి తరలించే చికిత్స చేయగా సోమవారం ఉదయం మరణించినది.ఇట్టి విషయంపై మృతురాలి సోదరుడు ఉడతల లింగమల్లు ఫిర్యాదు మేరకు స్థానిక అశ్వాపురం సి ఐ గూడా అశోక్ రెడ్డి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు

## నేరాలు-దారుణాలు

# గరిడేపల్లి రైల్వే అండర్ బ్రిడ్జిలోకి వరద

## నిలిచిపోయిన రాకపోకలు



*కామేపల్లి, అక్టోబర్ 13 ప్రభాత వార్త:*

కామేపల్లి మండలం లోని గరిడేపల్లి రైల్వే అండర్ బ్రిడ్జిలోకి సోమవారం భారీ వర్షం కారణంగా వరద నీరు వచ్చి చేరింది. ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం వల్ల అండర్ బ్రిడ్జి పూర్తిగా జలమయం అయింది.దీంతో గరిడేపల్లికి రాకపోకలు నిలిచిపోయాయి. వాహనదారులు,గ్రామస్తులు మళ్లింపు మార్గంలోనే ప్రయాణాలు సాగించారు.భారీ వర్షం కురిసిన ప్రతిసారీ ఇక్కడ ఇదే పరిస్థితి నెలకొంటుండటం తో స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# దిమ్మె కూల్చిన ఘటన లో నలుగురు పై కేసు

*నేలకొండపల్లి, అక్టోబర్ 13 ప్రభాతవార్త*

దిమ్మె కూల్చిన ఘటన లో నలుగురు పై కేసు నమోదైంది. వివరాలు ఇలా ఉన్నాయి. నేలకొండపల్లి మండలం లోని పైనంపల్లి గ్రామంలో రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శంకుస్థాపన చేసిన శిలాఫలక దిమ్మెను ధ్వంసం చేసిన విషయంను స్థానికులు పంచాయతీ కార్యదర్శికి సమాచారం అందించారు. ఈ మేరకు పంచాయతీ కార్యదర్శి పోలీసులకు ఫిర్యాదు చేయటంతో సోమవారం నలుగురి పై నేలకొండపల్లి పోలీసులు కేసు నమోదు చేశారు.

# విద్యార్థినిలు అదృశ్యం

*దమ్మపేట రూరల్ అక్టోబర్ 13 ప్రభాతవార్త :*

దమ్మపేట మండలం అంకంపాలెం గిరిజన గురుకుల సంక్షేమ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల (బాలికలు)హస్టల్ నుంచి ఇద్దరు విద్యార్థినిలు అదృశ్యమైన సంఘటన ఆదివారం చోటుచేసుకుంది. ఈ సంఘటనపై ఆదివారం రాత్రి 11 గంటల సమయంలో ఫిర్యాదు అందిందని దమ్మపేట ఎస్సై సాయి కిషోర్ రెడ్డి తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం అంకంపాలెం గురుకుల సంక్షేమ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలో(బాలికలు) సత్తుపల్లి లోని ఓ మండలానికి చెందిన ఇద్దరు విద్యార్థినిలు ఆదివారం ఉదయం 7 గంటల సమయంలో హాస్టల్ నుంచి సిబ్బందికి సమాచారం ఇవ్వకుండా బయటికి వెళ్లారు. బయటకు వెళ్లిన విద్యార్థినిలు తిరిగి రాకపోవడంతో కళాశాల ఇంగ్లీష్ లెక్చరర్ భానోత్ హరిత విద్యార్థినిల తల్లిదండ్రులకు సమాచారం అందించారు. చుట్టు ప్రక్కల గ్రామాలలో వెతికిన బాలికల ఆచూకీ లభ్యం కాకపోవడంతో లెక్చరర్ హరిత ఆదివారం రాత్రి దమ్మపేట పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. లెక్చరర్ ఫిర్యాదు మేరకు దమ్మపేట ఎస్సై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఓట్ చోర్.. గద్ది చోడ్ పై సంతకాల సేకరణ



*తల్లాడ, అక్టోబర్ 13, ప్రభాతవార్త*

మండలంలో ఓట్ చోర్.. గద్ది చోడ్.. దేశ వ్యాప్త పిలుపులో భాగంగా తల్లాడ మండల వ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణులు సంతకాల సేకరించారు. మండలంలో ప్రతి గ్రామంలో స్వయంగా కార్యకర్తల వద్దకు వెళ్ళి నాయకులు సాధారణ పౌరుని నుండి కాంగ్రెస్ కార్యకర్త వరకు వారి దస్తూరితోనే దరఖాస్తులు నింపారు. కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జక్కంపూడి కిషోర్, కటికి కిరణ్‌కుమార్, కొమ్మినేని వెంకటేశ్వర్లు, షేక్ జమాల్, గుజ్జర్లపూడి చింటు, ఎర్రి కృష్ణారావు, కుప్పాల నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# గర్భిణీలకు సీమంతం - చిన్నారులకు అక్షరాభ్యాసం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త : కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త ఆధ్వర్యంలో జరుగుతున్న పోషణ్ మాసోత్సవంలో భాగంగా చిన్న నల్లబెల్లి పంచాయతీలో సోమవారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. గ్రామీణ ప్రజల్లో పోషకాహారం ప్రాముఖ్యతపై అవగాహన కల్పించడం లక్ష్యంగా ఈ కార్యక్రమంలో గర్భిణీ స్త్రీలకు సాంప్రదాయ పద్ధతిలో సీమంతం నిర్వహించగా, పాఠశాల వయస్సు చిన్నారులకు అక్షరాభ్యాసం కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా గర్భిణీలకు పౌష్టికాహార కిట్లను అందజేసి, గర్భధారణ దశలో అవసరమైన ఆహారపు అలవాట్లు, ఆరోగ్య పరీక్షల ప్రాముఖ్యత, ప్రసవానికి ముందు జాగ్రత్తలు వంటి అంశాలపై వివరణ ఇచ్చారు. ఈ సందర్భంగా దుమ్ముగూడెం మహిళా శిశు సంక్షేమ శాఖ సి.డి.పి.ఓ జ్యోతి మాట్లాడుతూ... మండలంలో ప్రతి గర్భిణీ స్త్రీ పౌష్టికాహార లోపం లేకుండా ఆరోగ్యంగా ఉండేలా అంగన్వాడీ, ఆరోగ్య సిబ్బంది సమన్వయంతో నిరంతర పర్యవేక్షణ కొనసాగుతోందని, దుమ్ముగూడెం మండలం సురక్షిత ప్రసవాల్లో జిల్లా, రాష్ట్రస్థాయిలో మొదటి స్థానంలో నిలవాలనే లక్ష్యంతో కృషి చేస్తున్నామని తెలిపారు. ఐసిడీఎస్ సూపర్వైజర్ సౌమ్య మాట్లాడుతూ పోషకాహారం తల్లి-శిశు ఆరోగ్యానికి



పునాది అని, గర్భిణీలు పచ్చి కూరగాయలు, పాలు, పప్పులు, రాగి, జొన్న వంటి సంపూర్ణ ఆహారం తీసుకోవాలని, అలాగే సమయానికి టీకాలు తీసుకోవడం, ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం అత్యవసరం" అని సూచించారు. ఎఫర్ట్ సంస్థ ప్రతినిధి మోనిక మాట్లాడుతూ మా సంస్థ గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల్లో పౌష్టిక లోపం లేకుండా ఉండేందుకు చిరుధాన్యాలతో లడ్డులు తయారు చేసి పంపిణీ చేసిందని, ఈ లడ్డులు పురుగుమందులు లేకుండా ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లో పండించిన ధాన్యాలతో తయారు చేయబడ్డాయని వివరించారు. ఈ కార్యక్రమంలో లీల ఉదయశ్రీ, లావణ్య, అంగన్వాడీ కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఐటిఐలో మిగిలిన సీట్ల కొరకు దరఖాస్తుల ఆహ్వానం



బూర్గంపహాడ్, ప్రభాతవార్త: ప్రభుత్వ ఆర్ ఐ టి ఐ ఏ టి సి భద్రాచలం, కృష్ణ సాగర్ నందు 2025 వాక్ ఇన్ అడ్మిషన్ కొరకు విద్యార్థుల నుండి ఆన్లైన్ ద్వారా దరఖాస్తుల కోరుచున్నట్లు ఆర్ ఐ టి ఐ కృష్ణ సాగర్ ప్రిన్సిపాల్ ధర్మాచారి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సెప్టెంబర్ సెషన్ కొరకు ఎన్ సి వి టి ప్యాటర్న్ క్రింద వివిధ ఇంజనీరింగ్, నాన్ ఇంజనీరింగ్ ఐటిఐ ,ఏటిసి ట్రేడ్స్ లలో శిక్షణ పొందటానికి మొదటి దఫా, రెండవ దఫా, మూడవ దఫా నాలుగవ దఫాలో మిగిలిన సీట్ల కొరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని తెలిపారు. జి.ఓ.వి వెబ్ సైట్ లో నిజ ధృవపత్రాల ఆధారాలతో దరఖాస్తు చేసుకోవాలని, ప్రతి రోజు హాజరు అయిన అభ్యర్థులు మెరిట్ ప్రాతిపదికన మాత్రమే సీట్లు కేటాయించబడతాయని ఆయన అన్నారు. ఈ నెల 13వ తేదీ నుండి ఈనెల 17వ తేదీ వరకు ప్రతి రోజు ఉదయం 09:00 గంటల నుండి మధ్యాహ్నం 01:00 గంటల వరకు వాక్ ఇన్ అడ్మిషన్లు కౌన్సిలింగ్ నిర్వహించబడుతుందని ఆయన తెలిపారు. కృష్ణసాగర్ లో నీ ప్రభుత్వ ఐటిఐ లో సీట్లు పొందాలనుకునేవారు నిర్దిష్ట కాలంలో 1 నుండి 10వ తరగతి వరకు స్టడీ సర్టిఫికెట్లు, టి సి సర్టిఫికెట్లతో ప్రభుత్వ ఐటిఐ కృష్ణసాగర్ లో హాజరు కావాల్సి ఉంటుందని అన్నారు. వాక్ ఇన్ అడ్మిషన్లు 2025 కొరకు ఆసక్తి గల అభ్యర్థులు ఇంతకుముందు అప్లై చేసుకోని అభ్యర్థులు కొత్తగా ఆన్ లైన్ లో నమోదు చేసుకోవాలి. అయితే, ఇప్పటికే నమోదు చేసుకున్న అభ్యర్థులు మళ్లీ నమోదు చేసుకోనవసరం లేదని అన్నారు. ఈ అవకాశాన్ని అర్హులైన అభ్యర్థులు వినియోగించు కోవాలని ఆయన కోరారు.

## నవీన్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిసిన రాజు యాదవ్

బూర్గంపహాడ్, ప్రభాతవార్త: కాంగ్రెస్ పార్టీ జూబ్లీహిల్స్ అభ్యర్థి నవీన్ యాదవ్ ను యాదవ సంఘం నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు దేగల రాజు యాదవ్ సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. శాలువాతో ఘనంగా సన్మానించి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. హైదరాబాద్ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ భారీ మెజార్టీతో గెలవాలని



## కల్వర్టు నిర్మాణం వెంటనే పూర్తి చేయాలి..

**- ఐటీడీఏ పీవోకు సిపిఎం వినతి**



భద్రాచలం టౌన్ ప్రభాతవార్త : భద్రాచలం గ్రామపంచాయతీ పరిధిలోని జగదీష్ కాలనీలో అసంపూర్తిగా ఉన్న కల్వర్టు నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేయాలని సిపిఎం ఆధ్వర్యంలో కాలనీవాసులు గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్, ఐ.టి.డి.ఏ.పి ఓ కు వినతిపత్రం అందించారు. స్పందించిన పిఓ స్వయంగా కల్వర్టును పరిశీలించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి మాట్లాడుతూ జగదీష్ కాలనీ ఎంపీ కాలనీ మధ్యలో కల్వర్టు నిర్మాణం చేపట్టి ఆరు నెలలు గడుస్తున్న నేటికీ పూర్తి కాలేదని ఈ మార్గంలో నడిచే పిల్లలు, పెద్దలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. కల్వర్టుపై స్లాబ్ వెయ్యకపోవడంతో చెక్కలు వేసుకుని స్కూల్ పిల్లలు దాటవలసిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. భారీ వర్షాలు వచ్చిన సందర్భంలో అక్కడ నిర్మాణంలో ఉన్న కల్వర్టు కనిపించకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని ఆయన అన్నారు. గ్రామపంచాయతీ అధికారులకు అనేకమార్లు విన్నపించుకున్న స్పందించడం లేదని అన్నారు. తక్షణమే కల్వర్టు నిర్మాణం పనులు పూర్తి చేసి ప్రజల ప్రాణాలు కాపాడాలని కాలనీవాసులు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు అంబోజీ రత్నం, సోయం జోగారావు, బేతం దిలీప్ కుమార్, ఎస్ డి ఫిరోజ్, రాజు నాయుడు, సురేష్, సంతోష్, శ్రీనివాస్ అనంత రాములు, అన్నపూర్ణ, నాగ ప్రియ, తదితరులు పాల్గొన్నారు..

## రికార్డుల నిర్వహణలో క్రమశిక్షణ రాహిత్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవు

**- ఐటిడిఏ పివో బి. రాహుల్**



భద్రాచలం ప్రభాతవార్త: గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడపబడుతున్న ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాలలో పనిచేసే సిబ్బంది యొక్క పూర్తిస్థాయి రికార్డులు సక్రమంగా నిర్వహించి చాలా జాగ్రత్తగా భద్రపరిచే విధంగా సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. సోమవారం ఐటీడీఏ కార్యాలయంలోని ట్రైబల్ వెల్ఫేర్ కార్యాలయమును ఆయన సందర్శించారు. డిడి ట్రైబల్ వెల్ఫేర్ సెక్షన్ లో పూర్తిస్థాయి రికార్డులను, సేవా పుస్తకములను ఆయన క్షుణ్ణంగా పరిశీలించి సేవా పుస్తకముల నిర్వహణ తీరును డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారి అశోక్ మరియు సిబ్బందిని అడిగి తెలుసుకున్న అనంతరం ఆయన మాట్లాడుతూ హెచ్ ఎం మరియు వార్డెన్ ఉపాధ్యాయులు సిబ్బందికి సంబంధించిన సర్వీస్ బుక్కులు పూర్తిస్థాయిలో పరిశీలించడం జరిగిందని, సర్వీస్ బుక్కుల నిర్వహణలో సిబ్బంది ఎవరైనా క్రమశిక్షణ రాహిత్యంగా ప్రవర్తించినట్లు నా దృష్టికి వస్తే కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు శాఖాపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని సిబ్బందికి హెచ్చరించారు. సర్వీస్ బుక్కులు నిర్వహణ విషయంలో ఆ సెక్షన్లకు సంబంధించిన సిబ్బంది చాలా జాగ్రత్తగా వ్యవహరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారి అశోక్, పర్యవేక్షకురాలు ప్రమీల బాయ్, సిబ్బంది రమణమూర్తి, రామకృష్ణారెడ్డి, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.




## పోలీస్ స్టేషన్లో సిసి రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన

**- ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే డా.తెల్లం**

భద్రాచలం టౌన్ ప్రభాతవార్త :



భద్రాచలం పట్టణ పోలీస్ స్టేషన్ ఆవరణం లోని గేటు నుంచి ఎస్ హెచ్ ఓ కార్యాలయం వరకు మంజూరైన సిసి రోడ్ల నిర్మాణ పనులకు సోమవారం పట్టణ సిఐ ఎం.నాగరాజు ఆధ్వర్యంలో శంకుస్థాపన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భద్రాచలం ఎమ్మెల్యే డా. తెల్లం వెంకట్రావు హాజరై కొబ్బరికాయ కొట్టి పూజలు చేశారు. పోలీస్ స్టేషన్ ఆవరణం వద్దకు చేరుకున్న ఎమ్మెల్యేకు సిఐ నాగరాజు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. అనంతరం సిఐ నాగరాజుతో పాటు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ఓ తిరుపతి, పట్టణ ఎస్ఐలు సతీష్, రామకృష్ణ, శ్యాం ప్రసాద్, పలు శాఖల అధికారులు, పోలీస్ శాఖ సిబ్బంది కొబ్బరికాయ కొట్టి పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## పర్ణశాలలో నీట మునిగిన సీతమ్మవారి నార చీరల ప్రదేశం



దుమ్ముగూడెం ప్రభాతవార్త : ఆదివారం నుంచి ఎడతెరిపి వేయకుండా కురుస్తున్న వర్షాలకు భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానంకు అనుబంధాలయమైన దుమ్ముగూడెం మండలం పర్ణశాల వద్ద గల సీత వాగు ఉధృతంగా పెరిగింది. దీంతో పర్ణశాల వద్ద సీతమ్మ వారి నార చీరల ప్రదేశం నీట మునిగింది. అదేవిధంగా ఆ ప్రదేశంలో ఉన్న సీతమ్మ వారి విగ్రహంతో పాటు శ్రీరాముని రాతి సింహాసనం, వామన గుంటలు తదితర చారిత్రక ఆనవాళ్ళు నీట మునిగాయి. ఈ తరుణంలో పర్ణశాల క్షేత్రానికి వచ్చిన భక్తులు భక్తులు ఆ ప్రదేశాన్ని తిలకించకుండానే వెను తిరిగారు.




# మౌలిక వసతుల కల్పనపై కూనంనేని ప్రత్యేక దృష్టి

**- మరుగుదొడ్లు, బస్ షెల్టర్ల నిర్మాణాలకు రూ.20 లక్షలు మంజూరు**

**- త్వరితగతిన పనులు పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తాం**

**- ఎమ్మెల్యే కూనంనేని**



కొత్తగూడెం, అక్టోబర్ 13 ప్రభాతవార్త:

నియోజకవర్గంలో ప్రజలకు కావాల్సిన కనీస మౌలికవసతుల కల్పనపై కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు ప్రత్యేక దృష్టి సారించారు. వివిధ పథకాల్లో మంజూరైన నిధులతో నియోజకవర్గంలో అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతుండగా, అనేక అభివృద్ధిపనులు పూర్తయి ప్రజలకు అందుబాటులోకి వచ్చాయి. తాజాగా సుజాతనగర్ మండల కేంద్రంలో మరుగుదొడ్లు, బస్ షెల్టర్, వేపలగడ్డలో మరో బస్ షెల్టర్ నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయి. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ సుజాతనగర్ మండల కేంద్రంలో ప్రజల సౌకర్యార్థం మరుగుదొడ్ల నిర్మాణానికి రూ.10లక్షలు, సుజాతనగర్ మండల కేంద్రం, వేపలగడ్డ గ్రామ సెంటర్లో బస్ షెల్టర్ల నిర్మాణానికి రూ.10 లక్షలు మంజూరయ్యాయని తెలిపారు. ఎమ్మెల్యే నిధులతో చేపట్టనున్న ఈ అభివృద్ధి పనులను ప్రారంభించి త్వరితగతిన పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తామని తెలిపారు. అభివృద్ధి పనులు, ప్రజలకు కావాల్సిన మౌలిక వసతుల కల్పనలో ఎలాంటి వివక్ష ఉండబోదని, నియోజకవర్గంలో ప్రజలకు కావాల్సిన అవసరాలు గుర్తించి ఇప్పటికె ప్రతిపాదనలు సిద్ధం చేసి సంబంధిత శాఖలకు అందించామని తెలిపారు. ప్రాధాన్యతా క్రమంలో అభివృద్ధి పనులు పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తామని తెలిపారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

# కోర్టు విషయాలు, పారావైజ్ వ్యాఖ్యలపై అధికారులకు శిక్షణ



కొత్తగూడెం, అక్టోబర్ 13 ప్రభాతవార్త:

సింగరేణి జీఎం(హెచ్ఆర్డి) టి.వెంకట రామా రెడ్డి ఆధ్వర్యం లో "న్యాయ సంబంధిత విషయాలు" , "పారావైజ్ వ్యాఖ్యలు" అనే అంశాలపై అవగాహన కల్పించుట కొరకు సింగరేణి సంస్థలో నూతనముగా నియామకమైన మేనేజ్మెంట్ ట్రైనీ(పర్సనల్), జూనియర్ ఎస్టేట్స్ ఆఫీసర్స్ మరియు వెల్ఫేర్ ఆఫీసర్(ట్రైనీ) సోమవారం నాడు కొత్తగూడెం సింగరేణి ప్రధాన కార్యాలయ హెచ్ఆర్డి కాన్ఫరెన్స్ హాల్ నందు డిప్యూటీ లా మేనేజర్ ఎం.మల్లేష్ నేతృత్వంలో ఒక్క రోజు శిక్షణా తరగతులను నిర్వహించడం జరిగింది. ఈ తరగతులలో శిక్షణా కార్యక్రమం లో డిప్యూటీ లా మేనేజర్ ఎం.మల్లేష్ కోర్టు కేసులలో సంస్థ తరపున ఏవిధముగా పారావైజ్ వ్యాఖ్యలు రూపొందించాలో మరియు కోర్టు నుండి వచ్చిన లేఖలకు ఈ విధముగా సమాధానం ఇవ్వాలి మొదలుగు అంశాలపై సంబంధించిన అన్ని అంశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఆర్డి డివై.పిఎం మైత్రేయ బంధు, హెచ్ఆర్డి డిపార్ట్మెంట్ సీనియర్ అసిస్టెంట్ కే.సందీప్ లు పాల్గొన్నారు.

# దేశి శిక్షణ పూర్తి చేసుకున్న 40 మంది ఇన్పుట్ డీలర్లకు సర్టిఫికెట్ల అందజేత

కొత్తగూడెం, అక్టోబర్ 13 ప్రభాతవార్త:



చుంచుపల్లి రైతు వేదికలో సోమవారం దేశీ కోర్సు పూర్తి చేసిన 40 మంది ఇన్పుట్ డీలర్లకు జిల్లా వ్యవసాయ అధికారి బాబురావు డిప్లొమా సర్టిఫికేట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన అభ్యర్ధులను అభినందిస్తూ, ఇప్పటి నుండి మీరు పారా ఎక్స్టెన్షన్ ప్రొఫెషనల్స్ గా పిలవబడతారు అని అన్నారు. రైతులకు సకాలంలో సాంకేతిక సహాయం అందిస్తూ, వ్యవసాయ రంగంలో వస్తున్న మార్పులను గుణాత్మకంగా అవగాహన చేసుకొని, పంటల మార్పిడి, ఆయిల్ పామ్,మునగ సాగు, వ్యవసాయ భూములలో సేంద్రీయ కర్బనము పెంపొందించడం ద్వారా రైతులకు లాభదాయకంగా మార్పులు చేయాలి అని పేర్కొన్నారు. సరిత్, ఆత్మ డిపిడి మాట్లాడుతూ... రసాయనిక ఎరువులు మరియు క్రిమిసంహారక మందులను తగ్గించి సేంద్రియ వ్యవసాయ పద్ధతుల వైపు రైతులను ప్రేరేపించాల్సిన అవసరాన్ని గుర్తు చేశారు. డాక్టర్ సుధాకర్, కొత్తగూడెం ఏడిఏ మాట్లాడుతూ... యూరియా ఎరువుకు బదులుగా కొంత శాతం నానోయూరియాను వాడకాన్ని సూచించారు. జిల్లా ఎరువుల డీలర్ల ప్రెసిడెంట్ సోమసుందరం, ఇన్పుట్ డీలర్లు తమ వ్యాపారంతోపాటు వ్యవసాయ రంగంలో సాంకేతిక మార్పులను రైతులకు చేరవేసి అధిక దిగుబడుల వైపు ప్రోత్సహించాల్సిన అవసరాన్ని తెలిపారు. ఫెసిలిటేటర్ జె. డేవిడ్ జయపాల్ రావు మాట్లాడుతూ... రైతులకు వ్యవసాయం, అనుబంధ శాఖలైన ఉద్యాన, పాడి పరిశ్రమలు, చేపల పెంపకం పై అవగాహన కల్పించి ప్రోత్సహించాల్సిన అవసరం ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగేశ్వరరావు, పారువుల డీలర్ల సంఘం కోశాధికారి, ప్రసాద్, ఎరువుల డీలర్ల సంఘం అధ్యక్షులు, రంజిత్ మరియు టీ.ఎన్. 2675 డీలర్లు పాల్గొన్నారు.



# కమ్యూనిటీ హాల్లో మెరుగైన వసతులు కల్పించాలి



రుద్రంపూర్, అక్టోబర్ 13 ప్రభాతవార్త:

రామవరం కమ్యూనిటీ హాల్ నందు ఆధునీకరణ పనులు శుభకార్యాలకు అనుగుణంగా నిర్మించడం జరిగింది,కానీ ఇంకా కొన్ని పనులను నిర్మించాల్సిన అవసరం ఉందని ఉద్యోగుల కుటుంబ సభ్యులు కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి. రజాక్ ను కోరడమైనది. దీంతో రజాక్ కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ శాలెం రాజును కలిసి కమ్యూనిటీ హాల్ సమస్యలపై మాట్లాడడం జరిగింది, ముఖ్యంగా రామవరం కమ్యూనిటీ హాల్ నందు బోరింగ్ కు పంపు మోటార్ ఏర్పాటు చేయాలని అలాగే కమ్యూనిటీ హాల్ నందు ఏ/సీలు బిగించాలి, అలాగే పార్కింగ్ స్థలం కేటాయించి చుట్టూ గోడలు కట్టడం జరిగింది, కానీ ఎగుడుదిగుడు బాగా ఉంది, లెవెల్ చేయించి ఫ్లోరింగ్ చేయించగలరు, కోతుల బెడద ఎక్కువ ఉన్నందున బౌండరీ చుట్టూ వాల్ పై సోలార్ మేష్ ఏర్పాటు చేయాలి, వాష్ బేసిన్ ఏరియాలో ఐరన్ గ్రిల్ ఏర్పాటు చేయాలి, ఎందుకంటే కోతులు రావడానికి అవకాశం ఉంది, ఎంట్రన్స్ నందు రెండవ గేట్ ఏర్పాటు చేయాలి, ఆవులు జంతువులు రాకుండా క్యాటిల్ గార్డ్ ఏర్పాటు చేయాలి, కిచెన్ పక్కన స్టోర్ రూమ్ ఏర్పాటు చేయాలి, డైనింగ్, కిచెన్ మధ్యలో చిన్న బిట్టు ఫ్లోరింగ్ చేయించాలి, స్టేజ్ ముందు రెండు లైటింగ్ కొరకు టవర్స్ ఏర్పాటు చేయాలి, స్టేజ్ ముందున్న ఓపెన్ ప్లేస్ లో లెవెలింగ్ చేయించి మొత్తం ఫ్లోరింగ్ చేయించాలి, కొత్తగూడెం ఏరియాలో చుట్టుపక్కల ఉన్న కార్మిక కుటుంబాలు కోరుచున్నారని తెలిపారు.

# పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య..

కొత్తగూడెం క్రైమ్, అక్టోబర్ 13 ప్రభాతవార్త:

అప్పు ఇచ్చిన వారిని నుండి వస్తున్న వేధింపులు తాళలేక పాత కొత్తగూడెంకు చెందిన మెరుగు నాగరాజు(45) అనే వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన మరణించిన ఘటన కొత్తగూడెంలో చోటు చేసుకుంది. ఇందుకు సంబందించి భాధితులు, పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. బాబుక్యాంప్కు చెందిన మోహన్, రాము అనే వ్యక్తులు నాగరాజు కి రూ.10 లక్షలు అప్పుగా ఇవ్వడం జరిగింది. గతంలో బట్టల ఫాపులో పని చేసి మానివేసి పాత కొత్తగూడెంలో ఉంటూ ఇడ్లీ, భజ్జిల బండిని నడుపుతూ కుటుంబంతో కలిసి జీవనం కొనసాగిస్తున్నారు. ఈ క్రమంలో మోహన్ ,రాము బాకీని వసూల్ చేసుకునేందుకు గత 10 రోజుల క్రితం నాగరాజు ఇంటికి వెళ్లి బెదిరింపులకు పాల్పడ్డారు. వేధింపులు తాళలేక నాగరాజు గడ్డిమందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు మెరుగైన చికిత్స కోసం వరంగల్ తరలించగా చికిత్స పొందుతూ సోమవారం మరణించడం జరిగింది. ఈ విషయమై నాగరాజు అన్న మెరుగు బాస్కర్ ఫిర్యాదు మేరకు కేసును మోహన్, రాము అనే వ్యక్తులపై నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ ఎం. కరుణాకర్ తెలిపారు. ఈ విషయం ఇలా ఉండగా స్థానికులు, కుటుంబ సభ్యులు మాత్రం 10 మందికి పైగా వచ్చి ఆరోజు వేధింపులకు పాల్పడటం జరిగిందని , అవమానం భరించలేక ఇలా చేశాడని వాపోతున్నారు. మృతుడికి భార్యతోపాటు కుమారుడు. కుమార్తె ఉన్నారు.

# ఎస్జీఎఫ్ జిల్లా అధ్యక్షుడిగా రామకృష్ణారావు

కొత్తగూడెం టౌన్ అక్టోబర్ 13 ప్రభాతవార్త:



ఇండియన్ స్కాట్ అండ్ గైడ్ ఫెలోషిప్ (ఐఎస్ జీఎఫ్)భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నూతన కార్యవర్గాన్ని రెండు రోజుల పాటు కొత్తగూడెం లో జరిగిన రాష్ట్రస్థాయి సమ్మేళనంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఐ ఎస్ జి ఎఫ్. జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు మాక్ మిక్కీ ఆధ్వర్యంలో ఈ నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. ఎస్ జీఎఫ్ భద్రాది కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడిగా, సింగరేణి రిటైర్డ్ పర్సనల్ మేనేజర్ పచ్చ రామకృష్ణారావు, కార్యదర్శి గా చిట్టి మల్ల బ్రహ్మం చారి, కోశాధికారిగా దాసరి సమ్మయ్య, జాయింట్ సెక్రటరీ గా ఎం. కళ్యాణిలతో కూడిన నూతన కార్యవర్గంతో జాతీయ కార్య నిర్వాహక అధ్యక్షుడు మ్యాక్ మిక్కీ ప్రమాణ స్వీకారం చేయించారు.

# కేంద్రీయ విద్యాలయ పనులు త్వరితగతిన చేయాలి

**- పరిశీలించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్**



కొత్తగూడెం, అక్టోబర్ 13 ప్రభాతవార్త:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు మంజూరైన కేంద్రీయ విద్యాలయానికి సంబంధించి తాత్కాలిక తరగతి గదులకై కేటాయించబడిన భవనానికి వెంటనే మరమ్మతులు చేపట్టాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అధికారులను ఆదేశించారు. పాత కొత్తగూడెంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆనంద ఖని లో గల భవన సముదాయాన్ని పరిశీలించి కేంద్రీయ విద్యాలయ సంఘటన్ వారు సూచించిన సూచనలకు అనుగుణంగా మార్పులు చేయుటకు ప్రతిపాదనలు రూపొందించి అందజేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ పనులు త్వరితగతిన పూర్తయి వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభం కల్లా కేంద్రీయ విద్యాలయం తరగతిలు ప్రారంభించేటట్లుగా చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో జిల్లా విద్యాశాఖ అకాడమిక్ మానిటరింగ్ అధికారి ఏ. నాగరాజశేఖర్, విద్యాశాఖ ఇంజనీరింగ్ విభాగ అధికారి రాజగోపాల్ పాల్గొన్నారు. అనంతరం పక్కనే గల పట్టణ గురుకుల పాఠశాల (బాలురు) సందర్శించి అక్కడ విద్యార్థులతో మాట్లాడి పిల్లలకు ఏమైనా అవసరాలు ఉంటే తనకు తెలియజేయాలని స్పెషల్ ఆఫీసర్ ను ఆదేశించారు.

# సర్వే వెంకటేశ్వరరావు దశదినకర్మల్లో పాల్గొన్న కొత్వాల

పాల్వంచ టౌన్, అక్టోబర్ 13 (ప్రభాతవార్త):

ప్రముఖ సర్వేయర్ తిరుమల శెట్టి (సర్వే)వెంకటేశ్వరరావు ఇటీవల మరణించారు. పాల్వంచ మునిసిపాలిటీ పరిధిలోని కాంట్రాక్టర్స్ కాలనీలో సోమవారం ఆయన దశదినకర్మల సందర్భంగా రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్,డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొని సర్వేయర్ కుమారుడు రవిశ్రీ తో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించి, సంతాపం,ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న సకినాల రాము తదితరులు పాల్గొన్నారు. అదేవిదంగా పాల్వంచ మండలం పరిధిలోని జగన్నాధపురం గ్రామంలో మంద సత్యనారాయణ మనమడు చిరంజీవి



సుశాంత్(4) అనారోగ్యంతో మరణించాడు. వారి కుటుంబానికి డిసిఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపారు. ఆయన వెంట మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న గౌడ్,దంతోజు కామాచారి,బాలాజీ నాయక్,జలగం వెంకటేశ్వర్లు,వీసం కృష్ణ ప్రసాద్,పాటి ధనమూర్తి,గాలం వెంకన్న,బానోతు లక్ష్మణ్,కాట్రేగుల నరసింహారావు,కొమరయ్య తదితరులు పాల్గొన్నారు.




# అన్ని మతాల వారు కుల మతాలకతీతంగా మానవత్వం చాటాలి

**- రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల**

పాల్వంచ టౌన్, అక్టోబర్ 13 ప్రభాతవార్త:



కులమతాలకతీతంగా అన్ని మతాలవారు సమాజ సేవ చేస్తూ మానవత్వం చాటాలని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని ఒడ్డుగూడెం,షేక్ ఖాసిం, పాత పాల్వంచకు చెందిన షేక్ జానీ మియా,మహమ్మద్ యూసఫ్ బాబా,మహమ్మద్ ఖాదర్ బాబు, షేక్ యాకూబ్ మియా,షేక్ రహీం, హజ్(ఉమ్రా) యాత్రకు సెప్టెంబర్ 17వ తేదీన వెళ్లి అక్టోబర్ 1వ తేదీన యాత్ర విజయవంతంగా ముగించుకొని వచ్చిన సందర్భంగా కొత్వాల వారిని సన్మానించారు. సోమవారం ఒడ్డుగూడెం లోని ఖాసిం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గెట్ టు గెదర్ కార్యక్రమంలో వారిని శాలువా బొకేలతో సన్మానించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ అన్ని మతాల సారాంశం పరోపకారమే అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఎస్ వి ఆర్ కె ఆచార్యులు,పైడిపల్లి మహేష్, ఉండేటి శాంతి వర్ధన్,కె రామశేషం రాజు(పెద్దరాజు), చింతలచెరువు రమేష్,ఎస్ కె చాంద్ మియా, అహ్మద్ జానీ,యాకూబ్,అక్బర్,ఎస్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్జేసి పూర్వ విద్యార్థి కుటుంబానికి 60వేల ఆర్థిక సహాయం

ఖమ్మం విద్యా విభాగం అక్టోబర్ 13, ప్రభాతవార్త:

నగరం లోని ట్రంక్ రోడ్ ప్రాంతం లో గల ఆర్జేసి కళాశాల పూర్వ విద్యార్థి పోలం శ్రీనివాస్ ఇటీవల మరణించగా ఆయనది పేద కుటుంబం కావడం తో కళాశాల పూర్వ విద్యార్థులు సమకూర్చిన 60వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని ఆయన కుటుంబానికి అందజేశారు.ఈ నగదు ను కళాశాల పూర్వ విద్యార్థులు శ్రీనివాస్ కుమార్తె కు ఎస్.బి. ఐ.టి., ఆర్జేసి విద్యా సంస్థల చైర్మన్ గుండాల కృష్ణ చేతుల మీదుగా సోమవారం అందజేశారు.ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ నిరుపేద తోటి విద్యార్థి కి



అండగా నిలవడం అభినందనీయ మన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్జేసి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఏ.లింగయ్య,కళాశాల పూర్వ విద్యార్థులుజగదీశ్,సూర్య, సంధ్య,శిరీష,లక్ష్మీనారాయణ,వెంకట్,సురేష్ తదితరులు

# విద్యుత్తు సదస్సులో వినియోగదారులు పాల్గొనండి...

**- అసిస్టెంట్ ఇంజనీర్ సాయితరుణ్**

అన్నపురెడ్డిపల్లి, అక్టోబర్ 13(ప్రభాతవార్త):

విద్యుత్తు సమస్యలపై జరగనున్న సదస్సును వినియోగదారులు సద్వినియోగపరుచుకోగలరని.విద్యుత్తు శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ సాయితరుణ్ కోరారు.తెలంగాణ నార్దర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్(టిజీఎన్పిడిసిఎల్) అధికారులు.వినియోగదారుల సంతృప్తిని సాధించడమే లక్ష్యంగా విద్యుత్తు సదస్సును సుజాతనగర్లోని విద్యుత్ ఉప కేంద్రంలో అధికారులు బుధవారం నిర్వహిస్తారని తెలియజేశారు.ఫోరం



సభ్యుల ఆధ్వర్యంలో జరిగే సదస్సులో విద్యుత్తు పునరుద్ధరణ, కాలిపోయిన ట్రాన్స్ఫార్మర్లు మార్చుటం. ఓల్టేజ్ హెచ్చుతగ్గులు, డిస్ట్రిబ్యూషన్ సిస్టం పెంపుదల, లోపాలున్న మీటర్లు మార్చుడం.కొత్త కనెక్షన్లు మంజూరు, అదనపు లోడ్ క్రమబద్ధీకరణ. అధిక విద్యుత్ బిల్లులు,కేటగిరిలో మార్పులు వంటి సమస్యలపై విద్యుత్తు వినియోగదారులు అభిప్రాయాలు తెలియజేయవచ్చని. సమస్యలను రాతపూర్వకంగా ఫిర్యాదు చేయవచ్చని.సమస్యల పరిష్కారానికి తక్షణమే అధికారులు చర్యలు తీసుకుంటారని ఏఈ సాయితరుణ్ తెలియజేశారు.

# తెల్ల బంగారం.. నల్ల బారింది..

**- అన్నదాత ముఖంలో ఆనందం పోయింది...**

**- అధిక వర్షపాతంతో తీవ్రంగా నష్టపోయిన రైతులు**


**- మద్దతు ధర కల్పించి అన్నదాతలను ఆదుకోవాలని వేడుకుంటున్న అన్నదాతలు**

చంద్రుగొండ ప్రభాతవార్త :



మండలంలో అధిక వర్షపాతానికి తెల్ల బంగారం కాస్త నల్ల బారడం తో అన్నదాత ముఖంలో ఆనందం పోయిన ఆందోళన కలిగిస్తున్న తెల్ల బంగారంపై ప్రభాతవార్త ప్రత్యేక కథనం చండుగొండ మండలంలో గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం పత్తి ఎక్కువగానే సాగు చేస్తున్నారు ఈ సంవత్సరం పత్తి సాగు 8500 ఎకరాలు అంటూ అధికారులు లెక్కలు చూపుతున్నారుపోయిన ఏడాది పత్తి కంటే మిర్చి ఎక్కువ సాగు చేసి మిర్చి పండించిన రైతులు ఆశించనంత ధర లేకపోవడంతో అప్పులతో సతమతమవుతున్న రైతులు ఈ సంవత్సరం మిర్చి సాగు తగ్గించి పత్తిపై దృష్టి పెట్టి గత సంవత్సరం ఎక్కువ ఎకరాలు పత్తి సాగు చేసినారు తొలకారిలో పత్తి సాగుకు అనుకూలంగా వర్షాలు రావడం తో ముందుగా నే పత్తి సాగు చేయడంతో వాతావరణం అనుకూలించడంతో పత్తి చేను వేపుగా పెరిగి కాపు కాశి పత్తి తీసే సమయంలో గత నెల రోజులు నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు పత్తి కాయలలో నీరు చేరి నల్లబడి పూసిన పత్తి పువ్వులు లో కూడా నీరు నెలబడటంతో కొందరు రైతుల చేలల్లో పత్తి పువ్వులలో మొలకలు వచ్చి రైతులకు దర్శనమిస్తున్న దీంతో మండలంలోని పత్తి రైతులు ఆందోళన చెందుతున్నారు వాస్తవానికి దసరా పండగ నాటికి గతంలో మొదటి పత్తి లోళ్ళు ఎత్తే వారము అంటూ వ్యాపారులు చెప్పుకొస్తున్నారు దసరా బోయ్ పది రోజులు గడుస్తున్న రైతులు పత్తిని తీయించే అందుకు ముందుకు రావడం లేదు. అందుకు కారణం నల్లబడ్డ పత్తిని కొంటారో లేద అని అనుమానం .ఈ సంవత్సరం పత్తి తీత కూలీలు కూడా మొదట్లోనే ఆకాశం అంటుతున్నాయి కింటాకు రెండు నుంచి మూడు వేల రూపాయలు అడుగుతున్నారు అని తెలుస్తుంది దీంతో కొందరు రైతులు తీయడమే మానేశారు ఇప్పటికే చేలల్లో ఒక్కో ఎకరములో మూడు నుంచి నాలుగు క్వింటాల పత్తి తీయకుండానే ఉంది అని కొందరు రైతులు తెలుపుచున్నారు మరో ప్రక్క అధి వర్షాల వల్ల మిర్చి తోటలలో అక్కడక్కడ వైరస్ పో కి. ( గుబ్బ చెట్లు) వస్తున్నట్లు రైతులు గమనించి ఆందోళన చెందుతున్నారు ఈ సందర్భంగా గానుగపాడు గ్రామానికి చెందిన యువరైతు ప్రభాత వార్త ముందు తన గోడును వెళ్లబోసుకున్నారు చంద్రుగొండ మండలం గానుగపాడు గ్రామానికి చెందిన చెవుల కిట్టయ్య అనే యువరైతు తనకున్న భూమితో పాటు మరికొంత కౌలుకు తీసుకుని ఐదు ఎకరాల మిర్చి 15 ఎకరాలు పత్తి సాగు చేయగా పత్తి కాపు బాగానే ఉన్నాయి ప్రభుత్వం మద్దతు ధర ఇస్తే గత సంవత్సరం మిగిలిన అప్పుల నుండి బయట పడతాము అనుకున్న కొన్ని రోజులకే గత నెల రోజుల నుండి కురుస్తున్న వర్షాలకు పత్తి కాయలు నల్లబడడంతో పాటు పత్తి సైతం నల్లబడి పోతుందని తెలిపారు ఇప్పటికే ఒక్కో ఎకరానికి 60 నుంచి 70 వేల రూపాయలు పెట్టుబడి పెట్టి ఉన్నాను అన్నారు ఈ వర్షం వల్ల మేము తీవ్రంగా నష్టపోయేమని నల్లబడిన కాయలను చూపిస్తూ కన్నీటి పరేంతమైనారు నల్లబడిన పత్తి తీయించే అందుకు కింటాకు 2000 పైగా కూలీలు అడుగుచున్నారు అన్నారు అయినా సరే పత్తి తీయించి అమ్మితే కనీసం కూలీలు అయినా వస్తాయా రావా అని భయంగా ఉంది అన్నారు ప్రభుత్వమే రైతులకు నష్టపరిహారం చెల్లించి మద్దతు ధర ప్రకటించి అన్నదాతలను ఆదుకోవాలని వేడుకున్నారు.





## అన్నదాతలకు నష్టపరిహారం ప్రభుత్వం చెల్లించాలి

**- సిపిఎం మండల నాయకులు రామిరెడ్డి వెంకటరెడ్డి**

మండలంలో ఈ సంవత్సరం గత నెల రోజుల నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు పత్తి రైతులు తీవ్రంగా నష్టపోయారు వర్షాలకు ఒక్కో ఎకరములో నాలుగైదు క్వింటాలకు పైగా పత్తి చేనులోనే తీయకుండా ఉంది అన్నారు అధిక వర్షాల వల్ల పత్తి నల్ల బడి తీసేందుకు వీలు లేకుండా మొలకలు రావడం వలన అన్నదాతలు తీవ్రంగా నష్టపోయారు ప్రభుత్వమే అన్నదాతలకు నష్టపరిహారం చెల్లించి మద్దతు ధర కల్పించాలని సిపిఎం పార్టీ తరఫున ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు



సిపిఎం మండల నాయకులు
రామి రెడ్డి వెంకట్ రెడ్డి



గానుగపాడు గ్రామం రైతు
చెవుల కిట్టయ్య

## తెలంగాణలో పార్టీ పూర్వవైభవం దిశగా అడుగులు

**- కార్యకర్తల కృషితోనే పార్టీకి మనుగ**

**- పోలిట్ బ్యూరో సభ్యుడు బక్కని నరసింహులు**



మధిర అక్టోబర్ 13 (ప్రభాతవార్త):

తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించిన తెలంగాణ ప్రాంతంలో తిరిగి పార్టీ పునర్వైభవానికి అడుగులు పడుతున్నాయని ఆ పార్టీ పోలిట్ బ్యూరో సభ్యుడు బక్కని నరసింహులు అన్నారు. సోమవారం మధిర నియోజకవర్గ కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఖమ్మం పార్లమెంటరీ పార్టీ కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం అధ్యక్షతన పార్టీ సంస్థాగత నిర్మాణ సన్నాహక సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన నరసింహులు మాట్లాడుతూ, పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా తెలంగాణ లో ఆవిర్భవించిన తెలుగుదేశం పార్టీ ఉమ్మడి రాష్ట్రంలో ప్రజలకు అన్ని ప్రాధాన్యత అంశాల్లో గౌరవాన్ని కల్పించి సంక్షేమ పాలనను అందించిన ఘనత పొందిందని అన్నారు. రాష్ట్ర విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పార్టీని తిరిగి అధికారంలోకి తీసుకురావడంలో జరిగిన కృషి పట్టుదల రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో కూడా కొనసాగనున్నదని అన్నారు. తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే అండదండగా ఉన్నారని వారి కృషి తోనే పార్టీకి మనుగడ అనేది అధిష్టానం గుర్తించడంతోపాటు ప్రణాళికయుతమైన కార్యక్రమాలతో రాబోయే రోజుల్లో రాజకీయ చరిత్ర చిత్రంలో తెలుగుదేశం పార్టీ కీలకపాత్ర పోషించనున్నదని ఆశాభావం వ్యక్తం చేశారు. తెలంగాణలో పార్టీకి ప్రస్తుతం కొనసాగుతున్న పరిస్థితుల లో కూడా రెండు లక్షల సభ్యత్వాలను నమోదు చేసుకోవడం రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ పట్ల ప్రజల్లో ఉన్న నమ్మకానికి నిదర్శనం అన్నారు. తెలుగుదేశం పార్టీని నమ్ముకున్న కార్యకర్తలు నాయకులకు ఎప్పుడు గుర్తింపు ఉంటుందని, పార్టీ కోసం త్యాగాలు చేసిన వారిని మర్చిపోవడం అనేది జరగదని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. ఖమ్మం పార్లమెంటరీ కన్వీనర్ వాసిరెడ్డి రామనాథం మాట్లాడుతూ,సత్తుపల్లి లోని కొన్ని మండలాలు, ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని డివిజన్లు మినహా జిల్లా వ్యాప్తంగా పార్టీ కమిటీలను నియమించామని, మిగిలిన వాటికికూడా త్వరలో నియమిస్తామన్నారు.త్వరలోనే తెలంగాణపై కూడా దృష్టి పెడతారని చెక్కు చెదరని కార్యకర్తల మనోబలంతో పార్టీ పునర్వైభవం సాధిస్తుందని ఆయన ధీమా వ్యక్తంచేశారు.టిటిడి పాలకవర్గ సభ్యుడు నన్నూరి నర్సిరెడ్డి మాట్లాడుతూ, తెలంగాణలో టిడిపి అధికార ప్రస్థానం ఖమ్మం జిల్లా నుంచే ప్రారంభం కావాలని, ఆ దిశగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం ఇటీవల మృతి చెందిన టిడిపి సీనియర్ కార్యకర్త పోతినేని వరమ్మకు రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం ఆమె స్వగృహంలో జరిగిన దశదిన కార్యక్రమంలో నాయకులు పాల్గొని కుటుంబ సభ్యులకు సంఘీభావం ప్రకటించారు. రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కాపా కృష్ణ మోహన్, రాష్ట్ర నాయకుడు చేకూరి శేఖర్ బాబు, టిడిపి లీగల్ సెల్ బాధ్యులు మల్లెంపాటి అప్పారావు, మధిర పట్టణ టిడిపి అధ్యక్షుడు మల్లాది హనుమంతరావు మాట్లాడారు. ఐటిడిపి రాష్ట్ర బాధ్యులు వేమూరి సునీల్, తెలుగుయువత రాష్ట్ర బాధ్యులు యలమంచిలి శివ, మండలాల టిడిపి అధ్యక్షులు దోమందుల సామేలు, మార్నీడి పుల్లారావు, చెరుకూరి చలపతిరావు. నున్నా తాజుద్దీన్,తెలుకుంట్ల శ్రీను నాయకులు వంగాల రామకోటి, చట్టు వెంకటేశ్వర్లు, మేడా వెంకటేశ్వరరావు, చెరుకూరి కృష్ణారావు, ఐటిడిపి అనుమోలు సతీష్, గద్దల ప్రకాశరావు, చటారి మునలి, వాసిరెడ్డి ప్రకాశరావు, వాసిరెడ్డి ఉపేంద్ర, వేల్పుల కొండ, వినుకొండ కృష్ణమూర్తి, యడవల్లి నాగభూషణం, నాగులంచ శ్రీనివాసరావు, మహిళా విభాగం బాధ్యులు కోనేరు రాణి, మేడేపల్లి రాణి, రత్నకుమారి తదితరులు పాల్గొన్నారు.




## అతివృష్టి పరిస్థితులతో నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి

**- తాసిల్దార్‌కు బిజెపి వినతిపత్రం**

మధిర అక్టోబర్ 13 (ప్రభాతవార్త :




రాష్ట్రంలో కొనసాగుతున్న అతివృష్టి పరిస్థితుల నేపథ్యంలో రైతాంగం తీవ్ర పోయిందని ప్రభుత్వం తక్షణమే రైతన్న ఆదుకునే దిశగా చర్యలు చేపట్టాలని బిజెపి పార్టీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ మేరకు మధిర నియోజకవర్గ పరిధిలో జరిగిన నష్టం పరిస్థితులపై కన్వీనర్ ఏలూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో తాసిల్దార్ రాళ్ల బండి రాంబాబుకు వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఖరీఫ్ సీజన్లో పంటల సాగు ప్రక్రియ ఆశాజనకంగా కొనసాగినప్పటికీ అతివృష్టి పరిస్థితులు పత్తి,మొక్కజొన్న మిరప, వరి,సుబాబుల్ తదితర అన్ని రకాల పంటలు సాగుచేసిరైతుల ఆశలను వమ్ము చేశాయని అన్నారు. లక్షల్లో సాగు చేసిన పంటలు చేతికి రాకపోగా రైతులు అప్పులు చేసి పంటల సాగు చేశారని ప్రస్తుతం వారి పరిస్థితి అగమ్య గోచరంగా తయారైందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుత పరిస్థితులను అంచనా వేసి నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకునే దిశగా అధికార యంత్రాంగంతో సమీక్షలు నిర్వహించి క్షేత్రస్థాయిలో జరిగిన నష్టాన్ని అంచనా వేసి పరిహారాన్ని చెల్లించేందుకు కృషి చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మధిర మండల ప్రభారీ, జిల్లా మీడియా కన్వీనర్ నెల్లూరి బెనర్జీ,మచ్చా కృష్ణరావు అంకె విజయ్, అంకె శ్రీనివాస్.. రైతులు కార్యకర్తలు పాల్గొన్నారు..

## ఓటు చోర్‌పై సంతకాల సేకరణను విజయవంతం చేయాలి..

**- కాంగ్రెస్ శ్రేణులకు పిలుపు**



మధిర అక్టోబర్ 13 (ప్రభాతవార్త:

ఓటు చోర్ సంతకాల సేకరణ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులంతా పాల్గొని విజయవంతం చేయాలని మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరం శెట్టి కిషోర్.. పిలుపునిచ్చారు. సోమవారం మధిర పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మధిర మండల గ్రామ శాఖ అధ్యక్షుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,బిజెపి ఓటు చోర్ తో ఎన్నికలు జరిగే రాష్ట్రాల్లో అధికారంలోకి రావాలని చూస్తుందని ధ్వజమెత్తారు. మహారాష్ట్ర, గుజరాత్ రాష్ట్రంలో కూడా ఓటు చోర్ కు పాల్పడిందని విమర్శించారు. రాత్రికి రాత్రి 60 లక్షల ఓట్లు నమోదు చేసిందని ఆరోపించారు. దీనిని నిరసిస్తూ ఏఐసీసీ అగ్ర నేత రాహుల్ గాంధీ పాదయాత్ర చేపట్టడం జరిగిందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత రాహుల్ గాంధీ పిలుపుమేరకు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు మధిర నియోజకవర్గం వ్యాప్తంగా అన్ని పట్టణాలు, గ్రామాల్లో ఓటు చోరీపై సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి గ్రామంలో 100కు పైగా సంతకాలు సేకరించి రాష్ట్రపతికి, ఎన్నికల కమిషన్కు పంపడం జరుగుతుందన్నారు. జిల్లా వ్యాప్తంగా సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు మధిర మండలంలోని కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ సమావేశంలో నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు తూమాటి నవీన్ రెడ్డి మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు దుంప వెంకటేశ్వర రెడ్డి సేవాదళ్ అధ్యక్షులు ఆదూరి శీను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కర్నాటి రామారావు, నిడమనూరు వంశీకృష్ణ, పగిడిపల్లి దేవిడ్, బిట్రా ఉద్దండయ్య, వనమా పిచ్చయ్య, ఓబుల లక్ష్మారెడ్డి, కరివేద రాంబాబు, దూదేకుల జానీ మధిర మండలంలో ని గ్రామ శాఖ అధ్యక్షులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన మిషన్ భగీరథ కార్మికులు

మధిర అక్టోబర్ 13 (ప్రభాతవార్త :

మిషన్ భగీరథ స్కీం కింద పనిచేస్తున్న 65 మంది కార్మికులు సోమవారం డిప్యూటీ సీఎం సతిమణి మల్లు నందిని విక్రమార్క సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాల అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై భారత రాష్ట్ర ట్రేడ్ యూనియన్ (బి ఆర్ టి యు) సంఘం నుండి కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి కరివేద సుధాకర్ ఆధ్వర్యంలో అమ్మ ఫౌండేషన్ ఛైర్మన్ మల్లు నందిని విక్రమార్క సమక్షంలో మిషన్ భగీరథ స్కీములలో పనిచేయు 65మంది కార్మికులు ఐ ఎన్ టి యు సి యూనియన్ నందు జాయిన్ కావడం జరిగింది.రాష్ట్ర వ్యాప్తంగా మిషన్ భగీరథ స్కీములలో పనిచేస్తున్న కార్మికులం ఎదుర్కొంటున్న సమస్యలను నందిని దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా నందిని విక్రమార్క మాట్లాడుతూ కార్మికుల సమస్యలు అన్ని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క దృష్టికి తీసుకెళ్లి సమస్యలు అన్నియు పరిష్కారమయ్యే విధంగా కృషి చేస్తానని.. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ కార్మికుల సంక్షేమమం విషయములో చిత్తశుద్ధి తో పనిచేస్తున్నదని హామీ ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వర రావు శ్రీనిధి విద్యాసంస్థల అధినేత అనిల్ తూమాటి నవీన్ రెడ్డి, రమణ నాయక్ ,కోన ధన కుమార్ మిషన్ భగీరథ స్కీములలో పనిచేస్తున్న వివిధ మండల నాయకులు పాల్గొనడం జరిగినది.



## అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందేలా అధికారులు కృషి చేయాలి

**- ఐ టి డి ఏ పి ఓ బి.రాహుల్**

భద్రాచలం (ప్రభాతవార్త :

వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ఐటీడీఏ గిరిజన దర్బార్ కు ఎంతో నమ్మకముతో వివిధ రకాల సంక్షేమ పథకాల కోసం అర్జీలు పెట్టుకునే గిరిజనులకు ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు అందే విధంగా సంబంధిత యూనిట్ అధికారులు కృషి చేయాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ యూనిట్ అధికారులకు ఆదేశించారు. సోమవారం ఐటిడిఏ సమావేశ మందిరంలో నిర్వహించిన గిరిజన దర్బార్లో వివిధ ఆదివాసి గిరిజన గ్రామాల నుండి వచ్చిన గిరిజనుల నుండి అర్జీలు స్వీకరించి తన పరిధిలో ఉన్నవి వెంటనే పరిష్కరించి, మిగతా వాటిని సంబంధిత అధికారులకు పంపుతూ అర్హులైన ప్రతి గిరిజన కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. ఈరోజు వచ్చిన అర్జీలలో పోడు భూముల పట్టాల ఆన్లైన్ చేయించుట కొరకు, పట్టాలలో పేర్లు మార్పు కొరకు, భూ సమస్యలు, వ్యక్తిగత సమస్యలు, చేపల సొసైటీ ఏర్పాటు కొరకు, స్వయం ఉపాధి ద్వారా జీవనా దారం పెంపొందించుకోవడానికి వ్యక్తిగత శిక్షణలు ఇప్పించుట కొరకు, వ్యవసాయానికి సంబంధించి కరెంటు, బోరు, మోటారు కొరకు, గిరిజన గ్రామాలలో విద్యుత్ సౌకర్యం కల్పించుట కొరకు, దీర్ఘకాలిక వ్యాధులకు వైద్యం చేయించుటకు ఆర్థిక సహాయం ఇప్పించుట కొరకు,సవర జలవిద్యుత్ పథకము ద్వారా బోరు బావులకు కరెంటు సౌకర్యం కల్పించుట కొరకు,పై చదువులు చదవడానికి ఆర్థిక సహాయం అందించుట కొరకు గిరిజనులు అర్జీలు పెట్టుకున్నారని ఆయన అన్నారు. గిరిజన దర్బార్ లో వచ్చిన అర్జీలు అన్ని ఆన్లైన్లో పొందుపరిచి అర్హులైన ప్రతి ఒక్కరికి విడతల వారీగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకుంటామని



ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారి అశోక్, ఈ ఈ ట్రైబల్ వెల్ఫేర్ మధుకర్, ఆర్ సి ఓ గురుకులం అరుణ కుమారి, ఏడిఎంహెచ్ ఓ సైదులు,ఏఓ రాంబాబు, ఇంచార్జ్ ఎస్.ఓ భాస్కరన్, హార్టికల్చర్ అధికారి ఉదయ్ కుమార్, ఏపీవో పవర్ వేణు, డి టి ఆర్ ఓ ఎఫ్ ఆర్ లక్ష్మీనారాయణ,ఎల్ టి ఆర్ డి టి నాగేశ్వరరావు, మేనేజర్ ఆదినారాయణ, జేడీఎం హరికృష్ణ, హెచ్ ఈ ఓ లింగా నాయక్, ఐసిడిఎస్ సూపర్వైజర్ చంద్రకళ, సిబ్బంది జోగారావు, స్వాతి తదితరులు

# వార్త ఎఫెక్ట్‌తో కదిలిన ఖమ్మం కార్పొరేషన్ అధికారులు

**- రోడ్లపై గుంటల పూడ్చివేతకు వేగం..!**

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త అక్టోబర్ 13:**

ఖమ్మం నగర వీధుల్లో ప్రమాదకరంగా మారిన గుంటలపై మన పత్రికలో ఇటీవల ప్రచురితమైన "ఖమ్మం కార్పొరేషన్ అధికారులు నిరక్ష్యం - మరమ్మత్తుల పేరుతో గుంటల నగరంగా మారిన ఖమ్మం వీధులు" అనే వార్తకు అధికారులు వెంటనే స్పందించారు. వార్త ప్రచురితమైన 24 గంటల్లోనే ఖమ్మం కార్పొరేషన్ యంత్రాంగం చురుగ్గా కదిలి, ప్రధాన రహదారులపై గుంటల పూడ్చివేత పనులు ప్రారంభించింది.వైరా రోడ్, కరుణగిరి బ్రిడ్జ్, బల్లేపల్లి రోడ్ వంటి ప్రధాన ప్రాంతాల్లో గుంటల కారణంగా వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతుండటాన్ని అధికారులు గుర్తించారు. ఈ సమస్యను పత్రికలో హైలైట్ చేయడంతో కమిషనర్



అభిషేక్ అగస్త్య గారు స్వయంగా ఆదేశాలు జారీ చేసి, ఇంజనీరింగ్ విభాగం సిబ్బందిని ఫీల్డ్‌లోకి దింపారు. వెంటనే రహదారులపై గుంటలను పూడ్చి, ప్రమాదాలను నివారించే చర్యలు తీసుకున్నారు. గుంటలు పూడ్చివేయడమే కాకుండా



ఖమ్మం కార్పొరేషన్ అధికారుల నిరక్ష్యం

మరమ్మత్తుల పేరుతో గుంతల నగరంగా మారిన

ఖమ్మం వీధులు

భవిష్యత్తులో రోడ్ల నాణ్యతను కాపాడేందుకు ప్రత్యేక పర్యవేక్షణ



బృందాలను ఏర్పాటు చేయాలని కమిషనర్ ఆదేశించినట్లు సమాచారం. వర్షాకాలం దృష్ట్యా రోడ్లలో మళ్లీ గుంటలు ఏర్పడకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత ఇంజనీర్లు, సూపర్‌వైజర్లు సూచనలు పొందారు.

# పొంగులేటి ప్రధాన అనుచరుడికే రక్షణ కరువు..


**- పట్టించుకోని పోలీసులు?**

**- మంత్రి పొంగులేటిని, జిల్లా ఎస్పీ కలుస్తా...**

**- పెద్దమ్మ గుడి కమిటీ డైరెక్టర్ చీకటి కార్తీక్**

**పాల్వంచ క్రైమ్, అక్టోబర్ 13 ప్రభాతవార్త:**

స్వయానా మంత్రి పొంగులేటి ప్రధానార్చరుకే రక్షణ కరువై ది తనపై దాడి జరిగిందని చెప్పిన పోలీసులు పట్టించుకోవడం లేదు. దసరా ఉత్సవాల సందర్భంగా దీక్ష చేపట్టి ముగింపు రోజు జమ్మి వేడుకల సందర్బంగా పెద్దమ్మతల్లి గుడి పాలకమండలి చైర్మన్ బాలినేని నాగేశ్వరావు ను, నన్ను ఉద్దేశ పూర్వకంగా చుట్టుముట్టి అసభ్యకరంగా దుర్భాషలాడుతు దాడి చేసేందుకు ప్రయత్నం చేశారని పెద్దమ్మ తల్లి గుడి కమిటీ డైరెక్టర్ చీకటి కార్తిక్ అన్నారు. సోమవారం విడుదల చేసిన ప్రకటన లో... సదరు వ్యక్తుల నుండి నాకు, నా కుటుంబానికి ప్రాణహాని ఉందని, జరిగిన ఘటనపై ఫిర్యాదు చేసినప్పటికి స్థానిక పోలీసులు ఎటువంటి చర్యలు తీసుకున్న దాఖలాలు లేవని అన్నారు. నేను దళిత సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి ని కాబట్టే ఈ పరిస్థితి ఏర్పడడానికి కారణమా ? అని ప్రశ్నించారు. నాకు, నా కుటుంబ సభ్యులకు ఎదురైన ఈ దౌర్జన్య కాండ మీకు ఎదురైతే ఎలా ఉంటుందో అధికారులు అలోచించాలని, రేపటి వరకు నాకు న్యాయం జరగకపోతే మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి, జిల్లా ఎస్పీకి స్థానిక పోలీసుల నిరక్ష్యంపై ఫిర్యాదు చేస్తానని సోషల్ మీడియా ద్వారా తన బాధని వ్యక్తపరిచాడు.



# యంగ్ ఇండియా గురుకులాలలను వేగవంతంగా నిర్మించాలి

**- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**- త్రాగునీరు, విద్యుత్ మౌలిక వసతుల కల్పన**

**- జూనియర్ కళాశాల మరమ్మత్తు పనులు యుద్ధప్రాతిపదికన పూర్తి**

**- యంగ్ ఇండియా గురుకులాల నిర్మాణం**

**తెలంగాణ పబ్లిక్ స్కూల్స్‌పై సమీక్షించిన జిల్లా కలెక్టర్**

**ఖమ్మం విద్యా విభాగం అక్టోబర్ 13, ప్రభాతవార్త :**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యంగ్ ఇండియా సమీకృత గురుకుల విద్యాలయ భవనాల నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ సమావేశ మందిరంలో యంగ్ ఇండియా గురుకులాల నిర్మాణం, తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ పై అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షి ంచారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ.. యంగ్ ఇండియా సమీకృత గురుకులాల నిర్మాణం సంబంధించి పత్రికల్లో తప్పుడు వార్తలు ప్రచురితమైతే వెంటనే రిజెండర్ జారీ చేయాలని అన్నారు. యంగ్ ఇండియా సమీకృత గురుకులాల నిర్మాణం సంబంధించి బిల్లులు 24



గంటల లోపు క్లియర్ చేయడం జరుగుతుందని, పనులు ఎక్కడా ఆలస్యం కావడానికి వీలు లేదని అన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో 200 కోట్ల వ్యయంతో 20 నుంచి 25 ఎకరాల విస్తీర్ణంలో 3500 పైగా పిల్లలకు వసతి కల్పించేలా అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా సమీకృత గురుకులాలను ప్రభుత్వం నిర్మిస్తుందని కలెక్టర్ తెలిపారు. యంగ్ ఇండియా గురుకులాలో నిర్మిస్తున్న ప్రాంతాలలో విద్యుత్ లోడ్ ను తట్టుకునే దిశగా సబ్ స్టేషన్ నిర్మాణ ప్రతిపాదనలను విద్యుత్ శాఖ తయారు చేయాలని కలెక్టర్ సూచించారు. యంగ్ ఇండియా గురుకులాల నిర్మాణానికి అవసరమైన విద్యుత్ సరఫరా పనులు తాత్కాలికంగా అందించాలని అన్నారు.రాబోయే 30 సంవత్సరాల వరకు త్రాగునీటి ఇబ్బందులు రాకుండా యంగ్ ఇండియా విద్యా సంస్థల వద్ద ఇన్ ఫ్రా అభివృద్ధి చేయాలని, భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని సంప్, ట్యాంకు నిర్మాణం ప్రతిపాదనలు తయారు చేయాలని అన్నారు. జిల్లాలో ఇన్ డోర్ సబ్ స్టేషన్ నిర్మాణానికి అవసరమైన భూములను యుద్ధ ప్రాతిపదికన గుర్తించి సంబంధించి శాఖలకు వెంటనే కేటాయించేలా ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ సూచించారు. ఖమ్మం జిల్లాలో 3 తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ అభివృద్ధికి నిధులు మంజూరు చేయడం జరిగిందని, ఈ నిధులను సక్రమంగా వినియోగిస్తూ ఆ పాఠశాలల సమగ్ర అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో జూనియర్ కళాశాల మరమ్మత్తుకు 2 కోట్ల 90 లక్షల నిధులు మంజూరు చేయడం జరిగిందని వీటిని సక్రమంగా వినియోగిస్తూ అవసరమైన పనులు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. ఇంటర్ విద్యకు సంబంధించి కళాశాలలో ఎఫ్.ఆర్.ఎస్. హాజరు రిపోర్ట్ అందించాలని అన్నారు. ప్రతి అధికారి వారానికి రెండు గురుకుల విద్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేసి అక్కడ పరిస్థితులను పరిశీలించి నివేదిక అందించాలని అన్నారు. ఈ సమావేశంలో విద్యుత్ శాఖ ఎస్.ఈ. శ్రీనివాసా చారి, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రవిబాబు, విద్యా శాఖ ఇఇ బుగ్గయ్య, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలి...

**- సమస్యలుంటే వెంటనే పరిష్కరిస్తాం...**

**- సౌకర్యాలు, పాఠశాల వసతుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి**

**- యూఆర్ఎస్‌ను సందర్శించిన జిల్లా కలెక్టర్**

**కొత్తగూడెం, అక్టోబర్ 13 ప్రభాతవార్త:**



పాఠశాల, వసతి గృహం పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని, ఏమైనా సమస్యలు ఉంటె వెంటనే పరిష్కరిస్తామని కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. విద్యార్థుల సౌకర్యాలు, పాఠశాల వసతుల అభివృద్ధిపై ఆయన ప్రత్యేకంగా దృష్టి సారించారు. ఈ క్రమంలో సోమవారం పాత కొత్తగూడెం ప్రాంతంలోని అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలను సందర్శించి, విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలు, వసతులు, మద్యాహ్న భోజన వంటశాల, శానిటేషన్ వ్యవస్థలను ప్రత్యక్షంగా పరిశీలించారు. మద్యాహ్న భోజన వంటశాలలో విద్యార్థులకు అందించే ఆహార నాణ్యత, శుభ్రత, మెనూ వివరాలను కలెక్టర్ ఆరా తీశారు. విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణలో పోషకాహారం ముఖ్యమైన పాత్ర వహిస్తున్నందున, ప్రతి రోజూ నాణ్యమైన ఆహారం అందేలా చూడాలని సూచించారు. గుడ్లు, కూరగాయలు, పాలు వంటి పోషక పదార్థాలను తప్పక భోజనంలో చేర్చాలని ఆదేశించారు. కలెక్టర్ గుడ్లు వండుతున్నారా? అని ప్రశ్నించినప్పుడు సిబ్బంది, టెండర్ సంస్థ నుండి సరఫరా లభించలేదని తెలిపారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ, జిల్లావ్యాప్తంగా ఉన్న యూఆర్ఎస్, కేజీబీవీఎస్ పాఠశాలల్లో కూడా ఇటువంటి సమస్యలు ఉన్నాయో గుర్తించి, తక్షణమే నివేదిక సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. విద్యార్థుల ఆహార సరఫరాలో ఎటువంటి అంతరాయం రాకుండా నాణ్యతతో కొనసాగించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. పాఠశాల పరిధిలోని మరుగుదొడ్లు, స్నానగదులు, హాస్టల్ గదులను కలెక్టర్ పరిశీలించారు. కొన్ని సెప్టిక్ ట్యాంకులు బ్లాక్ అయ్యి ఉన్నాయని సిబ్బంది తెలియజేశారు. వీటి మరమ్మతులు సంబంధిత ఇంజనీరింగ్ అధికారుల ద్వారా వెంటనే చేయాలన్నారు. అదేవిధంగా పాఠశాల ఆవరణలో నిల్వ నీరు ఉన్న ప్రాంతాలను శుభ్రపరచి, దోమల పెరుగుదలను నివారించడానికి సమయానుకూల చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థుల హాజరు, పాఠశాల విద్యార్థుల సంఖ్య, విద్యా ప్రమాణాలు, క్రమశిక్షణ వంటి అంశాలను కలెక్టర్ సవివరంగా తెలుసుకున్నారు. గత సంవత్సరం విద్యార్థులకు ఏకరూప దుస్తులు పంపిణీ చేసినట్లు, ఈ సంవత్సరం కూడా అదే విధంగా పంపిణీ చేయనున్నట్లు అధికారులు వివరించారు. పాఠశాల భవనం విద్యార్థుల సంఖ్యకు తగినంత కాకపోవడం అంశాన్ని సిబ్బంది వెల్లడించారు. విద్యార్థులు సౌకర్యవంతమైన వాతావరణంలో చదువుకునేలా చూడటం మన అందరి బాధ్యత అని కలెక్టర్ పేర్కొన్నారు. అవసరమైతే పాఠశాలను నూతన భవనంలోకి మార్చడం లేదా కొత్త ప్రదేశంలో కొత్త భవనం నిర్మించడం కోసం చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. పాఠశాల పరిశుభ్రతను మెరుగుపరచడానికి ఎలక్ట్రికల్ క్లీనింగ్ మెషిన్‌ను అందించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. పరిశుభ్రమైన వాతావరణం విద్యార్థుల ఆరోగ్యానికి, నేర్చుకునే ఉత్సాహానికి దోహదపడుతుందని స్పష్టం చేశారు. పాఠశాల పరిశుభ్రతలో ఎటువంటి నిరక్ష్యం చోటుచేసుకోరాదని బలంగా సూచించారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట సెక్టోరియల్ అధికారి ఏ. నాగరాజ శేఖర్, ఏఈ రాజమౌళి, పాఠశాల ప్రత్యేక అధికారి రాంబాయి, బోధన సిబ్బంది, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.



# సిపిఆర్‌పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి..

**- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**- జిల్లా అధికారులకు నిర్వహించిన సిపిఆర్ అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**





**ఖమ్మం వైద్య విభాగం అక్టోబర్ 13(ప్రభాతవార్త):**

సిపిఆర్ పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో జిల్లా అధికారులకు నిర్వహించిన సిపిఆర్ అవగాహన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ..సమాజంలో ఇటీవల కాలంలో హర్ట్ ఎటాక్ వల్ల చాలా మంది మరణిస్తున్నారని, హర్ట్ ఎటాక్ వచ్చిన వెంటనే సిపిఆర్ చేయడం వల్ల మనిషి ప్రాణాలు కాపాడేందుకు ఆస్కారం ఉంటుందని అన్నారు. సిపిఆర్ చేసేందుకు వైద్య రంగంలో ఎటువంటి అనుభవం అవసరం లేదని, సాధారణ మనుషులు కూడా సిపిఆర్ చేసి ప్రాణాలు కాపాడవచ్చని అన్నారు. ప్రతి ఒక్కరూ సిపిఆర్ ప్రక్రియపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. గోల్డెన్ అవర్ లో సిపిఆర్ చేయడం వల్ల ప్రాణాలు కాపాడ గలుగుతామని అన్నారు. మనిషి ఎప్పుడైనా స్పృహ కోల్పోతే వెంటనే సిపిఆర్ చేయాలని కలెక్టర్ సూచించారు. సిపిఆర్ ఒక లైఫ్ స్కిల్ అని, ప్రతి ఒక్కరు తప్పనిసరిగా తెలుసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో డి.ఆర్.ఓ. ఏ. పద్మశ్రీ, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ బి. కళావతి బాయి, డిసిహెచ్ఎస్ డా. రాజశేఖర్, డిప్యూటీ డిఎం. అండ్ హెచ్ఓ చందూ నాయక్, ప్రోగ్రాం అధికారి, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




# పేదల నివాస స్థలాల జోలికి వస్తే సహించేది లేదు

**- దండి సురేష్ సిపిఐ ఖమ్మం జిల్లా కార్యదర్శి**

**ఖమ్మం అక్టోబర్ 13 (ప్రభాతవార్త):**



నిరుపేద బుడగ జంగాలు నివాస స్థలాలు దేవుని గుడి నిర్మాణం పేరుతో ప్రభుత్వం ఖాళీ చేయమనడం సరైంది కాదని సిపిఐ ఖమ్మం జిల్లా కార్యదర్శి దండి సురేష్ తెలిపారు.సోమవారం సిపిఐ ఖమ్మం జిల్లా కార్యవర్గ సభ్యులు పగడాల మల్లేష్ ఆద్వర్యంలో ఖమ్మం నగర పాలక సంస్థ 15వ డివిజన్ అల్లీపూరం కొత్తగూడెం డివిజన్ ప్రాంతంలో బుడగ జంగాలు నివాస ప్రాంతంలో సిపిఐ బృందం జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి, నగర కార్యదర్శి షేక్ జానిమియా, కొత్తగూడెం డివిజన్ శాఖ కార్యదర్శి జొన్నలగడ్డ వెంకటేశ్వర్లు సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. అల్లీపూరం కొత్తగూడెం 15వ డివిజన్ పరిధిలో ద్వంసలాపూరం రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 408లో గత అనేక సంవత్సరాల నుండి బుడగ జంగాలు నివాస స్థలాలు కొనుగోలు చేసి నివాసాలు ఏర్పాటు చేసుకొని జీవనం సాగిస్తున్నారని 15వ డివిజన్ ప్రాంతంలో ప్రభుత్వం తిరుమల తిరుపతి దేవస్థానం వారి ఆధ్వర్యంలో శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయం నిర్మాణం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఖమ్మం జిల్లా కలెక్టర్ 15వ డివిజన్ పరిధిలో దేవాలయం నిర్మాణానికి అనుకూలంగా ఉందని తెలుపుతూ ఆ ప్రాంతంలో నిరుపేద బుడగ జంగాలు నివాస స్థలాలు ఖాళీ చేయాలనడంపై సిపిఐ పార్టీ స్పందిస్తూ ఈరోజు నిరసన కార్యక్రమం చేపట్టారు. ప్రభుత్వం దేవస్థానం నిర్మాణం కోసం పేదలను ఇండ్లు ఖాళీ చేయమంటే ఒప్పుకునే ప్రసక్తే లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఖమ్మం జిల్లా కార్యవర్గ సభ్యులు మేకల శ్రీనివాసరావు, సిపిఐ కొత్తగూడెం శాఖ కార్యవర్గ సభ్యులు రాపోలు కొండలు, మేడ చిన్ని, ఆలకొండ శ్రీను, రాపోలు సారయ్య, గండికోట బిక్షం, పల్లపు నాగయ్య, 15వ డివిజన్ కొత్తగూడెం ప్రాంత రైతులు గౌని గోవర్ధన్,బిర్ల రవి, గద్దల రాంబాబు, గొర్రెముచ్చు రాంబాబు,పిల్లిమల్ల రాము, నివాస స్థలాలు భాదితులు నిడిగుండ వెంకన్న,పస్తం శ్రీను, బోడపాటి కృష్ణ, రేపల్లి గోపి, రేపల్లి అంకారావు, నిడికొండ లక్షి మ్మ, కొండపల్లి లక్షి మ్మ, గంధం యాకమ్మ, కళ్యాణి అంజమ్మ, కొండపల్లి నాగలక్షి మ్మ తదితరులు

# జర్నలిస్టు వెంకటకృష్ణ మృతికి టిజెఎఫ్ ఘన నివాళి

**- మంచి మిత్రుని కోల్పోయాం**

**- టీజేఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ**

**ఖమ్మం అక్టోబర్ 13, ప్రభాతవార్త :**



స్కై లైన్ దినపత్రిక ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్, టి యు డబ్ల్యూ జే టీజేఎఫ్ ఖమ్మం నగర ఉపాధ్యక్షులు వి. వెంకట కృష్ణారావు (50) ఆదివారం రాత్రి తీవ్రమైన గుండె నొప్పితో మృతి చెందారు. గుండె నొప్పి రావడంతో చికిత్స నిమిత్తం కుటుంబ సభ్యులు వెంకటకృష్ణను ఆస్పత్రికి తరలించినప్పటికీ ప్రయోజనం లేకుండా పోయింది. జర్నలిస్టు వెంకటకృష్ణ మృతి వార్త సమాచారం తెలుసుకున్న తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టీజేఎఫ్) జర్నలిస్టుల బృందం సోమవారం శ్రీనగర్ కాలనీలోని మృతుని నివాసానికి వెళ్లి వెంకటకృష్ణ భౌతిక కాయం వద్ద పుష్పగుచ్చాలు ఉంచి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా టీజేఎఫ్ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి చిర్రా రవి లు మాట్లాడుతూ... జర్నలిస్టుల సంక్షేమం కోసం జరిగిన అనేక ఆందోళన కార్యక్రమాలలో వెంకటకృష్ణ ముందుండి జర్నలిస్టుల శ్రేయస్సు కోసం చురుకుగ పని చేసిన వ్యక్తి అని, ప్రతి ఒక్కరితో కలివిడిగా ఉంటూ మంచి పేరును సంపాదించుకున్నారని, నిబద్ధత కలిగిన జర్నలిస్టుగా గుర్తింపు పొందిన వెంకటకృష్ణ భౌతికంగా మన మధ్య లేకపోవడం బాధాకరమని అన్నారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు తీవ్ర ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.జర్నలిస్టు వెంకటకృష్ణ భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించిన వారిలో యూనియన్ జాతీయ కౌన్సిల్ సభ్యులు వెన్నబోయిన సాంబశివరావు, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ప్రధాన కార్యదర్శి శెట్టి రజినీకాంత్, సీనియర్ జర్నలిస్టు రామిశెట్టి విజేత, ఉపాధ్యక్షులు వనం నాగయ్య, మందుల ఉపేందర్, టీఎస్ చక్రవర్తి, 6టీవీ స్టాఫ్ రిపోర్టర్ కె . హరీష్ ,ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు, కోశాధికారి బిక్కి గోపి, సహాయ కార్యదర్శి మూల జీవన్ రెడ్డి,ఎలక్ట్రానిక్ మీడియా నగర అధ్యక్షులు యల్లమందల జగదీష్, నగర ప్రధాన కార్యదర్శి అమరవరపు కోటేశ్వరరావు, సంతోష్, ఉల్లోజు రమేష్,జర్నలిస్టు నాయకులు కాపర్తి నరేందర్, పానకాలరావు,ప్రభాకర్ రెడ్డి, సాయి, మురళి, నరసింహారావు, పి సి డబ్ల్యూ నరేష్, సాక్షి హుస్సేన్, కళ్యాణ్, ఐకాన్ న్యూస్ లక్ష్మణ్, తోట గణేష్, సి కె న్యూస్ ఉపేందర్, ఐజెయు నాయకులు నామ పురుషోత్తం, శీలం శ్రీనివాస్, మేడి రమేష్, నరసయ్య, భరత్, తదితరులు పాల్గొన్నారు.

## అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్‌గా ఉద్యోగన్నతి..

**ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త:**



అభినందించిన పోలీస్ కమిషనర్ సునీల్ దత్పదోన్నతులు మరింత బాధ్యతను పెంచుతుందని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. వివిధ పోలీస్ స్టేషన్లలో హెడ్ కానిస్టేబుళ్లుగా బాధ్యతలు నిర్వహిస్తూ అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ (ఏఎస్సై)గా ఉద్యోగన్నతి పొంది ఖమ్మం కమిషనరేట్ కు కేటాయించబడిన పోలీస్ అధికారులు సోమవారం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ గారిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారిని పోలీస్ కమిషనర్ అభినందించారు.కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ రామానుజం పాల్గొన్నారు.

## బిజెపి తీర్థం పుచ్చుకున్న మారుతి గౌడ్..

**- బిజెపి ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి ఆధ్వర్యంలో చేరికలు..**

**- పార్టీలోకి ఆహ్వానించిన రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు**

**ఖమ్మం, అక్టోబర్ 13, ప్రభాతవార్త:**

భారతీయ జనతా పార్టీ (బిజెపి) తెలంగాణ రాష్ట్రంలో తన బలాన్ని మరింత పెంచుకునే దిశగా అడుగులు వేస్తోంది. దీనిలో భాగంగా బిజెపి ఖమ్మం జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లాకు చెందిన ప్రముఖ డాక్టర్, న్యూరో సర్జన్ అయిన డాక్టర్ కె. మారుతి గౌడ్ సోమవారం అధికారికంగా బిజెపి పార్టీలో చేరారు. హైదరాబాద్ నాంపల్లిలోని రాష్ట్ర బిజెపి కార్యాలయం లో జరిగిన కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచంద్ర రావు మారుతి గౌడ్‌కు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. వీరితోపాటు మరో 50 మందిని కూడా పార్టీలోకి ఆహ్వానించి బిజెపి కండువా కప్పారు. ఖమ్మం నుంచి వచ్చిన డాక్టర్ మారుతి గౌడ్ చేరిక పార్టీకి, ముఖ్యంగా ఖమ్మం జిల్లాలో, మరింత బలాన్ని చేకూరుస్తుందని రాష్ట్ర అధ్యక్షులు ఈ సందర్భంగా పేర్కొన్నారు. వైద్యరంగంలో ఆయనకున్న అనుభవం, ప్రజాసంబంధాలు పార్టీ బలోపేతానికి దోహదపడతాయన్నారు. అనంతరం మారుతి గౌడ్ మాట్లాడుతూ, బిజెపి సిద్ధాంతాలు, ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వం నచ్చడం వల్లే తాను పార్టీలో చేరినట్లు తెలిపారు. తన వృత్తిపరమైన అనుభవంతోపాటు, ప్రజలకు సేవ చేసేందుకు రాజకీయాలను వేదికగా చేసుకుంటానని, పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కోశాధికారి వాసుదేవరావు, సన్నీ ఉదయ్ ప్రతాప్, నంబూరి రామలింగేశ్వరరావు, మండడపు సుబ్బారావు,ఆకుల నాగేశ్వరావు, బోయినపల్లి సురేష్,కొండా గోపి, రుద్రగాని మాధవ్,గోపి తదితరులు పాల్గొన్నారు.



## ఆర్థిక సహాయం

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్13 ః



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా ఎస్అండ్పీసీ ప్రైవేట్ సెక్యూరిటీ సిబ్బంది ఆధ్వర్యంలో సోమవారం తమతో పనిచేసే యం. రాజనర్సు, యం. విశ్వేసరరావు, బి. రమేష్ బాబు అనే ముగ్గురు సెక్యూరిటీ సిబ్బంది కుటుంబాలకు రూ. 66,600 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్అండ్పీసీ అధికారులు, ప్రైవేట్ సెక్యూరిటీ సూపర్వైజర్లు రామావతార్, డి. సుధాకర్, రబ్బాని తదితరులు పాల్గొన్నారు.




## సమస్యల పరిష్కారం కోసం చొరవ చూపాలి

### మణుగూరు ఏరియా టీబీజీకేఎస్ బ్రాంచి వైస్ ప్రెసిడెంట్ నాగెల్లి

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 13 ః



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీకేఓసీ-2, పీకేఓసీ-4గనుల్లో కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఏరియా అధికారులు చొరవ చూపాలని ఏరియా టీబీజీకేఎస్ బ్రాంచి ఉపాధ్యాక్షులు నాగెల్లి వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన సోమవారం మణుగూరు ఏరియా పీకేఓసీ-4ను సందర్శించి అక్కడ పని చేస్తున్న కార్మికుల సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఓపెన్కాస్టు క్వారీల్లో అంతర్గత రోడ్లు అధ్వానంగా ఉన్నాయన్నారు. అనేక రకాల సమస్యలతో కార్మికులు అనేక ఇబ్బందులు పడుతన్నారని అన్నారు. ముఖ్యంగా ఓసీ క్వారీల్లోని అంతర్గత రహదారులు అస్తవ్యస్థంగా ఉన్నాయని సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. వర్షాలు అత్యధికంగా కురువడంతో ఎంతో రోడ్లు దెబ్బతిన్నాయని, అనేక మంది కార్మికులు క్వారీలో రోడ్లపై జారీ పడుతున్నారని, రోడ్లు సరిగా లేకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కోంటున్నారని అన్నారు. కన్వేయన్స్ వాహనాలు లేక ఇబ్బందులు పడుతన్నారని అన్నారు. బైక్ షెడ్స్ కూడా సరిగా లేవన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాంచి నాయకులు మురళికృష్ణ, ముకేష్కుమార్, నరేష్, రాజేందర్, తిరుపతి, పూర్ణచందర్రావు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న బిఆర్ఎస్ నాయకుడు

పినపాక, ప్రభాతవార్త, అక్టోబర్ 13:



మండల పరిధిలోని మల్లారం గ్రామానికి చెందిన తల్లిదండ్రులను కోల్పోయిన చిన్నారులకు బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పోలిశెట్టి సత్తిబాబు ఆర్థిక సహాయం చేసి మానవత్వం చాటుకున్నారు. మల్లారం గ్రామనికి చెందిన కుంజా సురేష్, కుంజా సమ్మక్క దంపతులు అనారోగ్యంతో చనిపోయారు. తల్లి తండ్రులను కోల్పోయికుంజా శంకర్, కుంజా లలిత, కుంజా రామకృష్ణ, కుంజా కార్తీక్ లకు 5,000 రూపాయల నగదు, 25 కేజీల బియ్యంన్ని టిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు సత్తిబాబు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సమాజంలో తల్లిదండ్రులను కోల్పోయిన అనాథ పిల్లలకు తమ వంతు సహాయం అందజేయాలని పిలుపునిచ్చారు. తల్లిదండ్రులు కోల్పోయిన అనాథ పిల్లలకు ఆర్థిక సాయం అందజేసిన పోలిశెట్టి సత్తిబాబు ఔదార్యాన్ని అభినందించారు.

## మణుగూరు మున్సిపాలిటీలో నాసిరకంగా నిర్మాణ పనులు

### -సీపీఐ పట్టణ కార్యదర్శి దుర్గ్యాల సుధాకర్

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 13 ః




మణుగూరు మున్సిపాలిటీలో అన్ని రకాల నిర్మాణ పనులు నాసిరకంగా జరుగుతున్నాయని సీపీఐ పట్టణ కార్యదర్శి దుర్గ్యాల సుధాకర్ అన్నారు. ఆయన సోమవారం స్థానిక సీపీఐ కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడారు. మున్సిపాలిటీలో జరుగుతున్న అభివృద్ధి పనులను అధికారులు పర్యవేక్షించడం లేదన్నారు. ముఖ్యంగా అధికారుల నిర్లక్ష్యంతో పాటు పర్యవేక్షణ లోపం వలన పనులు నాణ్యత లేకుండా చేస్తున్నారని అన్నారు. పనులు చేపట్టిన కాంట్రాక్టర్లు తమ ఇష్టం వచ్చినట్లు నిర్మాణాలు చేపడుతున్నారన్నారు. అన్ని రకాల పనుల జాప్యంతో నత్తనడకన కొనసాగుతున్నాయని అన్నారు. ఈ సమావేశంలో సీపీఐ నాయకులు తోట రమేష్, వేర్పుల నరేష్, ఎస్వీ నాయుడు. ఆదర్ల రాములు, ప్రవీణ్, అంజనేయులు పాల్గొన్నారు.

## ఎడతెరిపిలేని వానలతో పంట నష్టపోతున్న మెట్ట పైరు రైతులు

### - ప్రభుత్వం ఆదుకోవాలని రైతుల వేడుకోలు

పినపాక, ప్రభాతవార్త, అక్టోబర్ 13:



ఇటీవల కురుస్తున్న ఎడతెరిపి లేని వానులకు మండల వ్యాప్తంగా మెట్ట పైరు రైతులు తీవ్ర నష్టాలు చూస్తున్నారు. తుఫాను కారణంగా కురుస్తున్న వానలకు పత్తి చేలు పూర్తిగా నీట మునిగి పంట చేతికి రాకుండా రైతులు నష్టాలను ఎదుర్కొంటున్నారు. పంట చేతికి వచ్చే క్రమంలో పడుతున్న వర్షాలకు పంటను దక్కించుకోలేక రైతులు పడుతున్న కష్టాలు వార్ణనరయితం. మండల పరిధిలోని వెంకట్రావుపేట, చింతలబయ్యారం, సింగిరెడ్డిపల్లి తదితర గ్రామాల్లో ఆదివారం రాత్రి కురిసిన వర్షం ప్రభావంతో మిరప పంట, ప్రత్తి పంట తీవ్రంగా దెబ్బతింది. పంట చేతికి వచ్చే సమయంలో భారీ వర్షాలు కురవడంతో పంట నష్టపోయామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంట పొలంలో వర్షపు నీరు నిలిచి మిరప మొక్కలు కుళ్లిపోతోందని, మరో రెండు రోజులు వర్షాలు ఇదేవిదంగా కురిస్తే వైరస్ వ్యాధులు మరింతగా వ్యాపించి పంటలు పూర్తిగా నష్టపోయే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు. గతేడాది మిర్చి పంటకు గిట్టుబాటు ధర లేకపోవడం, తెగుళ్లతో ఇబ్బందులు ఎదుర్కోవడం వలన రైతులు అప్పుల్లో కూరుకుపోయామని చెబుతున్నారు. ఈ ఏడాది అయినా పంటలు పండి వస్తే అప్పులు తీర్చుకుందామనుకుంటే వర్షాల కారణంగా మిరప పంటలు నీటమునిగి కుళ్లిపోతున్న నేపథ్యంలో నష్టాలు పెరిగే అవకాశం ఉందని రైతులు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వ్యవసాయ శాఖ తక్షణమే పరిశీలించి నష్టాన్ని అంచనా వేసి, రైతులకు తగిన నష్టపరిహారం అందించాలని రైతులు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు.

## సురక్షాను ముంచిన సింగరేణి

### - మణుగూరులో చెరువును తలపించిన రహదారులు

### - మునిగిన లోతట్టు ప్రాంతాలు

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్13 ః






మణుగూరులో ఆదివారం రాత్రి నుంచి ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షానికి సింగరేణిలోని డంప్ యార్డుల నుంచి జాలువారిని భారీ వరద నీరు సురక్షా బస్టాండ్ను ముంచింది. దీంతో రహదారులన్ని చెనువులను తలపించాయి. మణుగూరు-ఏటూనాగారం ప్రధాన రహదారిపై సోమవారం ఉదయం 10 గంటల వరకు రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. నది రోడ్డుపై పారుతుందా అనే రీతిలో మోకాటిలోతులో వరద నీరు ప్రవహిండం మూలంగా డ్రైనేజీల నుంచి ఎదురు పోటు వేసిన వర్షపు నీరు షాపుల్లోకి ప్రవేశించడంతో వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోన్నారు. సమీపంలోని శేషగిరినగర్, భగత్సింగ్నగర్ జనవాసాలు చాల మేరకు లోతట్టులో ఉండడంతో ఇళ్లలోకి చేరిన వరద మూలంగా మంచి నీరుకూడా కరువై వంట వండుకునే పరిస్థితిలు లేక ప్రజల ఇబ్బందులు పడ్డారు. గతంలో సింగరేణి సంస్థ నుంచి వరద నీరు ఏనాడు కూడా ఊరిపైకి ప్రవహించిన దాఖలాలు లేవు. సింగరేణి కార్మికుల ఆవాస గృహాలు పీకేఓసీ-2. పీకేఓసీ-4 గనులకు, పట్టణ ప్రాంతానికి మధ్యలో ఉండటం మూలంగా తమ కార్మిక కాలనీపైకి వరద రాకుండా అనేక జాగ్రత్తలు తీసుకున్న సంస్థ ఓసీపీ విస్తరణతో కార్మికులను పైలట్ కాలనీ నుంచి తర్వాత జాగ్రత్తలు పూర్తిగా విస్మరించింది. డంప్ యార్డల చుట్టూ విధిగా ఏర్పాటు చేయాల్సిన ట్రెంచ్ల పద్దతికి స్వస్తి పలకడంతో వర్షం ప్రతిసారి మణుగూరు పట్టణం ముంపుకు గురైతుంది. ఐదేళ్ల క్రింత ఆర్ధ రాత్రి పూల గాంధీనగర్పై విరుచుకుపడ్డ వరద మూలంగా గనుల్లో ఉన్న భారీ బౌలర్స్ కూడా వరద నీటితో ఇళ్లపై దోర్లుకుంటూ రావడంతో ప్రజలు అప్రమత్తం ఆయిన కారణంగా పెను ప్రమాదం తప్పింది. సింగరేణి నిర్లక్ష్యం మూలంగా లనేక సంఘటనలు జరుగుతున్నప్పటికీ ప్రజల నుంచి వ్యతిరేకత వ్యక్తమైన ప్రతి సారి దిద్దుబాటు చర్యలు చేపడుతామంటూ ఇస్తున్న హామీలకు స్థానిక అధికారులు తలలు ఊపడం పరిస్థితి సద్దుమనిగిన తర్వాత మరిచిపోవడం సర్వసాధారణమైంది. ఈ ఏడాది అధిక వర్షపాతం ఉన్నప్పటికీ మణుగూరు మున్సిపాలిటీ పరిధిలో, మండల పరిధిలో ముంపుకు గురైన ప్రాంతాలన్ని కేవలం సింగరేణి నిరక్ష్యం మూలంగానే చోటుచేసుకున్నాయి. ఆర్థిక వనరులు, భారీ యంత్రాలు చేతిలో ఉండి కూడా బొగ్గు ఉత్పత్తి వైపు తప్పా ప్రజా సంక్షేమం పట్ల దృష్టి పెట్టని సింగరేణి మూలంగా విపత్కర పరిస్థితులు దాపరిస్తున్నాయని, నివారణ చర్యలపై స్థానిక యంత్రాంగం, పాలకులు సింగరేణిపై గట్టి వత్తిడి తేవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



## టపాసులకు అనుమతులు తీసుకోవాలి..



ఇల్లందుటౌన్, అక్టోబర్ 13, ప్రభాతవార్త: దీపావళి పండుగ సందర్భంగా ఏర్పాటు చేసే టపాసుల దుకాణాలకు తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలని ఇల్లందు డిఎస్పి ఎన్.చంద్రభాను సూచించారు. సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్లో టపాసుల దుకాణాల నిర్వాహకులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ నియమ నిబంధన ప్రకారం షాపులను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. షాపుల వద్ద ఘర్షణలకు పాల్పడితే ఉపేక్షి ంచేది లేదని హెచ్చరించారు. రాత్రి సమయాలలో టపాసుల దుకాణాల వద్ద మద్యం సేవించి అల్లర్లకు పాల్పడవద్దని, అలా చేసే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని అన్నారు. ఆయా షాపులలో టపాసుల నిల్వలను ఉంచకుండా, తెచ్చిన సరుకులు మొత్తం విక్రయించుకోవాలన్నారు. మిగిలితే హోల్ సేల్ వ్యాపారులకు వాపసు ఇచ్చేలా ఏర్పాటు చేసుకోవాలన్నారు. టపాసులను ఇంట్లో నిల్వ ఉంచినట్లయితే ప్రమాదవశాత్తు అవి పేలే అవకాశం ఉందన్నారు. ఇంటి వద్ద టపాసులు కాల్చే సమయంలో పిల్లల తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని, పిల్లలను ఎప్పటికప్పుడు పర్యవేక్షి స్తూ ఉండాలని కోరారు. ఈ సమావేశంలో సీఐ తాటిపాముల సురేష్, ఎస్ఐలు సూర్య, హసినా, అగ్నిమాపక శాఖ అధికారి రామారావు, సిబ్బంది పాల్గొన్నారు.

## శాస్త్రీయ విద్యా సాధనకై విద్యార్థి లోకం సంసిద్ధం అవ్వాలి: ముక్తి సత్యం




గుండాల, అక్టోబర్ 13 ప్రభాతవార్త : మండల కేంద్రం లో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి.డి.ఎస్.యు) గుండాల మండల మహాసభ సోమవారం నిర్వహించారు. మహాసభ సంధర్భంగా పి.డి.ఎస్.యు జెండాను మండల అధ్యక్షులు భాస్కర్ ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో అల్ ఇండియా ట్రైబల్ ఫోరం జాతీయ కన్వీనర్ ముక్తి సత్యం, పి.డి.ఎస్.యు జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రణయ్ కుమార్ పాల్గొని ప్రసంగించారు. విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలని, శాస్త్రీయ విద్య సాధనకు విద్యార్థులు కృషి చేయాలని, ఆ దిశగా విద్యార్థులు విద్యార్థి పోరాటాలు నిర్వహించాలని అన్నారు. విద్యార్థులు ప్రశ్నించే తత్వాన్ని విద్యార్థి దశ నుంచే అలవరించుకోవాలని చదువులో ప్రశ్నకు సమాధానం ఉన్నట్లు సమాజ అభివృద్ధి ప్రశ్నపై ఆధారపడి ఉందని, నేడు ఆ ప్రశ్నించే తత్వాన్ని పాలకులు అణచివేస్తున్నారని, ఈ అణచివేతకు వ్యతిరేకంగా 50 సంవత్సరాలుగా పి.డి.ఎస్.యు అవిరామ పోరాటాలు చేస్తుందన్నారు. నేడు విద్యావ్యవస్థ తిరోగమనం తీసుకుందని శాస్త్రీయ భావజాలాన్ని పెంపొందించే విద్య ఈ రోజు బ్రాహ్మణయ్య, హిందుత్వ, మనుధర్మ భావజాలంలో కొట్టుకుపోతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అశాస్త్రీయ భావాజాలన్ని పాలకులు విద్యావ్యవస్థలో చొప్పించడానికి నూతన జాతీయ విద్యా విధానం పేరుతో విద్యా వ్యవస్థ పై దాడికి పూనుకున్నారని, దీనికి వ్యతిరేకంగా బలమైన విద్యార్థి పోరాటాలు నిర్వహించాలని, ముఖ్యంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో గుండాల మండలం ఏజెన్సీ ప్రాంతమని, అనేకమంది గిరిజన విద్యార్థులు ప్రభుత్వాలు తీసుకొస్తున్న విద్య వ్యతిరేక విధానాల వల్ల విద్యకు దూరమవుతున్నారని, విద్య వ్యవస్థ పై ప్రభుత్వ తప్పుడు నిర్ణయాలు మానుకోవాలని అన్నారు. ఏజెన్సీ ప్రాంత విద్యార్థుల భవితవ్యానికి ప్రభుత్వం బాటలు వేయాలని, తక్షణమే ప్రభుత్వ విద్యారంగ సమస్యలు పరిష్కారం చేయాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు జిల్లా సహాయ కార్యదర్శి వెంకటేష్, జిల్లా, జిల్లాకు కోశాధికారి భాస్కర్, నాయకులు ప్రేమ్, మండల నాయకులు లోకేష్, భాస్కర్, షాహిద్, రామకృష్ణ, రాహుల్, మీనాక్షి , వికాస్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్‌కై సమిష్టిగా పోరాడాలి..



ఇల్లందు, అక్టోబర్ 13, ప్రభాతవార్త: రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన బీసీల రిజర్వేషన్ కోసం బీసీ కులాలు సమిష్టి కృషితో పోరాడాలని బీసీ నేతలు తెలుపునిచ్చారు. పట్టణంలోని ఐత ఫంక్షన్ హాల్ లో సోమవారం జరిగిన బీసీల ఐక్యవేదిక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో 56 శాతం బీసీలు ఉన్నారని, మరో 10 శాతం ముస్లిమ్ లు ఉన్నారన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇచ్చేందుకు అసెంబ్లీలో బిల్లు ఆమోదం తెలిపి కేంద్ర ప్రభుత్వం వద్దకు పంపినా ఆమోదం తెలపలేదన్నారు. బీసీలు ఎక్కువగా ఉన్నప్పటికీ రాజకీయంగా వెనుకపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో బీసీలు ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా అగ్రభాగాన నిలవాలని, అందుకు రిజర్వేషన్ కోసం పోరాటాలు నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. బీసీ రిజర్వేషన్ కోసం ఈనెల 18న జరుప తలపెట్టిన బంద్ కు బీసీ కులాలకు చెందిన ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. బీసీ రిజర్వేషన్ సాధన కోసం పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరూ పాల్గొనాలని కోరారు. ఎట్టి పరిస్థితుల్లోనైనా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ సాధించాలని సూచించారు. ఈ సమావేశంలో బీసీ నాయకులు దిండిగాల రాజేందర్, మడత వెంకట్ గౌడ్, ఎస్. రంగనాథ్, మడుగు సాంబమూర్తి, బొళ్ళ సూర్యం, చిల్ల శ్రీనివాస్, వృత్తి, నాయకులు పాల్గొన్నారు.

## ఖమ్మం నగరంలో నేటి నుంచి ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ ప్రారంభం

- కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి స్వయంగా పర్యవేక్షణ
- ప్రధాన రోడ్లలో స్వచ్ఛతపై సమీక్ష
- అధికారులు, సిబ్బందికి స్పష్టమైన సూచనలు



ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త అక్టోబర్ 13: ఖమ్మం నగరంలో పరిశుభ్రతను మెరుగుపరచడమే లక్ష్యంగా, జిల్లా పరిపాలన విస్తృత పారిశుధ్య కార్యక్రమాన్ని ప్రారంభించింది. కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆధ్వర్యంలో అక్టోబర్ 13 నుండి 10 రోజులపాటు "ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్" నిర్వహించబడుతోంది. ఈ డ్రైవ్‌లో భాగంగా సోమవారం ఉదయం కలెక్టర్ స్వయంగా ఖమ్మం నగరంలోని ప్రధాన రోడ్లను పరిశీలించి, పారిశుధ్య పనుల పురోగతిని అంచనా వేశారు. కలెక్టర్‌తో పాటు మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య మున్సిపల్ అధికారులు, పార్కుల, పబ్లిక్ హెల్త్ విభాగ సిబ్బంది, శానిటరీ సూపర్వైజర్లు పాల్గొన్నారు. వారు నగరంలోని వైర్ రోడ్, ఇల్లందు క్రాస్ రోడ్, బైపాస్ రోడ్, శ్రీ శ్రీ సర్కిల్, ప్రభుత్వ ఆసుపత్రి పరిసరాలు, నెహ్రూ నగర్, గాంధీచౌక్, మయూరి సెంటర్ నుండి రాపర్తినగర్ వరకు పరిశుభ్రతా పనులను పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ – "ప్రజా ఆరోగ్యం, నగర అందం రెండింటికీ పరిశుభ్రత అత్యంత ముఖ్యమని" గుర్తుచేశారు. గందరగోళంగా ఉన్న మురికివీధులు, చెత్త గుట్టలు, డ్రెయిన్లను పూర్తిగా శుభ్రం చేయాలని మున్సిపల్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రతి వార్డు స్థాయిలో ప్రత్యేక బృందాలు ఏర్పాటుచేసి, ఉదయం-సాయంత్రం రెండుసార్లు శుభ్రపరిచే పనులు కొనసాగించాలని సూచించారు. ఆయన అదనంగా పేర్కొంటూ -మీగృహాల నుంచి చెత్తను వేరు చేసి సేకరించే విధానంపై ప్రజల్లో అవగాహన కల్పించాలి. డ్రైనేజ్ కవర్లు, చెత్త బిందెలు, రోడ్డు పక్కన చెత్త పేరుకుపోకుండా నిరంతర పర్యవేక్షణ చేయాలి. ఎవరి నిర్లక్ష్యం వల్ల చెత్త పేరుకుపోయినా బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటాం" అని స్పష్టం చేశారు. మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య మాట్లాడుతూ, పరిశుభ్రతా డ్రైవ్‌ను విజయవంతంగా అమలు చేయడానికి అవసరమైన సిబ్బంది, వాహనాలు, యంత్రాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ప్రజలు కూడా ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలని, తమ పరిసరాలను శుభ్రంగా ఉంచాలని కోరారు. ఈ సందర్భంగా నగరంలోని పలువురు ప్రజా ప్రతినిధులు, కాలనీ వాసులు కూడా కలెక్టర్ బృందానికి తమ సూచనలు తెలియజేశారు. కలెక్టర్ వాటిని శ్రద్ధగా విని, సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఖమ్మం నగరంలోని ప్రతి వార్డులో ఈ డ్రైవ్ కొనసాగుతుందని, 10 రోజుల తర్వాత సమీక్ష సమావేశం నిర్వహించి, పనులపై నివేదిక ఇవ్వాలని ఆయన సూచించారు.




ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## విద్యుత్ సర్క్యూట్ కారణంగా కాలిపోయి ఇంటిని సందర్శించిన ఎమ్మెల్యే కోరం

- సంఘటన గల కారణాలను అడిగి తెలుసుకొని అండగా ఉంటామని హామీ



టేకులపల్లి, అక్టోబర్ 13, ప్రభాతవార్త: టేకులపల్లి మండలం మేల్లమడుగు గ్రామంలో సోమవారం ప్రమాదవశాత్తు వట్టం నగేష్ ఇల్లు పూర్తిగా దగ్ధమైన సందర్భంగా ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య వారి నివాసానికి వెళ్లి ఇంటిని సందర్శించి సంఘటన గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. కుటుంబానికి ఆర్థిక సహాయం అందించి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయిస్తామని హామీ ఇచ్చారు. భాధిత కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉండాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరం సురేందర్ సీఐ బత్తుల సత్యనారాయణ, ఎస్సై రాజేందర్, పిఏసిఎస్ చైర్మన్ లక్కినేని సురేందర్, ఆర్ ఐ సౌజన్య, మండల నాయకులు ఈది గణేష్, రెడ్యానాయక్, మంగీలాల్, సరిత, నవీన్, బోడ సరిత, మాడె మధు, కృష్ణ, కిషన్, చిట్టిబాబు, శంకర్, సుధీప్ తదితరులు పాల్గొన్నారు.



## పోషణ మాసోత్సవంపై అవగాహన

ఇల్లందు రూరల్, అక్టోబర్ 13 ప్రభాతవార్త : పోషణ మాసో త్సవం పై మండల పరిధిలో సిడిపిఓ అరుణకుమారి అవగాహన కార్యక్రమం చేపట్టారు. సోమవారం మామిడి గుండాల పంచాయతీ, రాజ్య తండా అంగన్వాడీ కేంద్రంలో ఆమె పాల్గొని మాట్లాడుతూ.. గర్భిణీ, బాలింత స్త్రీలకు పుష్టికాహారం తీసుకోవాలని సూచించారు. ఆకుకూరలు, పాలు క్రమం తప్పకుండా వాడాలన్నారు. జింక్ ఫుడ్ వినియోగాన్ని తగ్గించడంతోపాటు, చక్కెర ఉప్పు నూనె వాడకం పరిమితికి మించి వాడరాదు అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ కృష్ణవేణి, చంద్రకళ, సుభద్ర, ఉమా, రేణుక, గ్రామ బాలింతలు గర్భిణీలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# పేటలో భారీ వర్షం





**దొంతికుంట పాఠశాలకు చేరిన వరద నీరు**

**తక్షణం స్పందించిన మున్సిపల్ కమీషనర్**

*అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 13 ప్రభాతవార్త:*

అశ్వారావుపేటలో సోమవారం ఉదయం భారీ వర్షం పడిరది. ఉదయందాదాపు 2గంటలు వర్షం దంచికొట్టడంతో లోతట్టు ప్రాంతాలు జలమయం కాగా(డెనేజీలు పొంగి పొర్లాయి. ఈ క్రమంలో అశ్వరావుపేట పట్టణంలోని దొంతికుంట కాలనీలోని ప్రభుత్వ పాఠశాలకు భారీగా వరద నీరు చేరడంతో విద్యార్థులకుఇబ్బందికరంగా మారింది. ఈ సమస్యపై గ్రామస్తులు మున్సిపల్ కమిషనర్నాగరాజుకు విన్నవించగా కాలనీలో ఆయన ఆకస్మిక పర్యటన నిర్వహించారు. ఉన్నపలంగా సమస్యను పరిష్కరించేందుకు కృషి చేశారు. జెసిబి సహాయంతో పాఠశాలఆవరణలో నిలిచిన వరదనీటిని దిగువకు పంపించే ప్రయత్నం చేశారు. సమస్యనుపరిష్కరించిన మున్సిపల్ కమిషనర్కి గ్రామస్తులు పాఠశాలలో నెలకొన్నసమస్యల పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. మన ఊరు మన బడి ప్రణాళికలో చేపట్టిన పనులు అసంపూర్తిగా పూర్తి చేశారని వాటిని పూర్తిస్థాయిలోపూర్తిచేసి పిల్లల విద్యాభ్యాసనానికి ఆటకం కలగకుండా చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి ప్రసాదరావు, సిబ్బందిగ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.




## మోడల్ అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించిన ఆర్జెడి



*దమ్మ పేట రూరల్ అక్టోబర్ 13 ప్రభాతవార్త :*

మండల కేంద్రమైన దమ్మపేట అర్బన్ కాలనీలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మిస్తున్న అంగన్వాడి భవనాన్ని వరంగల్ స్త్రీ శిశు సంక్షేమ శాఖ రీజినల్ డైరెక్టర్ ఝాన్సీ లక్షి ్మ, భద్రాద్రి కొత్తగూడెంస్త్రీ శిశు సంక్షేమ శాఖ జిల్లా అధికారి లేనినా సోమవారం అర్బన్ కాలనీ ప్రభుత్వ పాఠశాల ఆవరణలో దమ్మపేట వన్ మోడల్ అంగన్వాడి నూతన భవన నిర్మాణ పనులను వారు పరిశీలించారు. కేరళ రాష్ట్రం లో మోడల్ తరహాలో నిర్మించి అక్కడ నడుస్తున్నటువంటి ఈ తరహా బిల్డింగుల తీరును ఇక్కడ కూడా కొనసాగించాలని ఆ తరహాలో ఇక్కడ కూడా నూతనంగా నాలుగు గదులు తోపాటు మధ్యలో ఓపెన్ హాలుతో ఉండే విధంగా నిర్మించిన ఈ భవనాన్ని ఆర్జెడి, ఝాన్సీలక్షి ్మ పీడి లెనిన లు పరిశీలించి భవనం త్వరగా పూర్తి అయ్యేటట్టు చూడాలని సిబ్బందికి వారు సూచించారు. ఆమె వెంట దమ్మపేట ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారి హేమ సత్య, సూపర్వైజర్లు సాలమ్మ, శ్రీదేవి, అంగన్వాడి టీచర్లు, చక్రపు సుమతి ,బేగం ఉన్నారు.

# మైనారిటీ గురుకులంలో వెలుగు చూసిన లెక్చరర్ కీచకం..?

**మైనర్ బాలుడిపై లెక్చరర్ లైంగిక వేధింపులు...?**

**బాలుడి తండ్రి పోలీస్ స్టేషన్లో పిర్యాదు.. ఫోక్షో కేసు నమోదు చేసిన ఎస్ఐ.**

*. మనస్థాపంతో ఆత్మహత్య చేసుకున్న నిందితుడు...*

*!కొణిజర్ల అక్టోబర్ 13 ప్రభాత వార్త :*

మైనర్ బాలుడిపై ఓ లెక్చరర్ లైంగిక వేధింపులు చేయడంతో, అతనిపై ఫోక్షో కేసు నమోదైన ఘటన కొణిజర్ల మండల పరిధిలో మైనారిటీ బాలుర గురుకులంలో సోమవారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీస్ వారు తెలిపిన వివరాలు ప్రకారం అమ్మపాలెం శివారు లో ఉన్న ప్రభుత్వ మైనారిటీ బాలుర గురుకుల కళాశాల (కాలేజీ)లో చదువుతున్న ఓ మైనర్ బాలుడిపై,అందులో పాఠాలు బోధించే జువాలజి లెక్చరర్ అరిగెల ప్రభాకర్ రావు లైంగిక వేధింపులు చేస్తున్నాడని విద్యార్థి తన తల్లిదండ్రులకు చెప్పడంతో వారు గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ కు పిర్యాదు చేసి, అనంతరం కొణిజర్ల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో, ఇట్టి ఘటనపై విచారించిన పోలీసు వారు నిండిత లెక్చరర్ ప్రభాకర్ రావు పై ఫోక్షో కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్సై జి సూరజ్ తెలిపారు. ఈ ఘటనపై గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ ను వివరణ కోరగా మైనర్ బాలుడి తండ్రి ఫిర్యాదు మేరకు జరిగిన ఘటనను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి బాధిత లెక్చరర్ పై శాఖాపరమైన చర్యలు తీసుకోవడంతో రిజైన్ లెటర్ సమర్పించి వెళ్లినాడని తెలిపారు. ఈ ఘటనకు బాధ్యుడైన లెక్చరర్ మనస్థాపంతో ఆత్మహత్య చేసుకోవడం జరిగిందని ఎస్సై తెలిపారు. మృతునిది మధిర మండలం,ఆత్కూరు గ్రామానికి చెందిన వాడిగా తెలిసింది. ఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. ఈ మైనారిటీ బాలుర గురుకుల కళాశాలలో గత కొద్దిరోజుల క్రితమే పలు శాఖల అధికారులతో కలిసి ఈడి అధికారులు తనిఖీలు చేపట్టిన విషయం విధితమే.. ఐనా కూడా కళాశాల అధికారులు, సిబ్బందిలో మార్పు రాకపోవడం దురదృష్టమని ప్రజలు విమర్శిస్తుండడం గమనార్హం..

## పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం




*దమ్మపేట, అక్టోబర్ 13 ప్రభాతవార్త:*

పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని రీజనల్ జాయింట్ (డెరెక్టర్స్వర్ణలత లెనీనా పేర్కొన్నారు. సోమవారం దమ్మపేటలో మండల స్థాయి పోషణామాసంకార్యక్రమం నిర్వహించి గర్భిణీలకు సామూహిక సీమంతాలు, చిన్నారులకుఅన్నప్రాసన కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరైన హాజరైన ఆమె మాట్లాడుతూ ఆయిల్ మరియు షుగర్ వాడకాన్నితగ్గించాలని, మంచి పోషణ ఆహారం కలిగిన పాలు, పండ్లు ఆకుకూరలు, కూరగాయలు,చిరుధాన్యాలు ఎక్కువగా తీసుకోవాలని సూచించారు. తల్లిపాల ప్రాముఖ్యతనువివరించారు. మొదటి 1000 రోజుల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో స్త్రీ శిశు సంక్షేమ అధికారిణి హేమసత్య, సూపర్వైజర్లు,పోషణ అభియాన కోఆర్డినేటర్, అంగన్వాడీ టీచర్లు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## తుమ్మలను కలిసిన కార్యకర్తలు



*దమ్మపేట, అక్టోబర్ 13 ప్రభాతవార్త:*

రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును సోమవారం పలువురు నాయకులు, కార్యకర్తలు . గండుగులపల్లిలోని ఆయన నివాసంలో కలుసుకున్న వారు పలు సమస్యలపై వినతి చేసుకున్నారు. ఓప్రక్క జోరు వర్షం పడుతున్నప్పటికి తనను కలుసుకోవడానికి వచ్చిన వారితోమాట్లాడి వారి సమస్యలు తెలసుకున్నారు. ఇదే క్రమంలో వారు ఇచ్చినవినతి పత్రాలను స్వీకరించారు. సమస్యలను పరిష్కరిస్తానని కార్యకర్తలకు ఆయన హామీ ఇచ్చారు.

# గప్ చుప్ గా 'ఉపాధి' సోషల్ ఆడిట్..?

**కనీస సమాచారం లేకుండా 'ఉపాధి' తనిఖీలు**

**ఒక్కరోజులో సగం మండలంలో గ్రామసభలు**

**ఇదెలా సాధ్యం..? అంటున్న మండల ప్రజలు**

**గ్రామానికి రెండు రోజులే గడువు.**

**.జాబ్ కార్డుల సర్వే, పనిప్రదేశాల, నర్సరీల సందర్శన, కొలతలు తీసేదెప్పుడు..?**

**ఎస్ఆర్పీ, బీఆర్పీ, టీఏ, ఏపీవోల మధ్య సయోధ్య..?**

**కూసుమంచి మండలంలో ఉపాధిహామీ సామాజిక తనిఖీలలో విస్తుపోయే నిజాలు..**





*కూసుమంచి, అక్టోబర్ 13 (ప్రభాతవార్త) :*

కూసుమంచి మండలవ్యాప్తంగా ప్రజలు లేకుండానే ఉపాధి హామీ సామాజిక తనిఖీ కార్యక్రమాన్ని అధికారులు తూతూ మంత్రంగా నిర్వహిస్తున్నారని మండలవ్యాప్తంగా చర్చనీయాంశం అవుతుంది. మండలంలో జరిగిన ఉపాధి హామీ పనుల్లో జరిగిన అవకతవకలు గుట్టుచప్పుడు కాకుండా చక్కబెడుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఎండలో మట్టి పని చేసిన వారి రిజిస్టర్ లోని దినములను ఏ మారుస్తూ ఉపాధి హామీ కూలీల పొట్ట కొడుతున్నారనే వాదనలు బలంగా వినిపిస్తున్నాయి. ఈ విధంగా ఉండగా సంవత్సరానికి ఒకసారి సామాజిక తనిఖీలో గత సంవత్సరం ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది పెద్ద ఎత్తున అవినీతి జరిగినట్లు ఆడిట్ సిబ్బంది గుర్తించారు. ఉపాధి హామీ పనుల్లో అవినీతి జరుగుతున్నా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోకపోవడం వల్లనే సిబ్బంది అవినీతికి పాల్పడుతున్నట్లు ఆరోపణలు లేకపోలేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అవినీతి అధికారులకు కొరడా ఝులిపించాలని మండల ప్రజలు కోరుతున్నారు. ఎంఎన్ఆర్ ఈజీఎస్ రోడ్ల తనిఖీలెలా..? ఉపాధిపనుల నిర్వహణకు ఎక్కడా గ్రామ సభలు ఏర్పాటు చేయడంలేదని, దీంతో ఉపాధి పనుల సమాచారం ప్రజలకు, ప్రజాప్రతినిధులకు తెలియడంలేదని స్పష్టం అవుతుంది. కూసుమంచి మండల పరిధిలో పలు గ్రామాలలో సీసీ రోడ్లు ఉపాధిహామీ నిధులతో నిర్మించారు.వాటికి సంబంధించిన చెల్లింపులు,నిధులమంజూరు, పనుల నాణ్యత వివరాలు అధికారులు గోప్యం గా పరిశీలించడం వెనుక ఆంత ర్యం ఏంటనేది మిలియన్ డాలర్ల ప్రశ్నగా మిగులు తుంది. పలు గ్రామాలలో ఉపాధి నిధులతో గ్రావెల్ రహదారులు నిర్మించాల్సి ఉంది. వాటన్నింటిపై తనిఖీ అధికారులు ఇచ్చే నివేదిక ఎలా ఉండనుందో మండలవ్యాప్తంగా ఆసక్తిని రేకిస్తుంది. ప్రసన్నం చేసుకునే పనిలో సిబ్బంది.. ఉపాధి సామాజిక తనిఖీ కోసం మండలానికి వచ్చిన ఎస్ఆర్పీ, డీఆర్పీ (బీఆర్పీ, బ్లాక్ రిసోర్స్ పర్సన్)లను ఎఫ్ఏలు, టీఏలు, ఏపీవో స్థాయిలో ఎవరికి వారు ప్రసన్నం చేసుకునే పనిలో నిమగ్నమైనట్లు తేటతెల్లమవుతుంది. మండలంలో ఉపాధి సామాజిక తనిఖీ జరుగుతున్నట్లు కానీ, జరగనున్నట్లు కానీ సమాచారం ఇవ్వకుండా గ్రామాలలో టీంలను దింపడం, షెడ్యూల్ ఖరారు చేసి సడీచప్పుడు కాకుండా గ్రామాలలో యాక్టివ్ జాబ్ కార్డుల తనిఖీ, పనిప్రదేశం సందర్శన, కొలతలు తీయడం, నర్సరీల పరిశీలన, మొక్కల లెక్కలు తీయడం వంటి కార్యక్రమాలు చేపట్టడం అలు అనుమానాలకు తావిస్తుంది.'మమ' అనిపిస్తున్న ఎస్ఆర్పీ, బీఆర్పీలు..మండలంలోని ఒక్కో గ్రామంలో కనీసం ఏడునుంచి, పదిరోజులు జరగాల్సిన తనిఖీలను ఆడిట్ సభ్యులు గ్రామాలలో 'మమ' అనిపిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఎందుకంటే గ్రామాలలో పంచాయతీ కార్యదర్శులు నిత్యం ప్రజలతో మమేకమైన వారికే గ్రామం మొత్తం సర్వే చేయాలంటే కనీసం వారం రోజులు పడుతుంటే.. .గ్రామానికి కొత్తగా వచ్చే బ్లాక్ రిసోర్స్ పర్సన్ ఒకటి లేదా రెండు రోజులలో గ్రామంలోని జాబ్ కార్డులన్నింటినీ పరిశీలించి, పని చేసిన వ్యక్తులతో ముఖాముఖి కావడం, నాటిన మొక్కలన్నింటినీ క్షేత్రస్థాయిలో పరిశీలించడం, నర్సరీల సందర్శన, పనిప్రదేశాల సందర్శన, కొలతలు తీయడం, సీసీ రహదారులు, గ్రావెల్ రోడ్ల పరిశీలన తదితర అంశాలకు సంబంధించి ఒక్కటి లేదా రెండు రోజులలో ఎలా సాధ్యం అవుతుందో..? ఎవ్వరికీ అంతుపట్టని సమస్యగా మారింది.ఏపీవో అప్పారావు వివరణ..గ్రామాలలో జరుగుతున్న సోషల్ ఆడిట్ కు సంబంధించిన వివరాలు ఏపీవో అప్పారావును వివరణ కోరగా...మీ పని మీరు చేసుకోండి...మా పని మేం చేసుకుంటాం...అని సమాధానం ఇవ్వగా..సరే గ్రామాలకు చేరిన టీంలకు సంబంధించిన షెడ్యూల్, కేటాయించబడిన టీం సభ్యుల పేర్లు, ఫోన్ నంబర్ల లిస్ట్ ప్రింట్ ఇవ్వమని అడగగా ఇచ్చి...ఆతరువాత ఏపీవోనే స్వయంగా ఫోన్ చేసి టీం సభ్యులలో మహిళలు ఉన్నారు...మీరు వారికి ఫోన్ చేయవద్దు...అని సూచించడం, అదేంది సార్ మహిళలు ఉంటే సమాచారం తెలుసుకునేందుకేగా ఫోన్ చేసేది అని అనగా...మీ ఇష్టం.. అంటూ ఫోన్ పెట్టేయడం జరిగింది.

# బీసీలపై కాంగ్రెస్ ప్రభుత్వంది కపట ప్రేమ

### జిల్లా దిశా కమిటీ మాజీ సభ్యులు బాదావత్తు బాలాజీ.

*ఏన్కూరు,అక్టోబర్ 13, ప్రభాత వార్త :*

బీసీల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తున్న కపట ప్రేమ హైకోర్టు తీర్పుతో బయట పడిందని ఖమ్మం జిల్లా దిశా కమిటీ మాజీ సభ్యులు బాదావత్ బాలాజీ అన్నారు. ఏన్కూరులో విలేఖరులతో బాదావత్తు బాలాజీ మాట్లాడుతూ. కామారెడ్డి డిక్లరేషన్ తో బీసీ సమాజాన్ని ఆశల పల్లకి లో నెట్టి.. చెల్లని జీవోతో బీసీ సమాజంతో చెలగాటం ఆ డిందన్నారు. బీ సీల ఉద్ధరణకు తామేమో చేస్తున్నామన్న భ్రమను కల్పించేందుకు కుప్పి గంతులు వేసి మభ్య పెట్టాలని చూపిన వ్యూహం బెడిసి కొట్టిందన్నారు.గత కెసిఆర్ ప్రభుత్వ హయాంలో బీసీల కోసం అనేక సంక్షేమ.. అభివృద్ధి పథకాలు ప్రవేశపెడితే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ఆ పథకాలు కనుమరుగయ్యాయని విమర్శిం చారు.గౌడ్ అన్నలకు చెట్టు పన్ను మాఫీ చేసి. .ప్రమాదవశాత్తు మరణిస్తే ఐదు లక్షల రూపాయల బీమా కల్పించి..గొల్ల కురుమలకు గొర్లు ఇచ్చిన ఘనత కేసీఆర్ దే అని అన్నారు.బీసీల విద్యకై అప్పటి కెసిఆర్ ప్రభుత్వం కార్పొరేట్ స్థాయిలో విద్యను అం దించేందుకు గురుకులాలను ఏర్పాటు చేసి..నాణ్యమైన విద్య..భోజనం అందించిం దన్నారు.కానీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో పరిస్థితి దుర్భరంగా మారిందని అన్నా రు. బీసీ సమాజ ము మేలుకొని కాంగ్రెస్ కపట వైఖరిని గమనించాలని కోరారు. .బీసీ సమాజ ము కోసం పోరాటాలకు సిద్ధంగా అవ్వాలని అన్నారు. ప్రజా కోర్టులో కాంగ్రెస్ ప్రభుత్వానికి గుణపాఠం తప్ప దని ఎప్పటికైనా తెలంగాణకు కెసిఆర్ రే శ్రీరామరక్షని అన్నారు.ఎన్నికలలో ఆరు గ్యారెంటీలతో ఒకేసారి మోసం చేసి స్థానిక సంస్థల ఎన్నికలలో లబ్ధి పొందడానికి బీ సీ రిజర్వేషన్లతో మరోసారి మోసం చేశారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అనేక తప్పుడు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి న తర్వాత ప్రజలను అనేక రకాలుగా మోసాలు



చేస్తూ పాలన కొనసాగిన్తున్నారని ఆరోపించారు.ప్రజలు ఈ విషయాన్ని గుర్తించి గత కేసీఆర్ పాలన కోసం ఎదురుచూ స్తున్నారని ఆయన అన్నారు.స్థానిక సంస్థల ఎన్నికలలో కా నీ . . అ సెం బ్లీ ఎన్నికలలో కానీ బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.గత పది సంవత్సరాల నుంచి పేద ప్రజల సంక్షేమం కోసం మాజీ ము ఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు అనేక పథకాలు తీసుకొచ్చి పేద ప్రజలకు ల బ్ధి చేకూర్చాలని ఆయన గుర్తు చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు అత్యధిక స్థానాలలో గెలుపొందడం ఖాయమన్నారు.అప్పటి వరకు పా ర్టీ శ్రేణులు కష్టపడి పని చేయాలని ఆయన సూచించారు.

# గ్రామాలలో ఎన్నికల గుసగుసలు.-కోర్టు స్టేతో రిజర్వేషన్ల గజిబిజీ!

### గ్రామాలలో చర్చల సందడి

*ఏన్కూరు,అక్టోబర్ 13, ప్రభాత వార్త :*

స్థానిక సంస్థల ఎన్నికల హడావుడి మొదలవగానే..గ్రామాలలో రాజకీయ చర్చ.ప్ర భుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ జీవో జారీ చేసి నోటిఫికేషన్ విడు దల చేయగానే..రాజకీయ వేడి పెరిగింది.సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు విరుద్ధంగా రి జర్వేషన్లు 50 శాతం మించాయని పలు పిటిషన్లు హైకోర్టులో దాఖలవడంతో..కోర్టుస్టే విధించింది.నాలుగు వారాలలో కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వానికి ఆదేశిం చిన హైకోర్టు స్టే విధించడంతో..గ్రామీణ ప్రజల్లో కొంత సందేహాలు మొదలయ్యాయి. 42 శాతం బీసీ రిజర్వేషన్ కొనసాగుతుందా? లేక తగ్గించి 50 శాతం లోపు తీసుకు రావాలా? తగ్గిస్తే ఏ గ్రామాలు జనరల్ కే టగిరీగా మారతాయి? వార్డు మెంబర్లు..ఎం పీటీసీ..జడ్పిటిసి స్థానాలపై మార్పులు ఉంటాయా? అనే ప్రశ్నలతో ప్రజల్లో చర్చలు ముమ్మరమవుతున్నాయి.ఎస్సీ..ఎస్టి రిజర్వేషన్లు




యధావిధిగా ఉండవచ్చని చెబు తుంటే.. బసీలకు 42 శాతం రిజర్వేషన్ తగ్గిస్తే..పలు గ్రామాలలో స్థానాలు జనరల్ గా మారే అవకాశం ఉందని స్థానికులు అంచనా వేస్తున్నారు.ప్రభుత్వం వైపు నుంచి సుప్రీంకోర్టుకు వెళ్తాం అనే ప్రకటన సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నప్పటికీ..ప్ర జలలో సందేహం తొలగలేదు.ఎప్పుడు ఎన్నికలు జరుగుతాయి? ఇప్పట్లో జరిగే అ వకాశం ఉందా? అనే ప్రశ్నకు ఎవరికీ సమాధానం లేదు.రాజ్యాంగబద్ధంగా ఎన్నికలు జరగాలి అంటున్నా మేధావులు..పార్టీలకు చిత్తశుద్ధి ఉంటే పల్లెల్లో ప్రజాస్వామ్య పం డుగ జరిగేది అంటున్నారు.గతంలో కేసీఆర్ ప్రభుత్వం 10 సంవత్సరాల పాటు ఒక రిజర్వేషన్ పద్ధతిని ప్రవేశపెట్టింది ఈసారి కూడా అదే కొనసాగుతుందా? లేక రొటే షన్ విధానాన్ని అమలు చేస్తారా? అన్నది ఆసక్తికర చర్చగా మారింది.2011 రిజర్వే షన్ రొటేషన్ ఆధారంగా ఎస్సీ..ఎస్టీలకు కేటాయింపులు ఉండగా..బీసీలకు జనా భా ప్రాతిపదికగా 42 శాతం ఇచ్చిన ప్రభుత్వం..ఇప్పుడు న్యాయపరమైన సంక్షోభం లో పడింది.ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన తర్వాత అర్ధాంతరంగా స్టేతో నిలిచిపో వడంతో ఆశావాహుల మనసుల్లో అనేక ప్రశ్నలు..అనుమానాలు తారాసపడుతు న్నాయి.ఎవరి రిజర్వేషన్ తగ్గుతుంది? ఎవరు పోటీ చేయగలరు? 50 శాతం పెంచ కుండా రిజర్వేషన్ ఇవ్వకూడదని సుప్రీంకోర్టు మార్గదర్శకాలు..42 శాతం బీసీ రిజ ర్వేషన్ పై హైకోర్టు స్టే పై ప్రభుత్వం సుప్రీంకోర్టుకు వెళ్తుందా? ఎస్సీ ఎస్టీ రిజర్వేషన్లు అలాగే బీసీ లోనే మార్పులు సంభవించే అవకాశం.ఎన్నికలు ఎప్పుడు? ఎవరి రిజ ర్వేషన్ మారుతుందా? మైండ్ గేమ్ రాజకీయాలు హాట్ టాపిక్.

# శ్రీరామ్ నగర్ పాఠశాలలో కోతుల బెడద

### హెచ్ఎం మల్సూర్ పై కోతుల దాడి

*కామేపల్లి, అక్టోబర్ 13 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం రామకృష్ణాపురం పంచాయతీ పరిధిలోని శ్రీరామ్ నగర్ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో కోతుల బెడద నెలకొంది.అడవులు,గుట్టల సమీ పంలో పంట పొలాల మధ్య పాఠశాల ఉండటంతో కోతుల దండు మకాం వేసి దాడులకు పాల్పడుతున్నాయి. పాఠశాల గేటు మొదలుకొని చుట్టూ కోతులు కాపు కాసి నిత్యం దాడులకు పాల్పడుతున్నా యి.దీంతో విద్యార్థులు వారి తల్లిదండ్రు లు భయాందోళనలు చెందుతున్నారు. పిల్లలను పాఠశాలకు



పంపించాలంటే ఆందోళనకు తల్లిదండ్రులు లోను అవు తున్నారు.పాఠశాలలో విద్యార్థులకు విద్యా బుద్ధులు నేర్పుతున్న ప్రధానోపాధ్యాయు లు ధారావత్ మల్సూర్ పై కోతుల దండు దాడి చేసి తీవ్రంగా గాయపరిచాయి.దీం తో విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులుచికిత్స నిమిత్తం హెచ్ఎం మల్సూర్ నుకామేపల్లి ప్రభుత్వ వైద్యశాలకు తరలిం చారు.డాక్టర్,వైద్య సిబ్బంది హెచ్ఎం కు వైద్య చికిత్స నిర్వహించడం జరిగింది. హెచ్ఎం పై దాడితో విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులు మరింతగా ఆందోళన చెందుతున్నారు.ఈ విషయాన్ని అధికారు లు,ప్రజా ప్రతినిధులు,పంచాయతీ అధికా రులు,సిబ్బంది పరిశీలించి పాఠశాలలో నెలకొన్న కోతుల బెడదను అరికట్టాలని, తద్వారా విద్యార్థులు,వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల భయాందోళనలను అరి కట్టాలని గ్రామస్తులు సోమవారం డి మాండ్ చేశారు.లేని యెడల ఆందోళన చేస్తామని వారు హెచ్చరించారు.

## వేర్వేరు ప్రమాదాల్లో పలువురికి గాయాలు

*అశ్వాపురం,ప్రభాతవార్త,అక్టోబర్ 13*

అశ్వాపురం మండలంలో మణుగూరు నుంచి కొత్తగూడెం వెళ్ళు ప్రధాన రహదారిపై పలు గ్రామాల వద్ద వేరువేరు ప్రమాదంలో పలువురికి గాయాలు అయినవి.మండల కేంద్రానికి సమీపాన గల గొల్లగూడెం చెరువు వద్ద నడిచి వెళ్తున్న వ్యక్తిని ద్విచక్ర వాహనం ఢీకొని గొల్లగూడెం గ్రామానికి చెందిన మల్లేష్ కు గాయాలైనవి.మణుగూరు వైపు వెళ్తున్న టి ఎస్28 ఎ 2026 అను టూ వీలర్ డికొనడం జరిగింది. స్థానికులు గమనించి చికిత్స నిమిత్తం అశ్వాపురం పి. హెచ్. సి లోకి ఆటోలో తరలించారు. జగ్గారం గ్రామం వద్ద మణుగూరు నుంచి కొత్తగూడెం వెళ్లే ప్రధాన రహదారిపై రెండు ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీకొని ఇరువురికి తీవ్ర గాయాలైనవి




## టీఎన్జీవో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా శేషు ప్రసాద్



*కారేపల్లి అక్టోబర్ 13 ప్రభాతవార్త*

రాష్ట్ర టీఎన్జీవో కార్యవర్గ సభ్యునిగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పనిచేస్తున్న లైబ్రేరియన్ కొండపల్లి శేషు ప్రసాద్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నందున కళాశాల ప్రిన్సిపాల్ ఎన్ విజయ కుమారి అధ్యాపక సిబ్బంది సోమవారం కారేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల యందు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించడంలో శేషు ప్రసాద్ చేస్తున్న కృషికి గుర్తింపుగా రాష్ట్ర యూనియన్ కార్యవర్గ సభ్యునిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం అభినందనీయమన్నారు. ఎన్నో సంవత్సరాలుగా విధుల నిర్వహణ నిర్వహిస్తూనే ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడంలో చేస్తున్న కృషి మరువలేనిది అన్నారు,. ఈ సందర్భంగా శేషు ప్రసాద్ మాట్లాడుతూ టీఎన్జీవోస్ కార్యవర్గంలో సభ్యునిగా ఎన్నుకున్నందుకు రాష్ట్ర కమిటీకి కృతజ్ఞతలు తెలుపుతున్నట్టు చెప్పారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో తన వంతు కృషి ఎప్పుడూ ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నవీన్ యాదవ్ ను అభినందించిన మల్లి బాబు యాదవ్



*కామేపల్లి, అక్టోబర్ 13ప్రభాత వార్త:*

జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ను ఖమ్మం జిల్లా అ ఖిల భారత యాదవ మహాసభ నాయకు లు,జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్, జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ హైదరాబాదులోని వారి స్వగృహంలో సోమవారం కలిసి శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. .కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, నవీన్ యాదవ్ తండ్రి చిన్న శ్రీశైలం యాదవ్ ను కూడా కలిశారు. మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బడుగు బలహీన వర్గాల వారి పక్షపాతి అని మరొకసారి రుజువైందని, బీసీ,ఎస్సీ,ఎస్టీ వర్గాల తో పాటు ముస్లిం మైనార్టీ వాళ్ళతో కూడా సంబంధాలు కలిగిన నవీన్ యాదవ్ కు టికెట్ ఇవ్వడం చాలా సంతోషంగా ఉందని హర్షం ప్రకటించారు. 17న జరిగే నామినేషన్ కార్యక్రమం కు ఖమ్మం జిల్లా నుండి యాదవులు భారీ ఎత్తున పాల్గొననున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగేశ్వరావు, మొరిమేకల కోటయ్య,తుప్పాతి రవి,రాజుయాదవ్,వెంకటరెడ్డి పాల్గొన్నారు.

## పత్తి కొనుగోలుకు సీసీఐ కేంద్రాలు వెంటనే ఏర్పాటు చేయాలి

*వైరా అక్టోబర్ 13 (ప్రభాతవార్త)*

వ్యవసాయ మార్కెట్లతో పాటు అన్ని మండల కేంద్రాల్లో పత్తి కొనుగోలు కేంద్రాలు సీసీఐ ని వెంటనే ఏర్పాటు చేయాలని సిపి(ఐ)ఎం వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు, అకాల వర్షంతో ఒకవైపున రైతు తీవ్రంగా నష్టపోయి చేతికి వచ్చిన పత్తి పంట అమ్ముకోవడానికి సరైన ధర లేక ప్రైవేట్ వ్యాపారులకు తక్కువ ధరకు అమ్ముకోవాల్సిన పరిస్థితి దాపురించిందని వెంటనే ప్రభుత్వం సంబంధించిన అధికారుల స్పందించి పత్తి కొనుగోలు కేంద్రం సిసిఐ ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు, కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేస్తామని మాటలకే పరిమితమై కాలయాపన చేయడంతో రైతులకు తీవ్ర నష్టం జరుగుతుందని గుర్తు చేశారు, ప్రభుత్వాలు సకాలం స్పందించకపోతే రైతులతో పాటు అన్ని రైతు సంఘాలతో కలిపి తీవ్ర ఆందోళన పోరాటాలకు సిద్ధం కావాల్సి ఉంటుందని ఆయన వైరాలో మీడియాతో మాట్లాడుతూ తెలిపారు.

## రాష్ట్రపతి ప్రశంసాపత్రం పొందిన సంధ్యారాణికి సత్కారం చూసిన గ్రామస్తులు...

**- సంధ్యారాణిని ప్రతి విద్యార్థి ఆదర్శంగా తీసుకోవాలి: డాక్టర్ మట్టా..**






సత్తుపల్లి అక్టోబర్ 13 ప్రభాతవార్త:

సత్తుపల్లి మండలం కిష్టారంగ్రామానికి చెందిన శీలం సంధ్యారాణికి భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నుండి ప్రశంవిసాపత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా శీలం సంధ్యారాణిని కిష్టారం గ్రామ ప్రజలు సోమవారం ఘనంగా సత్కరించారు. వివరాలలోకి వెళితే కిష్టారం గ్రామానికి చెందినశీలంవెంకటేశ్వరరావు,శివకుమారి దంపతుల కుమార్తె సంధ్యారాణి ఆ గ్రామంలోని ఉన్నత పాఠశాలలో 201617 లో పదవ తరగతి పరీక్షలు రాసి ఉత్తీర్ణురాలైంది.ఇంటర్ ప్రభుత్వ కళాశాలలో చదివింది.ఎమ్మెస్సీ బయో టెక్నాలజీ తమిళనాడు రాజధాని చెన్నైలోని సెంట్రల్ యూనివర్శిటీలో పూర్తిచేసి గోల్డ్ మెడల్ భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నుండి స్వీకరించింది. ఈ సందర్భంగా కిష్టారం ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు రాంబాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ సంధ్యారాణిని సత్కరించారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివి రాష్ట్రపతి నుండి గోల్డ్ మెడల్ సాధించిన సంధ్యారాణిని ప్రతి విద్యార్థి స్ఫూర్తిగా తీసుకోవాలని డాక్టర్ దయానంద్ కోరారు. ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకొని సాధించే వరకు కృషి చేయాలని సూచించారు. సంధ్యారాణి విద్యార్థులతో మాట్లాడుతూ తన లక్ష య సాధనకు ప్రణాళికా బద్ధంగా కృషిచేసిన విధానాన్ని వివరించారు. కిష్టారం గ్రామ ప్రజలు సంధ్యారాణిని, తల్లిదండ్రులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నరుకుల్లా అప్పారావు, ఉడతనేని అప్పారావు, కొడిమెల అప్పారావు, నరుకుళ్ళ శేషగిరి, జి.వి.రమణ, మల్లికార్జున్, ఈశ్వర్, తదితరులు పాల్గొన్నారు.




## మానవత్వాన్ని చాటుకున్న ప్రభుత్వం వైద్యుడు..

**- రోగికి రక్తం ఇచ్చి ప్రాణాలు కాపాడిన పీహెచ్సీ వైద్యుడు డాక్టర్ అవినాష్..**

సత్తుపల్లి అక్టోబర్ 13 ప్రభాతవార్త :



వైద్య నారాయణో హరి.. వైద్యుడు దేవుడు తో సమానం అంటారు నిజమే అది నిరూపించాడు గంగారం ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ అవినాష్. వివరాల్లోకి వెళితే మండల పరిధిలోని తుంబూరు గ్రామానికి చెందిన రాంబాబు అనే వ్యక్తి చికిత్స నిమిత్తం హాస్పిటల్ కి రాగా అతనికే ప్లేట్ లైట్స్ తక్కువగా ఉండటంతో డాక్టర్ అవినాష్ ఖమ్మం ప్రధానాస్పత్రికి వెళ్లి చికిత్స చేయించుకోవాలని సలహా ఇచ్చారు. తర్వాత డాక్టర్ అవినాష్ రాంబాబు పరిస్థితి గురించి ఆరాధిసి అతని పరిస్థితిని పరిశీలించారు. అక్కడ వైద్యులు రాంబాబు పరిస్థితి విషమంగాఉందని ప్లేట్ లైట్స్ పడిపోయాయని బ్లడ్ ఎక్కించాలని చెప్పడంతో అప్పటికే సత్తుపల్లి నుంచి వెళ్ళినఇద్దరు వ్యక్తులు బ్లడ్ మ్యాచ్ అవకపోవటంతో, ఇది గమనించిన ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ అవినాష్ స్వయంగా ఆయన రక్త దానం చేసి రాంబాబు ప్రాణాలను కాపాడాడు. ప్రభుత్వ వైద్యుడుగా రోగులు పరీక్షి ంచటమే చేస్తుంటారు తప్ప ఇలాంటి రక్త దానాలు చేయడం మంచి ప్రాణాలు కాపాడిన డాక్టర్ అవినాష్ ను పలువురు అభినందిస్తున్నారు. రక్తదానం చేయటం వల్ల ప్రాణాపాయంలో ఉన్న వ్యక్తిని బ్రతికించిన వారమవుతావని, అదేవిధంగా మనకు కొత్త రక్తం కూడా చేరుతుందని ఈ విషయంలో అపోహలు పడాల్సిన అవసరం లేదని డాక్టర్ అవినాష్ పేర్కొంటున్నారు.

## కల్లూరు మండలంలో ప్రారంభమైన వరి కోతలు

కల్లూరు, అక్టోబర్ 13, ప్రభాతవార్త:



కల్లూరు లో ఖరీఫ్ వరి కోతలు ప్రారంభమయ్యాయి. కల్లూరు మండల పరిధిలోని ఎర్రబోయినపల్లి, వాచ్యనాయక తండా, చంద్రుపట్ల, జీడిబి పల్లి, ఆయా గ్రామాలలో వరి కోతలు రైతులు ప్రారంభించారు ఖరీఫ్ సీజన్లో 33,400 ఎకరాలు లో 21 మంది రైతులు, ఎకరాకు 25000 రూపాయలు పెట్టుబడితో ఖరీఫ్ సీజన్లో వరి పంటను సాగు చేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోవడం వలన దళారులు కల్లాలకు ప్రవేశించి 1350 రూపాయలుకు మాత్రమే కొనుగోలు చేస్తున్నారు. దిగుబడి కే ఎన్ ఎం 12 368 అనే వంగడం ఎకరాకు 40 బస్తాలు దిగుబడి వస్తుందని ఎర్ర బోయినపల్లి గ్రామానికి చెందిన రైతు నాగళ్ళ శ్రీనివాసరావు తెలిపారు. పంట అనుకూలంగా ఉన్న సరైన సమయంలో కొనుగోలు కేంద్రం ప్రారంభించకపోవడం వలన దళారులకు అమ్ముకోవాల్సి వస్తుందని పేర్కొంటున్నారు. మరికొన్ని వంగడాలకు చీడ పీడల వలన దిగుబడి తగ్గుతుందని రైతులు పేర్కొంటున్నారు. ఈ విషయమై వ్యవసాయ శాఖ అధికారిని రూపాను వివరణ కోరగా మరో రెండు రోజుల్లో 35 కొనుగోలు కేంద్రాలు ప్రారంభానికి సిద్ధం చేసినట్లు వారు తెలిపారు.

## ఎర్రబోయినపల్లి లో పోషణ మాసోత్సవాలు

కల్లూరు, అక్టోబర్ 13, ప్రభాతవార్త



ఐసిడిఎస్ కల్లూరు ప్రాజెక్ట్ కల్లూరు మండల పరిధిలోని చంద్రుపట్ల సెక్టార్ నందు ఎర్రబోయినపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న ఎర్రబోయినపల్లి 4వ అంగన్వాడి కేంద్రం నందు పోషణ మాస ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో ఏసీడీపీఓ రత్తమ్మ మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు, ఆరు సంవత్సరాల పిల్లలు రక్తహీనతకు గురికాకుండా పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. అదే విధంగా పిల్లల్లో మానసిక, శారీరక ఎదుగుదల కొరకు పిల్లలకు మంచి అలవాట్లు, ప్రీ స్కూలు కృత్యాలు,కార్యక్రమాలు గురించి అవగాహన కల్పించడం జరిగినది. బరువు తక్కువ పిల్లల్ని గుర్తించి లోప పోషణ లేకుండా ఎన్. ఆర్ .సి. కి రిఫర్ చేసి వైద్యుల పర్యవేక్షణతో బాలామృతం ప్లస్సు అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందించడం జరుగుతుందని అందరూ వినియోగించుకోవాలని అందరూ ఆరోగ్యంగా ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అక్షరాభ్యాసాలు ,అన్నప్రసన కార్యక్రమాలు నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో సెక్టార్ సూపర్వైజర్ సుజాత , పంచాయితీ సెక్రటరీ సైదులు, ఏఎన్ఎం ఉమారాణి, అంగన్వాడి టీచర్లు విజయలక్ష్మి ్మ యశోద ఆదిలక్ష్మి ్మ సుమలత ఆశా వర్కర్లు తల్లులు పిల్లలు

## ఓటు చోరీ పై సంతకాల సేకరణ



కల్లూరు, అక్టోబర్ 13, ప్రభాతవార్త

కల్లూరు మండల పరిధిలోని పలు గ్రామాలలో ఓటు చోరీ పై సంతకాల సేకరణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే మట్టా రాగమయి ఆదేశాల మేరకు ఓటు చోరీపై ఇంటింటికి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరుగుతుంది. దొంగ మార్గంలో కేంద్రంలో బిజెపి పార్టీ ఏర్పాటు చేస్తుందని జరిగిన నష్టాన్ని ప్రజలకు తెలియపరుస్తూ వారి అభిప్రాయాలను సంతకాలతో సేకరించటం జరుగుతోందని కాంగ్రెస్ పార్టీ ప్రతినిధులు, కార్యకర్తలు తెలుపుతున్నారు. ఈ విధంగా మండల పరిధిలోని కల్లూరు మున్సిపాలిటీ తోపాటు చిన్న కోరుకొండి, పెద్ద కోరుకొండి, లింగాల, చెన్నూరు, ఎర్రబోయినపల్లి, బత్తులపల్లి, ముచ్చవరం, పాయపూరు, లక్ష్మీ ్మపురం తదితర గ్రామాలలో ఓటు చోరీపై ఇంటింటి

## ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**- ప్రజావాణిలో ప్రజల అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్**

ఖమ్మం అక్టోబర్ 13, ప్రభాతవార్త :






ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి జిల్లా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.చింతకాని మండలం పాతర్లపాడు గ్రామానికి చెందిన కుటుంబరావు సర్వే నెంబర్ 26లో 10 గుంటలు, సర్వే నెంబర్ 28లో 12 గుంటల భూమి వారసత్వంగా తమకు వస్తున్నదని, తన పేరు రికార్డులలో చేర్చి పాస్ పుస్తకం జారీ చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, తహసిల్దార్ చింతకానికి రాస్తూ తగుచర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఖమ్మం నగరం 48వ డివిజన్ దానవాయిగూడెం పార్క్ ప్రాంతవాసులు, తమ ప్రాంతం నందు సివిల్ కాంట్రాక్ట్ కంపెనీ వారు హెవీ వెహికిల్స్ అధిక లోడుతో రాకపోకల సాగించడం వల్ల రోడ్డుకు ఇరువైపులా ఉన్న నివాసస్తులు ఇబ్బందులకు గురవుతున్నా రని, ఈ సమస్యకు పరిష్కారం చూపాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఖమ్మం నగరం రోటరీ నగర్ కు చెందిన కే. భవాని తన కూతురు వివాహానికి సంబంధించి కళ్యాణలక్ష్మీ ్మ కోసం దరఖాస్తు చేసుకున్నామని, ఆ దరఖాస్తు పరిశీలించి మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, సంబంధిత అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.వైరా మండలం జంపాలనగర్ మేకలకుంట గ్రామస్తులు ఇందిరమ్మ ఇండ్ల కొరకు దరఖాస్తు చేసుకోగా పిడి హౌసింగ్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.టేకులపల్లి గ్రామానికి చెందిన ఆర్. సాకేతచారి తాను 90 శాతం వైకల్యంతో బాధపడుతున్నానని తనకు ఏదైనా ఉపాధి కల్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా ఉపాధి అధికారికి రాస్తూ నిబంధనల ప్రకారం అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇట్టి ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ,జెడ్పీ సీఈఓ దీక్షా రైనా, డీఆర్డిఓ సన్యాసయ్య, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ శ్రీనివాస రావు, తదితరులు పాల్గొన్నారు.

# హద్దులు మీరుతున్న ప్రేమికుల కుటుంబ సభ్యులు

## .పోలీస్ స్టేషన్ ఆవరణంలో ఇరువర్గాల మధ్య ఘర్షణ.

*తిరుమలాయపాలెం, అక్టోబర్ 13 (ప్రభాత వార్త)*

పిల్లల భవిష్యత్తు ముందు తల్లి, తండ్రులకు ఎంతకస్తమైన తక్కువే, అలాంటి కష్టాలు ఎన్నో పడుకుంటూ ఎంతో అల్లారు ముద్దుగా పెంచి పెద్దసేసి చదువుకొమ్మని చెప్పి తల్లి, తండ్రుల కష్టాన్ని వారి భవిష్యత్తు కొరకు దారబోస్తుంటే, వారు మాత్రం ప్రేమ అనే రెండక్షరాల పేరుతో పేగు బంధాన్ని మరచి కన్నా వారికి కన్నీరు మిగిలిస్తున్నారు. కనీసం కన్నవారికి సమాచారం లేకుండా మేము మేజర్లమని అంతా మా ఇష్టం అని రెండు దండలేసుకొని పెళ్ళి చేసుకున్నామని పోలీసులను ఆశ్రయించి మాకు రక్షణ కల్పించాలని అంటున్నారు. ఆవేశంలో ఏమి చేయాలో తెలియని ఆ కన్నవారు ఒకరినొకరు కొట్టుకొని కేసులపాలుతున్నారు. ఇలాంటి సంఘటనే తిరుమలాయపాలెం మండల పరిధిలో సోమవారం సాయంత్రం చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా



ఉన్నాయి. మండల పరిధిలోని గోల్ తండ గ్రామానికి చెందిన బోడ కీర్తన (18) డిగ్రీ ఫస్ట్ ఇయర్, చదువుతోంది. కనపడుటలేదని తండ్రి బోడా కృష్ణ ఆదివారం పిటిషన్ ఇవ్వగా మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. సోమవారం కీర్తన మహబూబాద్ జిల్లా డోర్నకల్ మండలం వందనాలపాడు గ్రామ శివారు కొత్త తండాకు చెందిన ఆంగోత్ నవీన్, సుమారు (20) ప్రేమించి పెండ్లి చేసుకుని పోలీస్ స్టేషన్ ను వస్తుండగా, కనీసం పోలీస్ స్టేషన్ అన్న భయం కూడా ఏమాత్రం లేకుండాఅమ్మాయి తరఫు బంధువులు అబ్బాయిపై దాడి చేయగా, విధి నిర్వహణలో ఉన్న పోలీస్ హెడ్ కానిస్టేబుల్ గుగులోత్ బాలు కానిస్టేబుల్ రామూర్తి, కిషన్ మహిళా కానిస్టేబుల్ సునీత దాడి చేయకుండా అపుతున్న క్రమంలో హెడ్ కానిస్టేబుల్ బాలు ను రఘునాథపాలెం మండలం వి.వి పాలెం గ్రామానికి చెన్ఆందిన గోత్ వివేక్, గుగులోత్ నవీన్, గుగులోత్ మాజీ అను వీరు చేతులతో కొట్టి,నెట్టి వేయగా గోడకు తగిలి తలకు గాయమై రక్తస్రవంకాగా బాలును ఆస్పత్రికి తరలించారు. విధుల్లో వున్న పోలీస్ వారి విధులకు ఆటంకం కలిగించడం కాకుండా అతనిపై దాడి చేయడంతో పై ముగ్గురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తిరుమలాయపాలెం ఎస్సై కూచిపూడి జగదీష్ తెలిపారు.పేగు తెంచుకొని కని పెద్ద చేసిన నేరానికి తల్లిదండ్రులు మానసికంగా వేధించి పోలీస్ స్టేషన్ లో తిప్పడమే కాకుండా, వారిని కేసులపాలు చేయడంపై మానవతా వాదులు మండిపడుతున్నారు. అల్లారుముద్దుగా పెంచుకుని,ప్రేమ పేరుతో ఎలా ఒక్కసారే దూరమయ్యే సరికి ఆ బాధలో ఏమి చేస్తున్నారో వారికే అర్థంకాని పరిస్థితి. ఇప్పటికైనా పిల్లలు చదువుపై దృష్టి పెట్టి తల్లిదండ్రుల మాట విని వారి భవిష్యత్తుని తీర్చిద్దుకోవాలని వారు కోరుకుంటున్నారు.

# గంజాయి కేసులో ఇద్దరు నిందితులపై పీడీ యాక్ట్ కొనసాగింపు: ఏసీపీ

*కూసుమంచి, అక్టోబర్ 13 (ప్రభాతవార్త) :*

గంజాయి కేసులో ఇద్దరు నిందితులపై పీడీ యాక్ట్ కొనసాగుతుందని ఖమ్మం రూరల్ ఏసీపీ తిరుపతి రెడ్డి సోమవారం తెలిపారు. ఈ ఏడాది ఫిబ్రవరిలో కూసుమంచి పోలీసులు చేగొమ్మ క్రాస్ రోడ్ వద్ద తనిఖీ చేస్తుండగా 179 కేజీల గంజాయి అక్రమ రవాణా చేస్తూ పట్టుబడ్డారు. సిద్దిపేట జిల్లాలోని చిన్నకోడూరు మండలం, మందపల్లి గ్రామానికి చెందిన పల్లపు రఘు 36సం:ల ు(ప్రస్తుతం బుద్ధనగర్, బోడుప్పల్, హైదరాబాద్ నివాసం)నల్గొండ జిల్లా మిర్యాలగూడెం మండలం వెంకటాద్రిపాలెం గ్రామానికి చెందిన మహమ్మద్ ఖాజా పాషా 29సం:లు, సదరు నిందుతులు2025 ఫిబ్రవరి 24రాత్రి చేగొమ్మ క్రాస్ రోడ్ వద్ద పోలీసులు వాహనాల తనిఖీలు చేస్తుండగా కూసుమంచి వైపు నుండి అనుమానస్పదంగా వస్తున్న కారులో తనిఖీ చేయగా 89 లక్షల విలువ గల సుమారు 179కేజీల గంజాయి అక్రమంగా తరలిస్తునట్లు గుర్తించి అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఆగష్టు 26న పీడీ యాక్ట్ అమలు చేసిన కూసుమంచి పోలీసులు చంచల్ గూడ సెంట్రల్ జైలు తరలించడం జరిగిందని, ఈ నేపథ్యంలో పీడీ యాక్ట్ అమలుకు ఇద్దరు నిందుతులు అర్హులని పేర్కొంటూ తెలంగాణ అడ్వైజరీ కమిటీ బోర్డు నిర్ధారిస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు ఖమ్మం రూరల్ ఏసీపీ తిరుపతి రెడ్డి తెలిపారు.

## సైబర్ నేరస్థుడిని అరెస్టు చేసిన క్రైమ్ పోలీసులు



*ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త.*

ఆన్లైన్ లో పార్ట్ టైమ్ జాబ్ మరియు ఇన్వెస్ట్మెంట్ లో డబ్బులు పెడితే ఎక్కువ లాభాలు వస్తాయని నమ్మించి, సుమారు 30 లక్షలు రూపాయలు మోసం చేసిన కేసులో ఒక్కరినీ ఖమ్మం సైబర్ క్రైమ్ పోలీసులు మహారాష్ట్ర లో ని ఔరంగబాద్ జిల్లా ఛత్రపతి శంబాజీ నగర్ లో అరెస్టు చేసినట్లు ఖమ్మం సి.పి. సునిల్ దత్ తెలిపారు. కేసు వివరాలలోకి వెళితే ఖమ్మం జిల్లా వెంసూర్ మండలం కి చెందిన ప్రవైట్ ఉద్యోగి కి టెలిగ్రామ్ ద్వారా పరిచయం అయి ఆన్లైన్ లో పార్ట్ టైమ్ జాబ్ మరియు ఇన్వెస్ట్మెంట్ చేస్తే అధిక లాభాలు వస్తాయని ఆశచూపి టెలీ గ్రామ్ మరియు వాట్సప్ ద్వారా సుమారు 30 లక్షలు రూపాయలు ఇన్వెస్ట్మెంట్ చేసి మోసపోయిన కేసులో గాను ˇ 5" లక్షల రూపాయిలు అకౌంట్ కి వెళ్ళిన అకౌంట్ హోల్డర్ అయిన రవీంద్ర లక్ష్మణ్ రావు జారస్, వయస్సు 40 సం. అతనిని గుర్తించి మహారాష్ట్ర లో ని ఔరంగబాద్ జిల్లా ,కేశర్సింగ్ పుర , కోకాన్వాడీ ఛత్రపతి శంబాజీ నగర్ లో అరెస్టు చేసి ఖమ్మం సైబర్ క్రైం కోర్టులో హాజరు పరిచి, రిమాండ్ కి తరలించినట్లు తెలిపారు.. ఈ కేసు విచారణలో ముఖ్య పాత్ర వహించిన సైబర్ క్రైమ్ డి. ఎస్పీ, దిబీ.ళి.జు. ఫణిందర్, అట్టి టాస్క్ లో పాల్గొన్న ఇన్స్పెక్టర్లు శీరీ. యాసీన్ ,రీ. నరేశ్, ఎస్సైలు కృష్ణ , విజయకుమార్, మరియు కానిస్టేబుల్స్ రాజేందర్ , సంతోష్ , మరియు సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ సిబ్బందిని ఖమ్మం ది.శి. సునీల్ దత్, ၊శిళీ అభినందించారు.

## పోషక ఆహారంపై తల్లులకు అవగాహన



*కామేపల్లి, అక్టోబర్ 13 ప్రభాతవార్త:*

కామేపల్లి పంచాయతీ పరిధిలోని గోపాల పురం అంగన్వాడి కేంద్రంలో పిల్లలకు సోమవారం పాటల పోటీలు,క్రీడా పోటీ లు నిర్వహించారు.పోషణ మాసోత్స వాల సందర్భంగా ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పిల్ల లకు పోటీలు నిర్వహించారు.తల్లులకు పోషక ఆహారంపై కామేపల్లి సర్కిల్ సూపర్వైజర్ పారుపల్లి లక్షి ్మ అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణీలు, తల్లులు, పిల్లలు పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకోవాలని కోరారు.సంపూర్ణ ఆరోగ్యానికి పోషక విలు వలు కలిగిన ఆహారం ఎంతగానో ఉప యోగపడుతుంది అన్నారు.ఆటపాటల తో పిల్లల్లో ఆనందము,ఉత్సా హము, ఉల్లాసం కలుగుతాయి అన్నారు.ఐసిడి ఎస్ సేవలను వినియోగించుకోవాలని కోరారు.పోషకాహారం పై ఎగ్జిబిషన్ కూడా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ వై.జ్ఞానమ్మ,సిబ్బంది, తల్లులు,గర్భిణీలు, పిల్లలు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ కు రైతులంతా హాజరు కావాలి

*కామేపల్లి, అక్టోబర్ 13 ప్రభాతవార్త*

:కామేపల్లి మండల పరిధిలోని కామేపల్లి,పాత లింగాల, కొమ్మినేపల్లి రైతు వేదికలలో మంగళవారం ఉదయం 9 గంటలకు రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిస్తున్నట్లు మండల వ్యవసాయ శాఖ అధికారి బి.తారా దేవి సోమవారం తెలిపారు.వేరు శెనగ పంటలో యాజమాన్య పద్ధతులు, పత్తి అమ్మకాల కొరకు కిసాన్ యాప్,పత్తి కొనుగోలు చేయునప్పుడు నాణ్యతా ప్రమా ణాలు,వానకాలం మొక్కజొన్న కొనుగోలు,పశువుల వ్యాధులు వేయించాల్సి న టీకాలపై రైతు నేస్తం కాన్ఫరెన్స్ నిర్వహిస్తున్న ట్లు తెలిపారు. రైతులకు శాస్త్రవేత్తలు పలు సలహాలు సూచనలు కూడా చేస్తారని తెలిపారు.




## పిండిప్రోలు వైన్స్ లో గడువు ముగిసిన బీర్లు అమ్మకం

*తిరుమలాయపాలెం, అక్టోబర్ 13(ప్రభాత వార్త)*

ప్రజాస్వామ్యంలో ప్రజల ప్రాణాలకు రక్షణ కరువైంది. కాయకష్టం చేసుకొని జీవనం సాగించే పేదప్రజలపై ఎక్కడ చూసినా కల్తీ ప్రభావం తో పాటు ప్రతి పేద, మధ్యతరగతి ప్రజలకు అడుగడుగున అన్యాయం జరుగుతూనే ఉంది. దీంతో పాటు నిరక్షరాశులను ఆసరగా తీసుకొని ప్రతి దుకాణంలో గడువు ముగిసిన వస్తువులను అమ్ముతూ ప్రజలను మోసగిస్తున్నారు.తాజాగా




తిరుమలాయపాలెం మండల పరిధిలోని ఓ వైన్స్ షాపులో గడువు ముగిసిన బీర్లను అమ్మిన వీడియో ఆలస్యంగా తెలుగులోకి రాగా, ఆ వీడియో కాస్త సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. తిరుమలయపాలెం మండలంలోని పిండిప్రోలు గ్రామంలో తిరుమల వైన్స్ షాప్ లో కొందరు యువకులు 5 బీర్లను కొనుగోలు చేశారు. ఐదు బీర్లలో నాలుగు బీర్లు సేవించి చివరి బీరు సేవించుచుండగా ఆ బీరుపై గడువు తేదీ ముగిసింది. బిత్తర పోయిన యువకులు సేవించిన నాలుగు బీర్లపై కూడా గడువు తేదీని పరిశీలించగా వాటిపై కూడా గడువు తేదీ ముగిసింది. వెంటనే వైన్స్ షాపువద్దకు వెళ్ళి కౌంటర్లో బీర్లు ఇచిన వ్యక్తిని నిలదీయగా.. చూసుకోలేదంటూ నిరక్ష ్యంగా సమాధానం చెపుతున్నాట్టు ఆ వీడియోలో కనిపిస్తుంది.సహజంగా మారుమూల ప్రాంతాలల్లో ఉండే దుకాణాల్లో మాత్రమే గడువు ముగిసిన వస్తువులను గుర్తించవచ్చు. కానీ 24 గంటలు రద్దీగా ఉండే వైన్స్ షాపులో అదికూడా మండల పరిధిలోని ప్రధాన సెంటర్లో నిర్వహించిన వైన్స్ షాపులో గడువు ముగిసిన బీర్లు అమ్మకం చేయటంపై ప్రజలకు అంతుపట్టని విషయం. పైగా గ్రామాలలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న బెల్ట్ షాపులకు కూడా మద్యం అమ్మకాలు జరుగుతున్న కూడా ఇలాంటి సంఘటన చోటు చేసుకోవటం ఆశ్చర్యకరం. ఈ తంతగమంతా సందందిత అధికారుల పర్యవేక్షణ లేకనే ఇలాంటి సంఘటనలు జరుగుతున్నట్టు ప్రజలు తెలుపుతున్నారు. ఇప్పటికైనా ఆబ్కారీ అధికారులతో పాటు సంబంధిత అధికారులు స్పందించి ప్రతి మద్యం దుకాణాలను పర్యవేక్షి ంచాల్సి ందిగా మండల ప్రజలతో పాటు ప్రజా ప్రతినిధులు కోరుకుంటున్నారు.

## చేగోమ్మలో అధికార కాంగ్రెస్ పార్టీకి షాక్..



*కూసుమంచి, అక్టోబర్ 13 (ప్రభాతవార్త) :*

చేగొమ్మ గ్రామంలో అధికార కాంగ్రెస్ పార్టీని వీడి కొందరు గ్రామస్తులు పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. సోమవారం బీఆర్ఎస్ జిల్లా నాయకులు మల్లీడి వెంకన్న ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన టేకుమట్ల వీరబాబు, దూదిమట్ల నాగరాజు, నాయిన నాగరాజు తదితరులు కాంగ్రెస్ ను వీడి బీఆర్ఎస్ లో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత రెండుసంవత్సరాలుగా గ్రామంలో ఎటువంటి అభివృద్ధి జరగలేదని, కాంగ్రెస్ నేతలు మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చారని, ఆరుగ్యారెంటీల ఊసే లేదని, రైతులందరికీ రుణమాఫీ జరగలేదని, రైతుభరోసా అందలేదని తెలిపారు. అందుకోసమే రాబోయే ఎన్నికలలో బీఆర్ఎస్ జెండా ఎగురవేస్తేనే ప్రతిఒక్కరికీ సంక్షేమం అందుతుందని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామనాయకులు మాట్లాడుతూ బీఆర్ఎస్ నాయకులపై, కార్యకర్తలపై కాంగ్రెస్ నాయకులు అధికారం ఉందని కేసులపాలు చేస్తున్నారని, అధికారం ఎప్పుడూ శాశ్వితం కాదని, కాంగ్రెస్ నాయకులకు ఓటుతో బుద్ధిచెప్పే రోజులు వస్తాయని తెలిపారు. రాజకీయాలను రాజకీయంగా చూడాలని, బెదిరింపులు, దౌర్జన్యాలతో కార్యకర్తలను వేధించడం సబబు కాదని హితవుపలికారు. రానున్న రోజులు బీఆర్ఎస్ వే నని జోస్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మల్లీడి వెంకన్న, బత్తుల వీరస్వామి, బొల్లికొండ వెంకన్న, బోలికొండ శ్రీకాంత్, ఆత్కూరి వీరబాబు, వీరబాబు, గ్రామ నాయకులు, పెద్దలు పాల్గొన్నారు.

# నీతిమాటలు వల్లిస్తూ నిలువు దోపిడి

**-అవినీతిని లైసెన్స్‌డ్ వ్యాపారంగా మార్చిన ఇసుక మాఫియా**

**-అదనపు బకీట్లు లేవు...ఆర్థికంగా చితికి పోతున్నారట**

**-లోడింగ్ ఖర్చులు రూ.7,500...అధికారి వాటా రూ.600**

**-ఇసుక దోపిడిలో ఆ అధికారి వసూళ్ల తీరు ప్రత్యేకం**

**-జిల్లా వ్యాప్తంగా ప్రతి ర్యాంప్ నుంచి ఆయనకు రోజువారి వాటాలు**



**పినపాక నియోజకవర్గం, ప్రభాతవార్త, అక్టోబర్ 13 ః**

తెలంగాణ రాష్ట్రంలో గోదావరి తీరం వెంబడి ఇసుక ర్యాపుల పేరిట జరుగుతున్న భారీ దోపిడి ప్రభుత్వ ఖజానాకు ఆర్థికంగా ఒక్క రూపాయి చేయూతను అందిస్తేఅదే ర్యాంపుల్లో రైజింగ్ కాంట్రాక్టర్ల పేరుతో ఇసుక రవాణా సాగిస్తున్న వ్యాపారులు రోజువారిగా లక్షల రూపాయాలు దండుకుంటూ తమ జేబులు నింపుకుంటున్నారు. ఈ అడ్డగోలు దోపిడికి సాక్షాత్తూ టీజీఎండీసీ అధికారులు లైసెన్స్‌లు జారీ చేసి మరీ వారి వసూళ్లను ప్రోత్సహిస్తున్నారు. ఇసుక ర్యాంపుల్లో దోపిడి అన్న పదం చాలా సాధారణమైన విషయం. మేము దోపిడి చేయడం లేదు, మాది అడ్డగోలు వ్యాపారం కాదు నిజాయితీగా పనిచేస్తున్నాం అని చెప్పుకోవడానికి ఎక్కడా అవకాశంలేని ఇసుక వ్యాపారులు తాము నష్టాల్లో ఉన్నాం అంటూ మొసలి కన్నీరు కారుస్తున్నారు. గత బీఆర్ఎస్ హయాంలో ఇసుక ర్యాంపుల్లో కాంట్రాక్టర్లు భారీ దోపిడికి పాల్పడ్డారని పారదర్శక వ్యాపారం కోసం అదనపు బకెట్లతో ఒవర్ లోడ్ రవాణాకు అడ్డు కట్ట వేసామని గొప్పలు చెప్పుకుంటున్న ప్రజా ప్రభుత్వంలో ఇసుక ర్యాంపుల వద్ద ఏడుకొండల వెంకన్నస్వామి వద్దకు వెళ్లిన భక్తులు నిలువు దోపిడి చెల్లించుకున్న చందాన లారీ యజమానులు లోడింగ్ పేరుతో జరుగుతున్న వసూళ్లతో నిలువు దోపిడికి గురి అవుతున్నారు. అక్రమం లేదు లేదంటూనే నీతి మాటలు వల్లిస్తూ డీడీలు కట్టి ప్రభుత్వ ఖజానాకు రుసుము చెల్లించి ర్యాంపు వద్దకు చెరిన ప్రతి లారీ వద్ద ముక్కుపిండి ఇసుక వ్యాపారులు భారీ దోపిడికి పాల్పడుతున్నారు. ఒక్కోలారీ వద్ద నుంచి మునుపెన్నడూ ఎరగనంతా వసూళ్లు ర్యాంపుల వద్ద జరగడంతో లారీ యజమానులు బెంబేలేత్తున్నారు. అన్ని ఖర్చులు కలుపుకుని ప్రభుత్వానికి సుమారు రూ. 12,600లు చెల్లించి ర్యాంపులకు వచ్చిన లారీలకు కళ్లుతిరిగేలా లోడిండగ్ ఖర్చులు వసూళ్లు చేయడంతో దారి ఖర్చుల కోసం అప్పులు చేసి గమ్యస్థానాలకు చేరుకుంటున్నామని లారీ యజమానులు వాపోతున్నారు. తెలంగాణ రాష్ట్రం లోనే మణుగూరు ఇసుక ర్యాంపులు అంటే భయపడే పరిస్థితికి వ్యాపారాన్ని దిగజార్చిన ఘనత మణుగూరు రైజింగ్ కాంట్రాక్టరల్లకే చెల్లుతుందని రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద చర్చజరుగుతోంది. ప్రత్యేకించి భద్రాద్రి జిల్లాలో టీజీఎండీసీకీ శాఖలో కీలక పాత్రలో కొనసాగుతున్న అధికారి ఈ దోపిడికి మరింత అజ్యం పోసి కాంట్రాక్టర్లకు కావాల్సినంతా భరోసా ఇచ్చేస్తున్నాడని ఆరోపణలువినిపిస్తున్నాయి. ప్రధానంగా జిల్లాలోని మణుగూరు మున్సిపాలిటీ పరిధిలో గోదావరి నుంచి ఇసుక రవాణా రైజింగ్ కాంట్రాక్టర్లుగా అగ్రిమెంట్ పొందిన ఇద్దరు కాంట్రాక్టర్లు తమ ర్యాంపుల వద్ద రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా లోడింగ్, కాంటా, సీరియల్, గ్రామ అభివృద్ధి, ఆపరేటర్ బేటా, పట్టాల పేరిట వసూళ్లు చేస్తున్న మొత్తం ఒక్కో లారీకీ రూ. 7,500పై చిలుకు కావటంతో ఖర్చులు భరించలేక పోతున్నామని ఇసుక లారీల యజమానులు, డ్రైవర్లు వాపోతున్న తీరు ఆశ్చర్యం కల్గిస్తుంది. భద్రాద్రి జిల్లా సరిహద్దు ప్రాంతమైన ములుగు జిల్లాలో కూడా మంగపేట మండలం కత్తిగూడెం మొదలు ఏటూరినాగారం వరకు పదుల సంఖ్యలో ఇసుక ర్యాంపులకు అనుమతులు వచ్చి ఎటుచూసిన లారీలమయంతో వందలాది లారీలు ఇసుక రవాణా చేస్తున్నప్పటికీ ఆయా ర్యాంపుల్లో లారీ లోడింగ్ ఖర్చులు సుమారు రూ. 4,300లు దాటడం లేదని ఇదే లారీ యజమానులు చెప్పడం మణుగూరులో ఇసుక కాంట్రాక్టర్ల దోపిడి ఏస్థాయిలో కొనసాగుతుందో చెప్పకనే చెప్పినట్లు అవుతోంది. మణుగూరు ప్రాంత ఇసుక రవాణా లారీ యజమానులకు భారంగా పరిణమించగా స్థానిక ప్రజలకు లారీ సృష్టిస్తున్న రణగోణ ధ్వనులు, ధ్వంసం అవుతున్న గ్రామీణ రోడ్లు జనజీవనాన్ని అస్తవ్యస్థం చేస్తున్నాయి. పరిణామాలు ఎంత భయంకరంగా ఉన్నా ఇసుక కాంట్రాక్టర్లు మాత్రం తమ దోపిడిని యదేశ్చగా కొనసాగిస్తూ ఒక్కో ర్యాంపు వద్ద రోజువారిగా రూ. 6.5లక్షలపై చిలుకు లోడింగ్ వసూళ్లకు పాల్పడుతున్నట్లు గణాంకాలు చెపుతున్నాయి. ఇదంతా ఒక ఎత్తైతే టీజీఎండీఎస్ జిల్లా అధికారి దోపిడి ఔరాఅని ముక్కుమీదవేలు వేసుకునేలా యావత్ ప్రభుత్వ యంత్రాంగాన్ని ఆశ్చర్యానికి గురిచేసేలా కొనసాగుతుందని అధికార వర్గమే చర్చించుకుంటుంది. భద్రాద్రి జిల్లాలో ఏ మండలంలో కానీ పట్టా భూములు, నదులు, వాగుల నుంచి ఇసుక రవాణాకు అనుమతులు వచ్చాయంటే ఒక్కో లారీకి అయనకు రూ. 600లు చెల్లించాలని గట్టి నియమం కొనసాగుతూ రాజముద్రగా రోజువారి లెక్కల రూపంలో ఆయన సొంత ఖజానాకు చేరుతున్నాయని బహిరంగ చర్చ కొనసాగుతోంది. ర్యాంపుల్లో జరుగుతున్న దోపిడికి లైసెన్స్ ఇచ్చింది తానే కాబట్టి కుదిరినంతా మీరు దోచుకొండి నాకు రావాల్సింది నాకు చెల్లించుకోండి అంటూ ముందస్తుగానే టీజీఎండీసీ జిల్లా అధికారి కాంట్రాక్టర్లతో ఒప్పందాలు చేసుకోవడం మూలంగానే భద్రాద్రి జిల్లాలో ఇసుక రవాణాపై భారీ ఆరోపణలు నిత్యకృత్యమైపోయాయి. ఈ దోపిడికి అడ్డుకట్టవేసి అక్రమ వసూళ్లపై ధర్యాప్తు జరపాలని రాజకీయ పక్షాలు కోరుతున్నాయి.



# విధులను కట్టుదిట్టంగా నిర్వహించాలి

**- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**- ప్రతి ఒక్కరూ రోజుకు 2 సార్లు బయో మెట్రిక్ హాజరు నమోదు చేయాలి**

**- ఇందిరా మహిళా డెయిరీ పని తీరుపై సమగ్ర రిపోర్టు**

**- పెండింగ్ భూ సేకరణ పనులు వేగవంతం చేయాలి**

**- ఇందిరా మహిళా డెయిరీ, జాతీయ రహదారులు, ఉద్యోగుల అటెండెన్స్ వంటి అంశాలపై సమీక్షించిన జిల్లా కలెక్టర్**



**ఖమ్మం, అక్టోబర్ 13, ప్రభాతవార్త :**

కలెక్టరేట్లో పని చేసే వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు, సిబ్బంది తమ విధులను నిబంధనల ప్రకారం కట్టుదిట్టంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ లో ఇందిరా డెయిరీ, జాతీయ రహదారులు, ఉద్యోగుల అటెండెన్స్ వంటి అంశాలపై అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షి ంచారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ.. కలెక్టరేట్ లో పని చేసే వివిధ శాఖల అధికారులు, సిబ్బంది 100 శాతం బయోమెట్రిక్ అటెండెన్స్ నమోదు చేయాలని, ప్రతిరోజు ఉదయం, సాయంత్రం రెండుసార్లు నమోదు చేయాల్సిందేనని స్పష్టం చేశారు. సాయంత్రం హాజరు వేయకుండా వెళ్తున్న సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ జిల్లా అధికారులకు తెలిపారు. 90 శాతం తగ్గకుండా ప్రతి డిపార్ట్మెంట్ అటెండెన్స్ నమోదు కావాలని అన్నారు. విధులకు సకాలంలో ప్రభుత్వ అధికారులు, సిబ్బంది హాజరు కావాలని అన్నారు. ఫీల్డ్ విజిట్ వివరాలు ప్రతి కార్యాలయంలో కదలికల రిజిస్టర్ లో నమోదు చేయాలని అన్నారు. ఇందిరా మహిళా డెయిరీ సంబంధించి సమగ్ర రిపోర్టు అందించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. మధిర, ఎర్రుపాలెం మండలాల్లో చాలా తక్కువగా యావరేజ్ పాల ఉత్పత్తి జరుగుతుందని, దీనికి గల కారణాలను క్షేత్ర స్థాయిలో రివ్యూ చేయాలని కలెక్టర్ అదనపు కలెక్టర్ కు సూచించారు. మధిర ఔటర్ రింగ్ రోడ్డు, హై లెవల్ బ్రిడ్జి, జాతీయ రహదారి పనులకు సంబంధించి పెండింగ్ భూ సేకరణ పనులు నిరంతరం మానిటరింగ్ చేస్తూ వేగవంతం చేయాలని కలెక్టర్ సంబంధిత రెవెన్యూ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో డి.ఆర్.ఓ. ఏ. పద్మశ్రీ, డిఆర్డిఓ సన్యాసయ్య, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి శ్రీనివాసరావు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# బూత్ బంగళా కాదు.. ధావఖానా

**- పిచ్చి మొక్కలు, విష సర్పాలు, దోమల నిలయం ఆసుపత్రి ఆవరణ ప్రాంతం**

**- వెలుగు లేని ఆసుపత్రి**

**- గ్రామపంచాయతీ వీధిలైటే దిక్కు**

**- పాత రోగం మానుడేమో కానీ కొత్త రోగం అయితే పక్కా**


**అశ్వాపురం, ప్రభాతవార్త, అక్టోబర్ 13:**

జీవితాలకు సరికొత్త వెలుగులను ఇచ్చే ఆసుపత్రి చీకటిమయమై పోయింది. అశ్వాపురం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సమస్యల వలయాలలో చిక్కుకుంది. ఆసుపత్రి చుట్టూ అపరిశుభ్రత అల్లుకుంది. చీకటి పడ్డాక అత్యవసర సేవల కోసం ఎవరైనా ఆసుపత్రికి వచ్చినారా విషసర్పాలు నాట్యం చేస్తాయి వారి ముందు. కనీసం లైటింగ్ కూడా లేని దుస్థితిలో ఈరోజు ఆసుపత్రి కనబడుతోంది. ఆసుపత్రి ముందు ఉన్న గ్రామపంచాయతీ వీధిలైటు ఒక్కటే దిక్కు. చుట్టూ ఉన్న పెరిగిన చెత్తాచెదారం తోటి దోమల ఉధృతి ఎక్కువగానే ఉంది. ఆసుపత్రికి వైద్యం కోసం వచ్చే ప్రజలకు ఇక్కడికి రాగానే ఇక్కడ ఉన్న దోమల ద్వారా కొత్త రోగాలు, వైరల్ ఫీవర్ లు వచ్చే అవకాశం లేకపోలేదు. మనం ప్రజలకు చెప్పితే సరిపోదు మనం కూడా ఆచరించాలి కదా అంటున్నారు ఇక్కడికి వచ్చే ప్రజలు. ఆసుపత్రి చుట్టూ చెత్తాచెదారం విపరీతంగా పెరిగిపోయి దోమల వ్యాప్తి ఉధృతి గానే ఉంది. కనీసం పరిసర ప్రాంతాలను శుభ్రపరిచే పరిస్థితి కూడా లేదు. లోపల ఫ్యాన్లు తిరుగుతాయి కానీ బయట కూర్చున్న ప్రజలను పట్టించుకునే నాధుడు ఎవరు. సాయంత్రం చీకటి పడ్డాక ఆసుపత్రికి రావాలంటే ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకొని టార్చ్ లైట్ గాని సెల్ లైట్లు గాని వేసుకొని లోపలికి వస్తున్నామని, ప్రధాన ద్వారం వద్దకు వచ్చే వరకు కనీసం లైట్లు కూడా లేవని, చీకట్లో పాములు తిరుగుతున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆసుపత్రి లో వైరింగ్ సరిగా లేక లైటింగ్ వ్యవస్థ పూర్తిగా డామేజ్ డ్రైనేజీ వ్యవస్థ కూడా డ్యామేజ్ అయిపోయింది. ఆసుపత్రి స్లాబ్ కూడా భారీ వర్షాలకి కురుస్తుంది.. ఆసుపత్రిలో మందులు కూడా అందుబాటులో లేవని, మారుమూల గ్రామాలనుండి ప్రజలు దీర్ఘకాలిక వ్యాధులకు వారానికి, నెలకు సరిపడా మందులు తీసుకెల్దామని వస్తే సగం సగం ఇచ్చి పంపిస్తున్నారని మళ్ళీ మళ్ళీ రావలసి వస్తుందని ఒక్కొక్కసారి కొన్ని మందులు కూడా లభించట్లేదని వాపోతున్నారు. ఆసుపత్రి నందు పర్యవేక్షణా లోపం స్పష్టంగా కనిపిస్తుందని, ఉన్నత అధికారులు దృష్టి సారించి పరిసర ప్రాంతాలను శుభ్రపరచాలని, అన్ని రకాల వ్యాధులకు సంబంధించిన మందులను ప్రజలకు అందుబాటులో ఉంచాలని, ఆసుపత్రి ఆవరణలోకి చీకట్లో రావాలంటే ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని రావలసి వస్తుందని, ముఖ్యంగా లైటింగ్ ను ఏర్పాటుచేయాలని, మండల ప్రజలు కోరుతున్నారు.

**- ఉన్నత అధికారులకు ప్రతిపాదనలు పంపాము**

**- మండల వైద్యాధికారి సంకీర్తన**

ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యల గురించి వైద్యాధికారి సంకీర్తనను ప్రభాతవార్త వివరణ కోరగా ఆసుపత్రి నందు లైటింగ్ లేని విషయం వాస్తవేనని, ఆసుపత్రి బిల్డింగ్ నిర్మించి సుమారు 25 సంవత్సరాలు దాటి పోయిందని, వైరింగ్, డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా డ్యామేజీ అయిందని, స్లాబు కూడా కురుస్తుందని, నిధులు రావట్లేదని, నూతన బిల్డింగ్ కు కూడా నివేదికను ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లామని అన్నారు. మందులు కూడా అవసరం మేరకు తెప్పిస్తున్నామని తెలియజేశారు.



# తిమ్మారావుపేట అంగన్వాడి కేంద్రాలలో సామూహిక శ్రీమంతాలు..అక్షరాభ్యాసం

ఏన్కూరు,అక్టోబర్ 13, ప్రభాతవార్త :చిన్నారి పసి పిల్లల పట్ల తల్లులు జాగ్రత్తలు తీసుకోవాలని..అప్పుడే పిల్లలు ఆరోగ్య వంతంగా ఉంటారని ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎం బక్కమ్మ అన్నారు.మండల పరిధి లోని తిమ్మారావుపేట సెక్టార్ అంగన్వాడి కేంద్రంలోని ఒకటి..రెండు..నాలుగు అంగ న్వాడి కేంద్రాలలో పోషణ మాసం కార్యక్రమాలను ఏర్పాటు చేశారు.ఆయా కేంద్రాల లో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అంగన్వాడి టీచర్స్..సామూహిక శ్రీమంతాలు నిర్వహిం చారు.గర్భిణీ మహిళలకు..వండ్లు పూలు అందజేసి ఆశీర్వదించారు.అనంతరం చి న్నారులకు అక్షరాభ్యాసం కార్యక్రమము నిర్వహించారు.ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ బక్కమ్మ..గర్భిణీ మహిళలకు..బాలింతలకు ఆరోగ్యం పట్ల పలు సల హాలు..సూచనలు చేశారు.మహిళలు గర్భిణీ దాల్చినప్పటి నుండి ప్రసవం అయ్యేం త వరకు ఆ తర్వాత ప్రసవం అయిన తర్వాత పుట్టిన బిడ్డకు ముర్రిపాలు తప్పక ప ట్టించాలన్నారు.తల్లిపాలే బిడ్డకు శ్రేష్టరం అన్నారు.రోగ నిరోధక శక్తి పెరుగుతుంది అన్నారు.తల్లిపాలలో ఎలాంటి కల్తీ ఉండబోవని



ఆమె వివరించారు.బయట పాల లో కల్తీ ఉండవచ్చని.. అలాంటి పాలను చిన్నారి బాలబాలికలకు పట్టకూడదని అన్నారు.మహిళా గర్భిణీలు..బాలింతలు ఆరోగ్యంగా ఉండడానికి ఆకుకూరలు.. కూరగాయలతో పాటు అంగన్వాడి కేంద్రంలో అందజేస్తున్న బాలామృతం పౌష్టిక హారాన్ని తప్పకుండా తీసుకోవాలని అన్నారు.పసి పిల్లలకు పాలిచ్చే ముందు ఒడి లో పెట్టుకొని ఎలాంటి ఆలోచనకు తావివ్వకుండా పసి పిల్లలపై దృష్టి సారించి పాలు ఇవ్వాలన్నారు.అప్పుడే పసిపిల్లలకు తల్లి పై ప్రేమాభిమానాలు..అనురాగాలు కలు గుతాయని ఆమె గుర్తు చేశారు.బిడ్డను మూడు సంవత్స రాలు వరకు తల్లి కాపాడు కోవాల్సిన బాధ్యతలు ఉంటాయన్నారు.అంగన్వాడీ కేంద్రంలో నమోదైన పిల్లలంద రికీ కేంద్రానికి సంబంధించిన అంగన్వాడి ఉపాధ్యాయులు పౌష్టిక ఆహారంతో పాటు బాలామృతము..పిల్లల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం జరుగుతుందన్నా రు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు పద్మ, విజయ, సామ్రాజ్యం, రత్నకుమారి, సుమిత్ర, అరుణ, ఆంధ్ర వాణి, భద్రకాళి, సుజాత, హైమావతి, కమల,ఇందిరా,సు గుణ,శిరోమణి,పారిజాతం,సుశీల,సరిత,నరసమ్మ ,జ్యోతి, అంగన్వాడి కార్యకర్తలు, గర్భిణీ వ ం పి ా ళ ల ం , ప ని వి ల్ల ల తల్లులు,గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పశు వైద్యశాల సేవలను రైతులు వినియోగించుకోవాలి



కామేపల్లి, అక్టోబర్ 13 ప్రభాతవార్త ప్రభుత్వ పశువైద్యశాల సేవలను రైతులు వినియోగించుకోవాలని కామేపల్లి మండ ల పశువైద్యాధికారి డాక్టర్ జి.నాగులు కోరారు.మండల కేంద్రమైన కామేపల్లి లోని పశువైద్యశాలలో గోపాలపురం తండాకు చెందిన రైతు నిండు సూడి గేదెకు గర్భసంచి మేలి తిరిగి ఉండడంతోఆపరేషన్ చేసి దూడను సురక్షి తంగా బయటికి తీశారు.దీంతో గేదె,దూడ క్షేమంగా ఉన్నాయి.డాక్టర్, సిబ్బంది కృషిని రైతులు, గ్రామస్తులు ప్రశంసిం చారు.మెరుగైన నాణ్యమైన వైద్య సేవల కొరకు రైతులు పశువైద్యశాలను సంప్ర దించాలని కోరారు.ఈ కార్యక్రమంలో రైతులు,పశుసిబ్బంది,గ్రామస్తులు పాల్గొన్నారు.

# మాజీ ఎంపీటీసీ సహకారంతో రహదారులకు మరం తోలకాలు

## 50 వేల రూపాయల పనులు పూర్తి

కారేపల్లి అక్టోబర్ 13 ప్రభాతవార్త కొన్ని నెలలుగా రైతులు పంట పొలాలకు వెళ్లి రహదారి మార్గం సక్రమంగా లేకపోవడం గుంపెల్ల గూడెం మాదారం గ్రామాల మధ్య చెరువు కట్ట. రహదారి మార్గంపై లోతైన గుంటలు ఏర్పడి ప్రయాణానికి ఇబ్బందికరంగా మారడం మాదారం ప్రాథమిక పాఠశాలలో వరద నీరు నిలిచి విద్యార్థులకు తీవ్ర ఇబ్బందులు



పడుతున్నారు. ఈ క్రమంలో గ్రామ పంచాయతీలు నిధులు లేకపోవడం ప్రధాన



సమస్యగా మారింది. స్థానిక ప్రజలు పడుతున్న ఇబ్బందులను గమనించిన కాంగ్రెస్ నాయకులు మాజీ ఎంపీటీసీ భాగం రూప నాగేశ్వరరావు దంపతులురహదారి మరమ్మత్తు పనులకు సుమారు 50వేల రూపాయల వ్యయంతోపూర్తి చేశారు. మాదారం గుంపెల్ల గూడెం గ్రామాలకు ప్రధాన రహదారి మార్గంగా ఉన్నచెరువు కట్టపై ప్రతినిత్యం రైతుల ట్రాక్టర్లు ద్విచక్ర వాహనదారులు ప్రయాణం చేస్తూ ఉంటారు.16 ట్రాక్టర్ ట్రక్కులకు పైగా ఎర్రమరాన్ని పోసి చదును చేశారు. అదేవిధంగా పంట పొలాలకు వెళ్లి రహదారి మార్గంలో 15 ట్రక్కులు మారంపోసి మరమ్మతులు పూర్తి చేశారు. ఇకపోతే స్థానిక ప్రాథమిక పాఠశాలలో వరద నీరు చేరుకొని విద్యార్థులు ఉపాధ్యాయులు నడవడానికి కూడా లేకుండా పోయింది. పాఠశాల గేటు నుండి తరగతి గదుల వరకు నూతనంగా ఎర్రమరంతో రహదారి మార్గాన్ని పూర్తి చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీటీసీ భాగం రూపనాగేశ్వరరావు మాట్లాడుతూ



గ్రామపంచాయతీ అభివృద్ధిలో తన శక్తి మేరకు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. రాజకీయాల కతీతంగా అభివృద్ధి పనులకు తన తోడ్పాటు ఉంటుందన్నారు.

# 108 సేవలను సద్వినియోగం చేసుకోవాలి



త్రిపురారం. ప్రభాతవార్త: ఆపదలో ఉన్నవారికి అత్యవసర వైద్య సేవలు అందించి అందరికీ అందుబాటులో ఉన్న 108 సేవలను సద్వినియోగం చేసుకోవాలని 108 జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ ఎస్కే సలీం అన్నారు.సోమవారం ఆయన స్థానికంగా మాట్లాడుతూ స్థానిక ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో అందుబాటులో ఉన్న 108 వాహనం అ త్యాధునిక వైద్య పరికరాలతో పాటు ఆక్సిజన్, రక్తపోటు,మధుమేహం,మల్టీ మానిటర్ లాంటి అధునాతన సౌకర్యాలతో 24 గంటలు బాధిత రోగులకు అందుబాటులో ఉండేలా తమ సిబ్బంది ఉంటుందన్నారు.గర్భిణీ స్త్రీలను త్వరిత గతిన సమీపంలోని ప్రభుత్వ వైద్యశాలకు తరలించడం పరిస్థితులు అనుకూలించకపోతే 108 వాహనంలోనే తమ సిబ్బంది సుఖప్రసవాలు చేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా రోడ్డు ప్రమాద బాధితులకు తక్షణ వైద్య సహాయం అందించేలా అనుభవజ్ఞులైన సిబ్బంది తమ సేవలను అందిస్తున్నందున అత్యవసర సమయాలలో తమ సేవలు వినియోగించుకునేందుకు ఫోన్ చేయాలన్నారు. ఆయన వెంట 108 జిల్లా మేనేజర్ వై మధు తదితరులున్నారు.

# ప్రమాద భరితంగా ఖమ్మం ఇల్లందు ప్రధాన రహదారి

## అడ్రస్ లేని ఆర్ అండ్ బి అధికారులు

## అవస్థల్లో ప్రయాణికులు,వాహనదారులు

## తక్షణమే రోడ్లకు మరమ్మతులు నిర్వహించాలి

కామేపల్లి, అక్టోబర్ 13 ప్రభాతవార్త: ఖమ్మం నుండి ఇల్లందు వెళ్లే ఆర్ అండ్ బి ప్రధాన రహదారి అధ్వానంగా ఉంది.గుంతల తో నిండి ఉండటంతో తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి.దీం తో వాహనదారులు



గాయాలతో ఆసుప త్రులు పాలవుతున్నారు.ప్రధాన రహదారి గుంతలతో ప్రమాదభరితంగా ఉండడం తో రోడ్డు ప్రమాదాలకు లోనై పలువురు నిండు ప్రాణాలను



కూడా కోల్పోయిన సం ఘటనలు అనేకం ఉన్నాయి.కామేపల్లి మండలం పండితాపురం, ముచ్చర్ల క్రాస్ రోడ్, కొత్త లింగాల క్రాస్ రోడ్, తాళ్లగూ డెం ఎస్బిహెచ్ ఎదురుగా రోడ్డు దెబ్బతిని అధ్వానంగా ఉంది.అదేవిధంగా గాంధీ నగర్ కొమ్ముగూడెం మధ్యలో రోడ్డు,ఇ ల్లందు కరెంట్ ఆఫీస్ నుండి లలితా పురం శాంతి నగర్ నుండి సీతారాం పురం గాంధీ నగర్ రైల్వే గేటు దగ్గర, ఊట్కూరు స్టేజి నుండి గిద్దవారి గూడెం, కొత్తలింగాల భారత్ పెట్రోల్ బంక్ ముం దు రోడ్డు బాగా దెబ్బతిని నడవడానికి కూడా వీలు లేకుండా ఉంది.వర్షాలకు పూర్తి గా దెబ్బతిని ప్రమాదాలకు నిల యంగా మారాయి.ఆర్ అండ్ బి అధికా రులు ఏమాత్రం పట్టించుకోవడంలేదని, వారు నిద్రావస్థలో ఉన్నారని,అడ్రస్ లే కుండా పోయారని ప్రయాణికులు,వాహ నదారులు,మండల ప్రజలు సోమవారం ఆరోపించారు.ఇప్పటికైనా ఈ విషయమై ఆర్ అండ్ బి అధికారులు ప్రత్యేక దృష్టి సారించి తక్షణమే దెబ్బతిన్న రోడ్డుకు మరమ్మతులు నిర్వహించాలని, రోడ్డు ప్రమాదాలను అరికట్టాలని, ప్రయాణికుల నిండు ప్రాణాలను



కాపాడాలని ముక్త కంఠంతో డిమాండ్ చేశారు. లేనియెడల ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

# పాత గుట్ట రోడ్డు 40 ఫీట్లకు డివైడర్ లేకుండా నిర్మించాలి

యాదగిరిగుట్ట, అక్టోబర్ 13, ప్రభాతవార్త: యాదగిరిగుట్ట పట్టణంలో పాతగుట్ట రోడ్డు 40 ఫీట్లు డివైడర్ లేకుండా నిర్మించాలని కోరుతూ రోడ్డు విస్తీర్ణ బాధితుల సంఘం సోమవారం మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం అందజేశారు. 60 ఫీట్ల విస్తీర్ణంలో రోడ్డు ఏర్పాటు కోసం మార్కింగ్ చేశారని దీంతో అధిక మొత్తంలో నివాసితులు నష్టపోతారని తెలిపారు. సాయిబాబా గుడి వరకు 40 ఫీట్ల రోడ్డు వేయడంతో నష్టము తక్కువగా ఉంటుందని వారు చెప్పారు. ఈ విషయాన్ని అంతకుముందు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య దృష్టికి తీసుకెళ్లగా అధికారులు సానుకూలంగా స్పందించినట్లు చెప్పారు. కమిటీ ఎన్నిక : పాత గుట్ట రోడ్డు బాధితుల సంఘం యాదగిరిగుట్ట కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా కోకల రవీందర్, ఉపాధ్యక్షులుగా కామిటి కార్ నర్సింగ్,కంసాని స్వామి, ప్రధాన కార్యదర్శిగా బడుగు మల్లేష్, కార్యదర్శిగా గడ్డమీద కృష్ణ,గుండ్లపల్లి నరసింహ,కోశాధికారిగా ఉప్పగల నర్సింలు, కార్యవర్గ సభ్యులుగా సంద్ర దేవేందర్,కామిటిగా అశోక్,నందగిరి బాలరాజు, సంజీవ శ్రీనివాస చారి, మురళి, కంసాని లక్ష్మి ,కంసాని కిరణ్ లను ఎన్నుకున్నారు.